WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 25 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 116
పేజీలు: 08 | వెల: రూ.2:00






## రెండుమూడు వారాల్లో కాళేశ్వరం నివేదిక

### సిద్ధంచేస్తున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్

హైదరాబాద్,ఏప్రిల్24(సాక్ష్యం): కాళేశ్వరం కమిషన్ ఫైనల్ రిపోర్టు రెండు మూడు వారాల్లో పూర్తి కానుంది. ప్రస్తుతం కమిషన్ విజిలెన్స్ రిపోర్టును స్టడీ చేస్తోంది. ఇప్పటి వరకు వివిధ కోణాల్లో ఇంజినీర్లను, నిర్మాణ సంస్థలను ప్రశ్నించి వారి వద్ద నుంచి అఫిడవిట్లను స్వీకరించిన కమిషన్ త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు- అప్పటి మంత్రులు హరీశ్ రావు,

మిగతా 2 లో..



## ఉద్దేశ్య పూర్వకంగానే దాడులు

### కాశ్మీర్ ఘటనపై కాంగ్రెస్ మండిపాటు
### 25న క్యాండిల్ ర్యాలీలకు పిలుపు

న్యూఢిల్లీ,ఏప్రిల్24(సాక్ష్యం): పహల్గాం ఉగ్ర దాడి ఘటనను కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయక మండలి సీడబ్ల్యూసీ తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేసింది. ఇది పిరికిపంద చర్య, పాకిస్థాన్ పన్నిన కుట్రగా పేర్కొంది. దేశవ్యాప్తంగా భావోద్వేగాల్ని రెచ్చగొట్టేందుకు

మిగతా 2 లో..

# ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

### వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం

- కలలో కూడా ఊహించని విధంగా శిక్ష వేస్తాం
- వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే
- బీహార్ పర్యటనలో మోడీ ఘాటు హెచ్చరిక

పట్నా,ఏప్రిల్24(సాక్ష్యం):
ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లిచుకోక తప్పదన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళు లర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి

మిగతా 2 లో..

## భారత్‌తో మేమూ కటీఫ్

- ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొంటాం
- సైన్యం అందుకు సన్నద్ధంగా ఉంది
- ప్రకటించిన ఇస్లామాబాద్
- సరిహద్దుల్లో భారత జవాన్‌ను బంధించిన పాక్
- తక్షణమే విడుదల చేయాలని భారత్ డిమాండ్

ఇస్లామాబాద్,ఏప్రిల్24(సాక్ష్యం):
భారత్‌తో పూర్తిగా తెగదెంపులు చేసుకుంటున్నట్టు పాకిస్తాన్ నేషనల్ సెక్యూరిటీ కమిటీ ప్రకటించింది. పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్తాన్‌కు ఎలాంటి సంబంధం లేదని ఇండియాకు స్పష్టంగా చెప్పినా తమ దేశంపై చర్యలకు సిద్ధమవుతోందని తెలిపింది. తాము కూడా అంతే ధీటు-గా సమాధానం చెప్పాలని నిర్ణయించుకున్నట్టు- ప్రకటించింది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సైన్యం సిద్ధంగా ఉందని తెలిపింది. తక్షణం

మిగతా 3 లో..



# ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

- పహల్గామ్ దాడి హేయమైన చర్య
- అఖిలపక్ష సమావేశం తీవ్రంగా ఖండన
- భవిష్యత్‌లో మళ్లీ దాడులు జరక్కుండా చర్యలు
- విపక్షాల సూచనకు ప్రభుత్వం అంగీకారం
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడి
- రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ
- కాశ్మీర్ దాగి ఘటన పరిణామాలపై చర్చ
- రెడ్ ఫైల్‌తో వెళ్లడంపై సర్వత్రా ఆసక్తి

న్యూఢిల్లీ,ఏప్రిల్24(సాక్ష్యం):
ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ

మిగతా 2 లో..



# అప్రమత్తతతో నౌకాదళం

- భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం
- సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను టెస్ట్ చేసిన భారత్
- లక్ష్యాన్ని ఛేదించిన వీడియో విడుదల

ముంబై,ఏప్రిల్24(సాక్ష్యం):
భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ కీలక పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. నౌకదళం పూర్తిగా అప్రమత్తతతో ఉంది. తాజాగా గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ తొలిసారి గగనతలంలో వస్తున్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ఈ మేరకు నౌకాదళం వీడియోను విడుదల చేసింది. సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను కచ్చితమైన సమన్వయంతో విజయవంతంగా ఛేదించినట్లు- వెల్లడించింది. సముద్ర మార్గంలో రాడార్లను తప్పించుకోవడానికి నీటిపై అతి

మిగతా 2 లో..



## పోలీస్ శాఖకు సిఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్,ఏప్రిల్24(సాక్ష్యం): ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిఎస్ శాంతికుమారి కూడా వారిని అభినందించారు.

## మోడీకి ఇజ్రాయిల్ ప్రధాని ఫోన్

### కాశ్మీర్ ఘటనపై సంపూర్ణ మద్దతు

న్యూఢిల్లీ,ఏప్రిల్24(సాక్ష్యం):
ప్రధాని నరేంద్రమోడీకి, ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఫోన్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు- విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి గురువారం

మిగతా 2 లో..

## ముగిసిన వాన్స్ భారత పర్యటన

### జైపూర్ నుంచి అమెరికాకు తిరుగు ప్రయాణం

న్యూఢిల్లీ,ఏప్రిల్24(సాక్ష్యం):
అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ భారత్ పర్యటన ముగిసింది. జె.డి. వాన్స్ తన భార్య, ముగ్గురు పిల్లలు గురువారం జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు బయలుదేరినట్లు- అధికారులు తెలిపారు.
సోమవారం రాత్రి వాన్స్ కుటుంబం ఢిల్లీ నుండి జైపూర్ చేరుకుంది. మంగళవారం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దౌత్యవేత్తలు, మేధావులను ఉద్దేశించి అమెరికా- భారత్ సంబంధాలపై ప్రసంగించారు. అంతకు ముందు ఆయన కుటుంబసమేతంతగా అంబర్ కోటను సందర్శించారు. జైపూర్ చేరుకోవడానికి ముందు బుధవారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కూడా సందర్శించారు. వాన్స్ సోమవారం ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయ సందర్శనతో తన భారత పర్యటనను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అనంతరం ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.




## హైదరాబాద్‌లో వరుస ఈవెంట్స్

### నిఘా హెచ్చరికలతో భద్రత కట్టుదిట్టం

హైదరాబాద్,ఏప్రిల్24(సాక్ష్యం):
కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర నిఘావర్గాల హెచ్చరికతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. నిఘా హెచ్చరికలతో పోలీసు శాఖ అప్రమత్తం అయ్యింది. హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకమైన ఈవెంట్లు ఉన్న తరుణంలా సెక్యూరిటీని అలర్ చేసింది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో భారత్ సమ్మిట్, మే 7 నుంచి మిస్ వరల్డ్-2025 ఈవెంట్లు ఉండటంతో పోలీసు వర్గాలు పటిష్టమైన నిఘా ఏర్పాటు- చేస్తున్నారు.
భారత్ సమ్మిట్ లో జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరమైన అంశాలపై చర్చ జరగనుంది. ఈ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా వంద దేశాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యే

మిగతా 2 లో..




# పదేళ్ల బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగం



## గాంధీ కలలను నిజం చేసాం

## ఉద్యమ కలను సాకారం చేసిన కేసీఆర్

## ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్24(సాక్ష్యం):
తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు-న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు-గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే

మిగతా 3 లో..

# నేటినుంచి భారత్ సమ్మిట్

### ఘనంగా నిర్వహిస్తామన్న భట్టి

హైదరాబాద్,ఏప్రిల్24(సాక్ష్యం):
భాగ్యనగరంలో భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. నేటి నుంచి జరిగే ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానిస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టు-బడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు- చెప్పారు. ఈ సమ్మిట్‌లో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తాం. ఇందిరా మహిళా శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతాం.
ఎకనమిక్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్, యూత్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తాం అని మంత్రి తెలిపారు.

# సంపాదకీయం

## ఉగ్రవాదుల ఏరివేతకు కాశ్మీర్‌ను జల్లెడ పట్టాలి !

పర్యాటక స్వర్గధామం అయిన జమ్మూ కాశ్మీర్‌లో నరమేథం సృష్టించడం ద్వారా అక్కడ సాధారణ పరిస్థితులు రాకుండా...సామాన్య జనం అక్కడ లేకుండా..ముఖ్యంగా హిందువులను లేకుండా చేయాలన్న ముస్లిం ఉగ్రవాదుల కుట్రలో భాగమే తాజా నరమేధానికి నిదర్శనం. 370 ఆర్టికల్ రద్దు తరవాత కాశ్మీర్ అభివృద్ధి చెంది, పర్యాటకంగా పునరుత్తేజం పొందడాన్ని ఉగ్రవాదులు, వారికి సహకరిస్తున్న పాక్ జీర్ణించుకోవడం లేదు. ఈ దాడిని ముందే పసిగట్టడంలో కూడా భద్రతాబలగాలు విఫలం అయ్యారు. ఇకపోతే ఇదొక అనుభవంగా, గుణపాఠంగా కాశ్మీర్‌ను మొత్తం మిలిటరీకి అప్పగించాలి. శ్రీలంకలో ఈలం అన్నది లేకుండా చేసేందుకు సైనిక చర్య చేపట్టి విజయం సాధించారు. అనేక దేశాల్లో ఇలాంటి ఆపరేషన్లు జరిగాయి. ఇప్పుడు కాశ్మీర్‌లో జల్లెడ్ పట్టాలి. అణువణువు పరిశీలించాలి.. అక్కడి స్థానికులను రక్షిస్తూనే... కొత్తగా వస్తున్న వారిపై నిఘా పెంచాలి. జల్లెలడ పట్టాలి. లెఫ్ట్ తీవ్రవాదం కన్నా ఇస్లామిక్ తీవ్రవాదం చాలా ప్రమాదకరం. మావోయిస్టులను ఏరివేసే పనిని పక్కన పెట్టి కాశ్మీర్‌లో ఇస్లామిక్ తీవ్రవాదులను ఏరివేసే కార్యక్రమాలను ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో పాక్‌తో సరిహద్దుల్లో భద్రత పటిష్టం చేయాలి. అలాగే ఆక్రమిత కాశ్మీర్‌లో నరమేధానికి శిక్షణ ఇస్తున్న శిబిరాలను లేపేయాలి. అవసరమైతే పాక్ ఆక్మిత కాశ్మీర్‌ను విలీనం చేసుకోవాలి. అందుకు కార్యాచరణ సిద్దం చేయాలి. భారత్ అంటే బలమేమిటో సత్తా చాటి పాక్‌కు గట్టిగా బుద్ది చెప్పాలి. మాటలతో పాక్ దారికి రాదు. దానికి గట్టిగా ఉద్ది చెప్పేందుకు సైనిక చర్యకు దిగాలి. 2008లో ముంబై దాడి తర్వాత సివిలియన్లపై జరిగిన రెండో అతిపెద్ద ఉగ్రదాడి ఇదే. జమ్మూ కాశ్మీర్ ప్రాంతం పాకిస్తానీ తీవ్రవాదులకు ఇంకా నిలయంగానే ఉందని ఈ సంఘటన చెపుతున్నది. ఉగ్రసంస్థ మతపరమైన లక్ష్యాలను సాధించడానికి లేదా ఒక నిర్దిష్ట మత సమూహానికి వ్యతిరేకంగా దాడులు నిర్వహిస్తోంది. ప్రస్తుతం జరిగిన సంఘటన ఈ రకమైనదే. తహావూర్ హుస్సేన్ రాణాను అమెరికా భారత్‌కు అప్పగించిన తర్వాత దేశంలో ఉగ్రవాద చర్యలు జరిగే అవకాశం ఉందనే సమాచారం కేంద్ర ఇంటెలిజెన్స్ సంస్థ ముందుగానే తెలిపింది. అయితే, కేంద్రం, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం సున్నిత పర్యాటక ప్రాంతమైన జమ్మూలో ముందుగానే కేంద్ర, రాష్ట్ర బలగాలను అప్రమత్తం చేయడంలో కొంత విఫలమైనట్టు ఒప్పుకోవాలి. ఇప్పటికైనా పర్యాటకులకు ఆటంకం లేకుండా నిరంతర గస్తీని పెంచాలి. బలగాలను ప్రతి గ్రామంలోనూ మోహరించాలి. ప్రపంచంలో ఇస్లామిక్ ఉగ్రవాదం భయంకరమైనదిగా నరరమేథం సృష్టిస్తోంది. దీనిని ప్రపంచ ముస్లింలు కూడా తీవ్రంగా వ్యతిరేకించాలే చర్యలకు పూనుకోవాలి. జమ్మూకాశ్మీర్లో మతపరమైన లక్ష్యాలు సాధించేందుకు ఉగ్రదాడులు జరుగుతున్నాయి. ఇస్లామిక్ టెర్రిరిస్ట్ గ్రూపులు అయిన లష్కర్ –ఏ –తోయిబా, జైష్ –ఏ –మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలు ఈ దాడులు చేస్తున్నాయి. వీరిని ఏరివేసేందుకు ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదు. ఎంత కఠినమైన పనయినా వీరిని కలుపు మొక్కల్లా ఏరిపారేయాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వానికి ఉగ్రవాదాన్ని అణచివేసే శక్తి లేకుపోవడం వల్ల కేంద్ర మిలిటరీ వ్యవస్థ జమ్మూకాశ్మీర్ ప్రాంతాన్ని తమ అధీనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. పాక్ తన కుయుక్తులను కేవలం ఉగ్రదాడులకే ఉపయోగిస్తోంది. పాక్‌ను ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మడం కాదు...దానిని అన్ని రకాలుగా నిర్వీర్యం చేయాలి. ఇప్పటికే అనేక మారణహోమాలు సాగాయి. ఇలాగే మిన్నకుంటే మరిన్ని దాడులు జరుగుతాయి. భారత్‌పై కన్నేస్తే అంతే సంగతులు అన్నట్లుగా పరిస్థితులు మారాలి. ఇజ్రాయిల్ తరహా శిక్షణతో సైన్యాన్ని రాటుదేలించాలి. పాక్‌ను ప్రపంచంతో వేరు చేసే అన్ని చర్యలు తీసుకోవాలి. అలాగే భారత్ నుంచి ఎలాంటి సాయం అందకుండా చూడాలి. ఈ క్రమంలో ఇలాంటి టెర్రరిస్టుల దాడులను తీవ్రంగా తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉంది. తాజా దాడిలో ప్రత్యేకంగా హిందూవర్గంవారిని గుర్తించి మరీ కాల్పులు జరపడం అందరూ ఆలోచించా ల్సిన విషయం. పహల్గాంలో జరిగిన సంఘటనలో బాధితుల ముందు తీవ్రవాదులు చేసిన వ్యాఖ్యలు అత్యంత అమానవీయమైనవి. దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు వారి వ్యాఖ్యల్లో కనిపిస్తున్నాయి. గత మూడేళ్లుగా కాశ్మీర్ పర్యాటక రంగం పుంజుకుంది. కాశ్మీరీలకు ఉపాధి అవకాశాలు బాగా పెరిగాయి. ఈ తీవ్రవాదులు చేసిన మతాధార మారణకాండ..పుంజుకుంటున్న కాశ్మీర్ ఆర్థిక పరిస్థితిని తిరిగి దెబ్బతీసే అవకాశం ఉంది. అలాగే కాశ్మీర్ పర్యాటక రంగం మళ్లీ దెబ్బతింటే, అది కాశ్మీరీల ఉపాధిపైన తీవ్రమైన ప్రభావం చూపనుంది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న కొన్ని చర్యలు సమర్థనీయమైనవే. పాక్ పౌరులకు భారత్‌లోకి నో ఎంట్రీ సార్క్ వీసాలన్నీ రద్దుచేయడాన్ని స్వాగితించాల్సిందే. 28మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చడమే కాకుండా ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారు లేదా, ఆ దేశంతో సంబంధాలున్న స్థానిక ఉగ్రవాదులుగా నిర్ధారణ అయిన నేపథ్యంలో భారత్ ఈ దాడిని తీవ్రంగా పరిగణించింది. సౌదీ అరేబియా పర్యటనను అర్ధంతరంగా కుదించుకుని బుధవారం ఉదయం భారత్ తిరిగివచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఉదయంనుంచి కశ్మీర్‌లో పరిస్థితిపైన ఎడతెరిపి లేకుండా కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సాయంత్రం ప్రధాని మోడీ అధ్యక్షతన అత్యవసరంగా సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సంచలన నిర్ణయాలు తీసుకొంది. సార్క్ ఒడంబడికలో భాగంగా సభ్యదేశమైన పాకిస్థాన్ పౌరులకు జారీచేసిన వీసాలన్నిటినీ రద్దు చేస్తున్నట్లు, ఈ వీసాలున్న పాకిస్థాన్ పౌరులు 48గంటల్లోగా భారత్‌ను వదిలి వెళ్లాలని, ఆ దేశ పౌరులను దేశంలోకి అనుమతించేది లేదని విదేశాంగ శాఖ ప్రకటించింది. ఇప్పటికే సరిహద్దు దాటిన పాక్ పౌరులు మే 1లోగా తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటారీ వాఘా వద్ద ఇరుదేశాల సరిహద్దుల్లో ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టునుసైతం తక్షణం మూసి వేయాలని నిర్ణయించింది. పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతును నిలిపివేసే దాకా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపి వేయాలని కూడా సమావేశం నిర్ణయించింది. 1960లో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం సింధు నదితో పాటుగా దాని ఉపనదుల ద్వారా పాక్‌లోని లక్షలాది ఎకరాలకు సాగు నీటితో పాటు పలు ప్రాంతాలకు తాగు నీరు లభిస్తుంది. మన దేశంలోని పాక్ దౌత్య కార్యాలయంలో ఉన్న రక్షణ లేదా, మిలిటరీ సలహాదారులను వెనక్కి పంపించి వేయాలని నిర్ణయించింది. అలాగే పాక్‌లోని మన దౌత్యకార్యాలయంలో ఉన్న ఈ సలహాదారులను కూడా వెనక్కి పిలిపిస్తారు. మే 1నుంచి మొత్తంమీద ఇరు దేశాల హైకమిషన్ కార్యాలయాల్లో సిబ్బందిని ఇప్పుడున్న 55నుంచి 30 కి కుదించాలని నిర్ణయించారు. ఇవ చేస్తూనే కాశ్మీర్‌ను మిలిటరీ కేంద్రంగా మార్చాలి. అక్కడ నిరంతర నిఘా పెంచాలి. ఉగ్రవాదుల ఏరివేతకు జల్లెడ పట్టాలి.

## మోడీకి ఇజ్రాయిల్ ప్రధాని ఫోన్

మొదటిపేజీ తరువాయి..

ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దాడికి పాల్పడిన టె–ర్రరిస్టుల్ని, వారి మద్దతుదారుల్ని న్యాయం ముందు నిలబెట్టాలనే భారతదేశ దృఢ సంకల్పానికి ఇజ్రాయిల్ మద్దతుగా నిలిచింది. జోర్డాన్ రాజు అబ్దుల్లా –2 కూడా ప్రధాని మోడీకి ఫోన్ చేసినట్లు– విదేశాంగ శాఖ తెలిపింది. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, భారత దేశానికి మద్దతుగా ఉంటామని చెప్పారు. బుధవారం, భారతదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరాటంలో సాంకేతికత, పద్ధతి మరియు నిఘా వంటి రంగాలలో భారతదేశానికి నిరంతర సహకారం ఉంటు–ందని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు, ఈ రోజు తెల్లవారుజామున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌కి ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి జీన్ నోయెల్ బారోట్ ఫోన్ చేసి, సంఘీభావం ప్రకటించారు.

## 14 మంది మావోయిస్టుల లొంగుబాటు

వరంగల్,ఏప్రిల్24(సాక్ష్యం): ఓవైపు నక్స్లల్ ఏరివేత కార్యక్రమంముమ్మరంగా సాగుతున్న వేళ..కొందరు లొంగుబాట పట్టారు. వరంగల్‌లో 14 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిని ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఒక్కో మావోయిస్టుకు రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ..రెండు నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది 250 మంది సరెండర్ అయ్యారు. నేడు 14 మంది లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ– సభ్యులు ఉన్నారు. తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25వేలు అందజేశాం. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే మా ఉద్దేశం. ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయినా సహకారం అందిస్తాం. జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

# ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

మొదటిపేజీ తరువాయి..

మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి



పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ– పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు– దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు– ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి.

ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు.

పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

# ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు



మొదటిపేజీ తరువాయి..

పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు– మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజుజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని అందరం ముక్తకంఠంతో ఖండించాం. కేంద్రం తీసుకునే ఏ చర్యకై–నా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రాహుల్ గాంధీ తెలిపారు. కశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వం వెన్నంటే ఉన్నాం. ప్రధాని మోదీ వీలైనంత త్వరగా అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశామని టిఎంసి నేత సుదీప్ బందోపాధ్యాయ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో అమాయక పౌరులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్ని పార్టీల నేతలు ముక్తకంఠంతో ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో దేశ రాజకీయ వర్గాలన్నీ భద్రతా అంశంపై ఒక్కటై చర్చలకు సిద్ధమయ్యాయి. భవిష్యత్తులో ఇటు–వంటి దాడులు మరలా జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా ఉగ్రదాడి జరిగిన తీరును వివరాయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ చర్యలను సమావేశంలో పాల్గొన్న నేతలకు తెలిపారు. దేశ భద్రత విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకటిగా ఉండాలని సమావేశం సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ సమావేశం దాదాపు రెండు గంటలు జరిగింది. ఈ సమావేశంలో ఉగ్రదాడులను అఖిలపక్ష పార్టీలు ఖండించాయి. కాశ్మీర్ ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్‌లు రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్వ సైన్యాధ్యక్షుడు అయిన రాష్ట్రపతిని కలవడంతో ఏదో పెద్దగా జరగబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సమావేశానికి వెళ్లిన ఇద్దరు మంత్రులు, రాష్ట్రపతి ముందు 'రెడ్ ఫైల్' ఉంచారు. ఇప్పుడు ఈ రెడ్ ఫైల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఏముందనే విషయం ఆసక్తిగా మారింది. పాకిస్తాన్‌పై ఏదైనా సైనిక చర్య ఉంటుందా..? మరేదైనా చర్య తీసుకుంటారా..? అని అంతా ఎదురుచూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు– తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు– సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ– దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

# అప్రమత్తతతో నౌకాదళం



మొదటిపేజీ తరువాయి..

తక్కువ ఎత్తులో వచ్చే డ్రోన్లు, క్షిపణులు వంటి వాటిని సీస్కిమ్మింగ్ టార్గెట్‌లుగా పేర్కొంటారు. ఐఎన్‌ఎస్ సూరత్, వివిధ రకాల మిలటరీ ప్లాట్‌ఫామ్‌లతో కలిసి లక్ష్యాన్ని ట్రాక్ చేస్తూ ధ్వంసం చేసింది. ఇక టార్గెట్‌పైకి మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ ను వినియోగించారు. పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో తాము ఉపరితలంపై నుంచి ఉపరితలంపైకి ప్రయోగించే క్షిపణి పరీక్షలు నిర్వహిస్తామంటూ పాక్ మిలటరీ నోటమ్ విడుదల చేసింది. ఈ పరీక్షలు 24, 25 తేదీల్లో చేపడతామని వెల్లడించింది. అదే సమయంలో ఐఎన్‌ఎస్ సూరత్ సరికొత్త మైలురాయిని చేరే సీస్కిమ్మింగ్ పరీక్షను నిర్వహించడం గమనార్హం. వాస్తవానికి సర్ఫేస్ టు సర్ఫేస్ క్షిపణులపై ఎంఆర్–ఎస్‌ఏఎంలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. విమానవాహక నౌక ఐఎన్‌ఎస్ విక్రాంత్ అరేబియా సముద్రంలోకి వచ్చింది. ఉపగ్రహ ఛాయా చిత్రాలు దీనిని ధ్రువీకరించాయి. ప్రస్తుతం కర్ణాటకలో కార్వార్ పోర్టు సమీపంలో ఇది గస్తీ కాస్తోంది. కాకపోతే కొన్ని వారాల ముందే అనుకొన్న ప్రణాళిక ప్రకారమే దీని మోహరింపు జరిగిందని చెబుతున్నా.. పహల్గాం దాడి వేళ ఈ సమాచారం బయటకు రావడం గమనార్హం. ఈ విజయవంతమైన పరీక్ష భారతదేశ రక్షణ సామర్థ్యాలను పెంపొందించడంలో మరో ముఖ్యమైన భూమిక పోషిస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత ఈ పరీక్ష జరిగింది. పాక్ సైన్యం ఈ మారణ హోమానికి కుట్ర పన్నినట్లు– నివేదికలు అందుతున్న నేపథ్యంలో తాజా టెస్ట్ ఫైర్ పాకిస్తాన్‌కు ఒక వార్నింగ్‌గా ట్రీట్ చేస్తున్నారు. అంతేకాదు, ఇవాళ లేదా రేపు పాకిస్తాన్ తన కరాచీ తీరప్రాంతం నుండి, దాని ప్రత్యేక ఆర్థిక మండలంలో, ఉపరితలం నుండి ఉపరితలం వరకు క్షిపణి పరీక్షను నిర్వహించాలని ప్రణాళికలు వేస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం నేపథ్యంలో మన టెస్ట్ ఫైర్ జరగడం విశేషం. పరీక్షా ప్రయోగం యొక్క వీడియోను పంచుకుంటూ, భారత నావికాదళం.. తాజా స్వదేశీ గైడెడ్ క్షిపణి విధ్వంసక నౌక ఒకా సూరత్ సముద్ర స్కిమ్మింగ్ లక్ష్యాన్ని విజయవంతంగా నిర్వహించిందని, ఇది మన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో మరో మైలురాయిని సూచిస్తుందని పేర్కొంది. ఇప్పటికే దౌత్య విభాగంలో పాక్‌తో సంబంధాలను భారత్ మరింత తగ్గించుకొంది.

## రెండుమూడు వారాల్లో కాళేశ్వరం నివేదిక

మొదటిపేజీ తరువాయి..

ఈటల ను ప్రశ్నించే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్రమాలపై విచారణ కోసం గత ఏడాది మార్చి 12న జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. వివిధ కారణాలతో విచారణ ఆలస్యం అవుతుండటంతో ఇప్పటికే పలుసార్లు కమిషన్ గడువును పొడిగించగా ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. ఈనేపథ్యంలో మరోసారి ప్రభుత్వం కమిషన్ గడువు పొడిగించనున్నట్లు- సమాచారం. అయితే ప్రస్తుతం విచారణ కీలక దశకు చేరుకుంది. కమిషన్ తుది దశ విచారణను ఇవాళ ప్రారంభించింది. ఇప్పటికే అధికారులు, నిర్మాణ సంస్థలు, నిపుణులను ప్రశ్నించిన కమిషన్ దాని ఆధారంగా 400 పేజీల నివేదికను సిద్ధం చేసినట్లు- తెలిసింది. దాదాపు 90 శాతం రిపోర్టు పూర్తిచేసిన కమిషన్ ఎన్‌డీఎస్‌ఏ ఫైనల్ రిపోర్టు కోసం ఎదురుచూస్తున్నట్లు- సమాచారం. ఈ మేరకు తది నివేదిక కోసం ఎన్డీఎస్ఏకు మరోసారి లేఖ రాసింది. ఆ నివేదిక మరో మూడు వారాల్లో వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఫైనల్ రిపోర్టును అందజేయనుంది.

## ఉద్దేశ్య పూర్వకంగానే దాడులు

మొదటిపేజీ తరువాయి..

ఉద్దేశపూర్వకంగానే హిందువులను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యాలు, భద్రతా లోపాలపైనా సమగ్ర విశ్లేషణ తప్పనిసరి అని పేర్కొంది. ఐక్యత అత్యంత అవసరమైన ఈ సమయంలో రాజకీయాలు చేయడం దిగ్భ్రాంతికరమని తెలిపింది. అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తుల భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించి.. అందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు- చేయాలని కేంద్రాన్ని కోరింది. పహల్గాం దాడి మృతులకు నివాళు లర్పించేందుకు ఏప్రిల్ 25న దేశ వ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలిపారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశం యావత్తు ఒక్కటిగా ఉందని, ఈ విషయంలో కేంద్రానికి అండగా ఉంటామని తాజా పరిణామాలపై కర్ణాటక డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ స్పష్టం చేశారు. దేశ సమగ్రతే తమకు అత్యంత ముఖ్యమన్న ఆయన.. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడతామన్నారు. కొందరు దీన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తుం డటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా కలిసి శాంతిని కాపాడుకోవాలని, ఈ సమయంలో రాజకీయాలు చేయడం తగదన్నారు.



## హైదరాబాద్‌లో వరుస ఈవెంట్స్

మొదటిపేజీ తరువాయి..

అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా మిస్ వరల్డ్ పోటీ–లకు 140 దేశాల నుంచి కం–టె–స్టెంట్స్ హాజరవుతారు. ఇవన్నీ అత్యంత ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు కావడంతో పోలీస్ యంత్రాంగానికి సవాల్ గా మారింది. ఈ కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా హెచ్ఐసీసీ, సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు– చేయనున్నారు. కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో దేశ వ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో రాష్ట్ర పోలీసులు అప్రమత్తం అయ్యింది. దీంతో కౌంటర్ ఇంటెలిజెన్స్ సహా అన్ని విభాగాలు అప్రమత్తం అయ్యాయి. హైదరాబాద్ సహా దేశంలో ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలన్న హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తోంది. ఈ క్రమంలో సీఎస్ శాంతికుమారి రాష్ట్ర పోలీస్ యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు. నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేసిన సందర్భంగా డీజీపీ జితేందర్ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. హైదరాబాద్‌లో ఇప్పటికే –టె–ర్రరిస్టుల దాడులకు గురైన ప్రాంతాలు సహా పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. కౌంటర్ ఇం–టె–లిజెన్స్ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. అనుమానితులు, సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా పెట్టినట్టు– తెలుస్తోంది. సైబరాబాద్ కమిషనరేట్ పరిసర ప్రాంతాలను గురువారం (ఏప్రిల్ 24) రాత్రి నుంచే తమ ఆధీనంలోకి తీసుకోనున్నారు. హైటెక్ సిటీ సహా విదేశీయులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాతబస్తీ సహా అనుమానిత ప్రాంతాల్లో పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా పెట్టనున్నారు.

# క్రొవ్వొత్తుల ర్యాలీ..

మహబూబ్ నగర్, ఏప్రిల్ 24 (సాక్ష్యం)
మహబూబ్ నగర్ పట్టణంలో శ్రీభగీరథ కాలనీ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని



కోరుతూ నేడు గురువారం సాయంత్రం 7 గంటలకు వాటర్ ట్యాంక్ నుండి భగీరథ కాలనీ కమాన్ వరకు క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడము జరిగినది. కార్యక్రమంలో కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

మొదటిపేజీ తరువాయి..

స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్పు.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ-ఆర్ నేటి దుస్థితిని వివరించారు. చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడతరని హెచ్చరించారు.

# భారత్‌తో మేమూ కటీఫ్

మొదటిపేజీ తరువాయి..

సైన్యానికి సెలవులు రద్దు చేస్తున్నట్టు స్పష్టం చేసింది. వాఘాబార్డర్ మూసి వేస్తున్నట్టు తెలిపారు. వాణిజ్యపరమైన ఎగుమతులు, దిగుమతులు ఈ రెండు దేశాల మధ్య ఇకపై ఉండబోవని స్పష్టం చేసింది. పాకిస్తాన్ లో ఉంటు-న్న భారతీయులు 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని సూచించింది. యాత్రికులు, టూరిస్ట్ వీసాలపై వచ్చిన వారు వెంటనే వెళ్లి పోవాలని తెలిపింది. సింధూ నదిలో నీటి వాటాపై తాము ఐక్యరాజ్య సమితిలో సవాలు చేస్తామని స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రభుత్వ పక్షాన ఐదుగురు సభ్యులతో కమిటీ- వేయనున్నట్టు- తెలిపింది. అంతర్జాతీయ కోర్టులో ఎదుర్కోవాలని నిర్ణయించింది. బీఎల్ఏ ఉగ్రవాద సంస్థ కీలక నాయకులు భారత్ లోనే ఉన్నారని, కానీ ఎక్కడ ఉగ్రదాడి జరిగినా పాకిస్తాన్ ను నిందించడం ఫ్యాషన్ అయిపోయిందని ఫైర్ అయ్యింది.

బీఎల్ఏ ఉగ్రవాదులు తమ వారిపై దాడి చేశారని తెలిపింది. ఉగ్రవాదులు భారత్ భూభాగంలో ఉండటం వల్ల తాము ఏమీ చేయలేకపోతున్నామని కమిటీ- తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి ఘటనతో భారత్-పాక్ మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. భారత జవానును పాకిస్తాన్ బందీగా చేసుకుంది. భారత్, పాక్ సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ జవాన్‌ను పాక్ బంధించింది. తమ భూభాగంలోకి ప్రవేశించాడని పాక్ ఆరోపించింది. బీఎస్ఎఫ్ కానిస్టేబుల్‌ను అక్రమంగా బంధించడంపై భారత్ మండిపడింది. బుధవారం ఫిరోజ్‌పూర్ బోర్డర్ దగ్గర 182వ బెటాలియన్‌కు చెందిన బీఎస్ఎఫ్ కానిస్టేబుల్ పీకే సింగ్ ప్రమాదవశాత్తూ బోర్డర్ దాటాడు. పాకిస్తాన్ రేంజర్లు బీఎస్ఎఫ్ జవాన్ పీకే సింగ్ ను బంధించారు. ఆ సమయంలో పీకే సింగ్ బీఎస్ఎఫ్ యూనిఫాం ధరించి సర్వీస్ రైఫిల్‌తో ఉన్నారు. సరిహద్దు అవతల పొలం పనులు చేసుకుంటు-న్న రైతులకు తోడుగా ఉన్న పీకే సింగ్ ఒక చెట్టు కింద నీడలో కూర్చుని ఉండగా పాక్ రేంజర్లు ఆయనను బంధించారు. పీకే సింగ్ నిర్బంధంపై సరిహద్దులోని భద్రతా దళాల మధ్య సమావేశం కొనసాగుతోంది. బీఎస్ఎఫ్ జవానును తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని భారత్ స్పష్టం చేసింది. పహల్గాం ఘటన తర్వాత జరిగిన పరిణామాలతో భారత జవాను నిర్బంధం చర్చనీయాంశమైంది. ఏప్రిల్ 23న సాయంత్రం జవానును పాక్ నిర్బంధించింది.

# మహిళా వర్సిటీ విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్,ఏప్రిల్24(సాక్ష్యం): మహిళా వర్సిటీ వసతి గృహంలో మౌలిక సదుపాయాలు లేవంటూ కోఠిలోని 'వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయ' విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఉపకులపతి ఛాంబర్ ఎదుట బైఠాయించి నిరసనకు దిగారు. హాస్టల్‌లో మంచినీరు, మరుగుదొడ్లు సరిగా లేవని, క్యాంపస్‌లో పాములు తిరుగుతున్నాయని, ఎలుకలు, కుక్కలు కొరుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటల నుంచి ఆందోళన చేస్తున్నా వీసీ (ఉపకులపతి) పట్టించుకోవడం లేదని, సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని చెబుతున్నారు.

---

**यूनियन बैंक Union Bank of India**

**చేర్యాల బ్రాంచ్**
చిరునామా: సర్వే నెం. 1339, న్యూ ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, చేర్యాల-506223, సిద్దిపేట జిల్లా, ఫోన్ నెం. 7330601312.

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)**

**తేది: 05.04.2025**

**దిగువవారికి, రుణగ్రహీత(లు): శ్రీ భాస్కర్ సనాడి తండ్రి నార్సయ్య,** చిరునామా: ఇం.నెం. 4-68, లెనిన్ నగర్, చేర్యాల, సిద్దిపేట-506223, తెలంగాణ, మొబైల్: 9652138539. **సహ-రుణగ్రహీత(లు): మిస్ దాసరి సబిత,** ఇం.నెం. 4-68, లెనిన్ నగర్, చేర్యాల, సిద్దిపేట-506223, తెలంగాణ.

**సర్/మేడమ్, విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీ సనాడి భాస్కర్ తండ్రి నర్సయ్య కు చెందిన ఆస్తి అమ్మకము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల బ్రాంచ్, సర్వే నెం. 1339, న్యూ ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, చేర్యాల, సిద్దిపేట-503223** వారు **తేది: 05.08.2024**తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్ణీత గడువులోగా మిమ్మల్ని బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 11.03.2025**న స్వాధీనం చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును. ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరు.

**ఆస్తి షెడ్యూల్:**

| క్ర.సం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | సరిహద్దులు |
|---|---|---|
| 1. | ఎస్ఆర్ఓ చేర్యాల క్రింద అనుబంధ ప్రణాళికలో మరింత స్పష్టంగా వివరించబడింది, సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి మం॥, కిష్టంపేట గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ, లెనిన్ నగర్ హెచ్/ఓ వద్ద 370 చ॥గ॥లు దానికి సమానమైన 309.35 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఇంటి డోర్ నెం. 4-67 యావదాస్తి. | ఉత్తరం: దాసరి రాజు యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: జనగాం నుండి సిద్దిపేట పి.డబ్ల్యు.డి. రోడ్డు తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు, పడమర: సనాడి నర్సయ్య యొక్క ఇంటి నెం. 4-67. |

**ప్రదేశం: చేర్యాల**
**తేది: 25.04.2025**
**అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**(పేరు మరియు హోదాను రాయండి)**

---

**यूनियन बैंक Union Bank of India**

**బ్రాంచ్ పేరు: జంగంపల్లి**
చిరునామా: జంగంపల్లి, తహసీల్ కామారెడ్డి, మెయిన్ రోడ్, తెలంగాణ-503102. ఫోన్ నెం. 9902112725.

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)**

**తేది: 17.04.2025**

**దిగువవారికి, రుణగ్రహీత: శ్రీ గైనికాడి వెంకటయ్య తండ్రి జి. వెంకయ్య,** చిరునామా-1: ఇం.నెం. 4/3-45/1, సంగమేశ్వర కాలనీ, బాన్సువాడ-503187, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ, చిరునామా-2: ఫ్లాట్ నెం. 2, రెండవ అంతస్తు, గురు రాఘవేంద్ర కానీ, చిన్నమల్లారెడ్డి గ్రా॥, కామారెడ్డి మం॥, తెలంగాణ-503102, మొబైల్: 9440575118. **సహ-రుణగ్రహీత: శ్రీమతి గైనికాడి పద్మ భర్త శ్రీ గైనికాడి వెంకయ్య,** చిరునామా-1: ఇం.నెం. 4/3-45/1, సంగమేశ్వర కాలనీ, బాన్సువాడ-503187, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ, చిరునామా-2: ఫ్లాట్ నెం. 2, రెండవ అంతస్తు, గురు రాఘవేంద్ర కానీ, చిన్నమల్లారెడ్డి గ్రా॥, కామారెడ్డి మం॥, తెలంగాణ-503102, మొబైల్: 9440575118. **హామీదారు: శ్రీ శెట్టిపల్లి శ్రీనివాసులు శర్మ,** చిరునామా: ఫ్లాట్ నెం. 65, శ్రీ గురు రాఘవేంద్ర ఎన్‌క్లేవ్, రైల్వే గేటు దగ్గర, చిన్నమల్లారెడ్డి, కామారెడ్డి-503123, తెలంగాణ.

**సర్/మేడమ్, విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీ గైనికాడి వెంకటయ్య తండ్రి జి. వెంకయ్య కు చెందిన ఆస్తి అమ్మకము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జంగంపల్లి బ్రాంచ్, జంగంపల్లి తహసీల్ కామారెడ్డి, మెయిన్ రోడ్, తెలంగాణ-503102** వారు **తేది: 12.04.2024**తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్ణీత గడువులోగా మిమ్మల్ని బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 26.07.2024**న స్వాధీనం చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును. ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరు.

**ఆస్తి షెడ్యూల్:**

| క్ర.సం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | సరిహద్దులు |
|---|---|---|
| 1. | జెడ్.పి. & రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కామారెడ్డి, చిన్న మల్లారెడ్డి గ్రామ పంచాయతీ పరధిలోని నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి మం॥, చిన్న మల్లారెడ్డి గ్రా॥ వద్ద DTCP ద్వారా ఆమోదించబడిన G.P.L.P నెం. 10/2011/HRO, సర్వే నెంలు. 207/1, 207/2, 207/3ఎ, 207/3బి, 207/4ఎ, 207/4బి, 207/5, 207/6, 207/7, 207/8ఎ, 207/8బి, 207/9, 208/7, 208/12, 208/13ఎ, 208/13బి, 208/13సి, 208/15, 208/16, 208/20ఎ, 208/23, 208/28, 208/29, 208/30, 208/32 & 208/33లలో 226.11 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ ప్లాట్ నెం. 51 పై 37.66 చ॥గ॥లు అనగా 1/6 వ వంతు అవిభాజ్య వాటాతో కామన్ ఏరియాలు కలుపుకొని 806.00 చ॥అ॥ల విస్తీర్ణంతో ఎడమ వైపు రెండవ అంతస్తు లో ఆర్‌సిసి రూఫ్ కలిగి నివాస ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-2 యావదాస్తి. | ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-1 మరియు స్టెయిర్‌కేస్, పడమర: ఖాళీ ప్రదేశం, **భూమి సరిహద్దులు:** ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 50, తూర్పు: ప్లాట్ నెం. 28, పడమర: 33 అడుగుల వెడల్పు రోడ్డు. |

**ప్రదేశం: జంగంపల్లి**
**తేది: 25.04.2025**
**అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**(పేరు మరియు హోదాను రాయండి)**

---

**यूनियन बैंक Union Bank of India**

**చేర్యాల బ్రాంచ్**
చిరునామా: సర్వే నెం. 1339, న్యూ ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, చేర్యాల-506223, సిద్దిపేట జిల్లా, ఫోన్ నెం. 8465951939.

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)**

**తేది: 09.04.2025**

**దిగువవారికి, రుణగ్రహీత: శ్రీ ఆరెళ్ళ మహేష్ తండ్రి నర్సింహులు,** ఇం.నెం. 9-42/19, కొమురవెల్లి గ్రా॥ & మం॥, సిద్దిపేట జిల్లా, పిన్‌కోడ్: 506355. **సహ-రుణగ్రహీత: శ్రీమతి ఆరెళ్ళ శోభ, భర్త నర్సింహులు,** ఇం.నెం. 9-42/19, కొమురవెల్లి గ్రా॥ & మం॥, సిద్దిపేట జిల్లా, పిన్‌కోడ్: 506355.

**సర్/మేడమ్,**
**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీ ఆరెళ్ళ మహేష్ తండ్రి నర్సింహులు కు చెందిన ఆస్తి అమ్మకము.** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేర్యాల బ్రాంచ్, సర్వే నెం. 1339, న్యూ ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, చేర్యాల, సిద్దిపేట-503223** వారు **తేది: 06.01.2025**తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్ణీత గడువులోగా మిమ్మల్ని బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 04.04.2025**న స్వాధీనం చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరు.

**ఆస్తి షెడ్యూల్:**

| క్ర.సం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | సరిహద్దులు |
|---|---|---|
| 1. | సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 226/బిలో మొత్తం 95.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి & ఆర్‌సిసి భవనము ఇం.నెం. 9-42/7 (పాతది), కొత్త ఇం.నెం. 9-42/19. | తూర్పు: కొండవిజయమ్మ యొక్క ఖాళీ స్థలం, పడమర: కొంక విజయ్ కుమార్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: చేర్యాల నుండి కొమురవెల్లి రోడ్డు, దక్షిణం: దాసరం గుట్ట. |

**ప్రదేశం: చేర్యాల**
**తేది: 25.04.2025**
**అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**(పేరు మరియు హోదాను రాయండి)**

---

**కెనరా బ్యాంక్**
A Government of India Undertaking
सिंडिकेट Syndicate

**స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్**
స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్-500003
ఇ-మెయిల్: cb7619@canarabank.com

**Ref: 7619-Transstroy-REDEMPTION NOTICE-2025** **తేది: 21.04.2025**

## రిడెంప్షన్ నోటీస్

**మెస్సర్స్ ట్రాన్స్‌స్ట్రాయ్ ఇండియా లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్న రుణగ్రహీత** 8-3-833-104, మెయిన్ రోడ్, కమలాపురి కాలనీ, హైదరాబాద్, 500073. రిజి. ఆఫీస్: ఇం. నెం. 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. ఫ్లాట్ నెం. 201, 202A & 202B, గుట్టల బేగంపేట, కావూరి హిల్స్, హైదరాబాద్-500081. **ప్రిన్సిపల్ ఆఫీస్:** 8-2-293182/N6111, పి నెం. 60 & 61, A.R నెం. 1 & 5, జూబ్లీ హిల్స్, కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్., హైదరాబాద్ 500033. **శ్రీ శ్రీధర్ చెరుకూరి [ ట్రాన్స్‌స్ట్రాయ్ ఇండియా లిమిటెడ్ యొక్క పూర్వ ఛైర్మన్ & MD & హామీదారు] శ్రీ చెరుకూరి జగన్నాథ రావు,** R/o ఫ్లాట్ నం. 202, శారద రెసిడెన్సీ, రోడ్ నం. 12, బంజారా హిల్స్, హైదరాబాద్-500034.
**శ్రీమతి ఆర్ లీలా కుమారి మరణించినప్పటి నుండి (మునుపటి డైరెక్టర్/ గ్యారెంటర్) కింది వారు Lrs ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు:**
**శ్రీ ఆర్ సాంబశివ రావు (LRగా భర్త)** H నం: 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **శ్రీమతి మార్ని దేవికా రాణి (LR గా కుమార్తె)** W/o శ్రీ నారయ్య చౌదరి, హెచ్. నం. 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522007. **శ్రీమతి ముత్తవరపు లక్ష్మి (LRగా కుమార్తె)** W/o శ్రీనివాస బాబు, హెచ్.నెం: 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522007 **శ్రీ రాయపాటి రంగారావు (LR గా కుమారుడు)** S/o శ్రీ R సాంబశివ రావు, హెచ్. నెం: 5-91-25, లక్ష్మీపురం, గుంటూర్, ఆంధ్రప్రదేశ్-522007. **శ్రీ రాయపాటి రంగారావు (తనఖా)** S/o శ్రీ R సాంబశివ రావు, హెచ్. నం: 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522007.
**విషయం: SARFAESI యాక్ట్ 2002 సెక్షన్ 13 (8) కింద విమోచన హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.**
తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం హైదరాబాద్‌లోని గౌరవనీయ హైకోర్టు న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు, తనఖాదారునికి సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకోవడానికి 30 రోజుల విడి నోటీసు ఇవ్వడం ద్వారా, ఈ నోటీసు జారీ చేయబడింది.
మీకు తెలుసు, సికింద్రాబాద్‌లోని కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి 23.01.2019న ఫాలో-అప్ కోసం డిమాండ్ నోటీసు జారీ చేశారు, మీరు రూ.936,07,46,480/- (తొమ్మిది వందల ముప్పై ఆరు కోట్ల ఏడు లక్షల నలభై ఆరు వేల నాలుగు వందల ఎనభై మాత్రమే) మొత్తాన్ని వడ్డీతో పాటు రియలైజేషన్ అయ్యే తేదీ వరకు చెల్లించాలని కోరడం జరిగింది.
పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సికింద్రాబాద్‌లోని కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి 30.10.2019న గుంటూరు ఆస్తులకు మరియు 31.10.2019న హైదరాబాద్ ఆస్తులకు సింబాలిక్ స్వాధీనం చేసుకున్నారు మరియు దానిని 01.11.2019న ఈ క్రింది వార్తాపత్రికలలో ప్రచురించారు:
అందువల్ల మేము మళ్ళీ ఈ నోటీసు జారీ చేస్తున్నాము మరియు 23.01.2019 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా లయబిలిటీని డిశ్చార్జ్ చేయడానికి మీకు చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడింది. పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా పూర్తిగా వడ్డీతో మరియు ఖర్చు మొదలైన వాటితో, బ్యాంకు ఛార్జీలు మరియు ఖర్చులను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు తిరిగి చెల్లించాలి మరియు బ్యాంకు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తిరిగి పొందాలి, లేకుంటే క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదాన్ని పేర్కొంటూ అమ్మకపు నోటీసు వార్తాపత్రికలో ప్రచురించబడుతుంది.
(ఎ) ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే వ్యక్తుల నుండి లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా; లేదా (బి) ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా; లేదా (సి) ఇ-వేలం మోడ్ ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా; లేదా (డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడిన తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకోవడానికి మీరు అర్హులు, లేకుంటే సెక్షన్ 13 (8) ప్రకారం ఆస్తిని రిడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది. ఇది పేర్కొన్న చట్టం లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం కింద బ్యాంకుకు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు ఎటువంటి భంగం కలిగించదు.

### వివరాలు మరియు స్థిరాస్తుల పూర్తి వివరణ

లాట్ నం.1. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, దుర్గానగర్ కాలనీ పంజాగుట్టలో మున్సిపల్ నం. 6-3-900/6 to 9 శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరు మీద ఉన్న డా. నెం.1736/02 ప్రకారం వీరు క్యాసల్ రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.203లోని 1400 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరియు సెల్లార్‌లో ఒక కార్ పార్కింగ్‌తో పాటు 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1050 చదరపు గజాల స్థలంలో 40 చదరపు గజాల భూమిని విభజించని వాటాతో పాటు మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.204, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఫ్లాట్ నం.201 మరియు 202 కారిడార్.

2. హైదరాబాద్‌లోని దుర్గానగర్ కాలనీ పంజాగుట్టలో మున్సిపల్ నం. 6-3-900/6 to 9 శ్రీమతి ఆర్.లీలా కుమారి పేరు మీద ఉన్న డాక్యుమెంట్ నెం.1735/02 ప్రకారం వీరు క్యాసల్ రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.204, 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1400 చదరపు అడుగుల విస్తీర్ణంలో, సెల్లార్‌లో ఒక కార్ పార్కింగ్ స్థలం, 1050 చదరపు గజాల స్థలంలో 40 చదరపు గజాల భూమిని విభజించని వాటాతో సహా మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.203, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.201 మరియు 202 కారిడార్.

N.B: ఫ్లాట్ నెం.203 & 204 అనే రెండు ఫ్లాట్‌లను కలిపి ఒక యూనిట్‌గా చేశారు.

1. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.O.7/c A c.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వెంకటేశ్వర ఎస్టేట్స్ మరియు శ్రీమతి ఆర్. లీలా కుమారి Doc.No.5880/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో 48 చదరపు గజాలు లేదా 40.13 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న 4 (ఫ్లాట్ పోర్షన్) ఫ్లోర్ ఏరియాతో పాటు ఉన్న మరియు నాల్గవ అంతస్తులో 1422 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో RCC విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటాతో ఉన్న ఈజ్‌మెంట్ మరియు ఉపకరణాలు హక్కులతో సహా సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు మరియు దీని సరిహద్దు: తూర్పు: సాధారణ మార్గం, దక్షిణం: కె. శివ ప్రసాద్ నుండి కొనుగోలు చేసిన విక్రేతకు చెందిన ఆస్తి, పడమర: సాధారణ మార్గం, ఉత్తరం: శ్రీ. జి.శ్రీనివాస రావు నుండి కొనుగోలు చేసిన విక్రేతకు చెందిన ఆస్తి.

మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)

లాట్ నెం.2. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.o.7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వెంకటేశ్వర ఎస్టేట్స్ మరియు శ్రీమతి ఆర్. లీలా కుమారి డాక్యుమెంట్ నెం.5881/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో 64 చదరపు గజాలు లేదా 53.51 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఫ్లోర్ ఏరియా బేరింగ్ 1 (ఫ్లాట్/భాగం)తో ఉన్న నాల్గవ అంతస్తు యొక్క దక్షిణ భాగంలో 1970 చదరపు అడుగుల వైశాల్యంతో RCC విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు ఈజ్‌మెంట్ మరియు ఉపకరణాలు హక్కులతో సహా సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు ఉంది. తూర్పు: కామన్ పాసేజ్, దక్షిణం: ఓపెన్ ఏరియా ఇన్ గ్రౌండ్, పడమర: కామన్ పాసేజ్, ఉత్తరం: శ్రీ. జె. రమేష్ కుమార్ నుండి కొనుగోలు చేసిన విక్రేతకు చెందిన ఆస్తి.

మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, వెస్ట్: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్. (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)

లాట్ నెం.3. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.o.7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వెంకటేశ్వర ఎస్టేట్స్ మరియు శ్రీమతి ఆర్. లీలా కుమారి Doc.No.5882/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో లేదా 1110.38 చదరపు మీటర్లలో 26 చదరపు గజాలు లేదా 21.74 చదరపు మీటర్లతో పాటు ఫ్లోర్ ఏరియా బేరింగ్ 2 (ఫ్లాట్ పోర్షన్) విస్తీర్ణంలో నాల్గవ అంతస్తులో 1000 చదరపు అడుగుల RCC ఉన్న విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలతో సహా సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు మరియు సరిహద్దులు: తూర్పు: సాధారణ మార్గం, దక్షిణం: జి. వెంకటేశ్వర రావు ఆస్తి, పశ్చిమం: సాధారణ మార్గం, ఉత్తరం: పి. గీతవాణి ఆస్తి మరియు కామన్ స్టెయిర్ కేస్.

మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి. వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం) 1000 చదరపు అడుగుల RCC.

లాట్ నెం.4. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.0.7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరిట, Doc.No.5883/03 ప్రకారం 1328.13 చదరపు గజాలలో 32 చదరపు గజాలు లేదా 26.75 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఫ్లోర్ ఏరియా 5 (ఫ్లాట్ పోర్షన్) ఉన్న నాల్గవ అంతస్తు యొక్క ఉత్తర భాగంలో 952 చదరపు అడుగుల RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు, సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలతో సహా మరియు సరిహద్దు: తూర్పు: కామన్ పాసేజ్, దక్షిణం: శ్రీ బాలాజీ పర్మినెంట్ ఫండ్ లిమిటెడ్ నుండి కొనుగోలు చేసిన విక్రేతకు చెందిన ఆస్తి. పడమర: కామన్ పాసేజ్, ఉత్తరం: కామన్ పాసేజ్,
మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య & ఇతరుల ఆస్తి దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పడమర: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దుల్లో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)

గమనిక: **ప్రాథమిక అనుమతి నిబంధనల ప్రకారం, 4వ అంతస్తులో 6344 చదరపు అడుగుల విస్తీర్ణంలో అంతర్నిర్మిత ప్రాంతంతో కూడిన వాణిజ్య ఆస్తి, విభజించబడని మరియు పేర్కొనబడని 196 చదరపు గజాల భూమిని డి.నెం. 7/సి, డి.నెం. 5-87- 86/4, వెంకటేశ్వర ఎస్టేట్స్ 4వ లేన్, మెయిన్ రోడ్, లక్ష్మీపురం గుంటూరులో ఆర్ లీలా కుమారి పేరుతో నిర్దేశించబడింది. అయితే, 170 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో 5344 చదరపు అడుగుల వాణిజ్య స్థలాన్ని బ్యాంకుకు తనఖా పెట్టారు. 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఒక ఫ్లాట్‌ను 26 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో తనఖా పెట్టలేదు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, 05 యూనిట్లతో కూడిన మొత్తం ఆస్తి (దీనిలో 04 యూనిట్లు మాత్రమే మా వద్ద తనఖా పెట్టబడ్డాయి) మొత్తం వాణిజ్య యూనిట్‌గా ఉపయోగించబడుతుంది మరియు అందువల్ల సరైన సరిహద్దును గుర్తించడం సాధ్యం కాదు.

1. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.O. 7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో, వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీ ఆర్. రంగారావు Doc.No.6070/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో 62 చదరపు గజాలు లేదా 51.84 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఫ్లోర్ ఏరియాతో 1 (ఫ్లాట్/భాగం) పాటు దిగువ గ్రౌండ్ ఫ్లోర్ యొక్క దక్షిణ భాగంలో 2044 చదరపు అడుగులప్లింత్ ఏరియాతో RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో సహా సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలతో సహా మొదలైన వాటి హక్కులు (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 5123/N) మరియు దీని సరిహద్దులు: తూర్పు: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా దక్షిణం: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, పడమర: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా: ఉత్తరం: విక్రేతకు విక్రయించిన విక్రేత యొక్క మిగిలిన ఆస్తి

మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)

2. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, బేరింగ్ D.O. 7/c, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో గుంటూరు గ్రామంలోని A.C. 5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీ ఆర్. రంగారావు Doc.No.6071/03 ద్వారా 1328.13 చదరపు గజాల లేదా 1110.38 చదరపు మీటర్లలో 50 చదరపు గజాలు లేదా 41.81 చదరపు మీటర్లు ఉన్న ఫ్లోర్ ఏరియాతో 2 (ఫ్లాట్ పోర్షన్) దిగువ గ్రౌండ్ ఫ్లోర్‌లో 1660 చదరపు అడుగుల RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో సహా సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలతో మొదలైనవి (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 5123/N) మరియు సరిహద్దు: తూర్పు: దక్షిణాన గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా: ఆస్తి వెస్ట్, వెస్ట్‌కు చెందినది: ఉత్తరాన గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా: విక్రేతకు విక్రయించిన విక్రేత యొక్క మిగిలిన ఆస్తి

మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, వెస్ట్: జి.వి. స్థలం. చౌదరి ఇతరులకు విక్రయించారు, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)

3. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, బేరింగ్ డి.ఓ. 7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు గ్రామంలోని వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీ ఆర్. రంగారావు Doc.No.6072/03 ద్వారా 45 చదరపు గజాలు లేదా 1328.13 చదరపు గజాలలో 37.62 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల ఉన్న ఫ్లోర్ ఏరియాతో 3 (ఫ్లాట్/భాగం) తో పాటు దిగువ గ్రౌండ్ ఫ్లోర్‌లో 1500 చదరపు అడుగుల RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా ఏరియాతో ఉన్న అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు ఈజీమెంట్స్ మరియు ఉపకరణాలతో హక్కులు మొదలైనవి (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 5123/N) మరియు సరిహద్దులు: తూర్పు: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, దక్షిణం: కామన్ స్టెయిర్ కేస్ మరియు కామన్ కారిడార్, తూర్పు: కామన్ స్టెయిర్ కేస్ అండ్ ఓపెన్ టు స్కై, దక్షిణం: వెండికి చెందిన ఆస్తి, పశ్చిమం: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, ఉత్తరం: విక్రేత యొక్క మిగిలిన ఆస్తి,

మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)

4. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, బేరింగ్ D.O. 7/c, Ac.5.87 సెంట్లు గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో ఉన్న గుంటూరు గ్రామంలోని వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీ. ఆర్. రంగారావు పేరు మీద Doc.No.6073/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో లేదా 1110.38 చదరపు మీటర్లలోని 62 1/2 చదరపు గజాలు లేదా 52.26 చదరపు మీటర్లు ఉన్న ఫ్లోర్ ఏరియాతో 4 (ఫ్లాట్ పోర్షన్) పాటు దిగువ గ్రౌండ్ ఫ్లోర్‌లో 2066 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటాతో పాటు అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో సహా ఈజ్‌మెంట్‌లు మరియు ఉపకరణాలతో హక్కులు మొదలైనవి (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 5123/N)మరియు సరిహద్దు: తూర్పు: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా దక్షిణం: వెండికి చెందిన ఆస్తి, పశ్చిమాన: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా, ఉత్తరాన: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా.

మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)

**తేది: 21.04.2025 ప్రదేశం: సికింద్రాబాద్** **అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

---

**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై-600032
పరిపాలనా కార్యాలయం: 6వ అంతస్తు (లెవల్ 2), భవనం నెం.Q2, ఆరం క్యూ పార్క్, Gen 4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710

**సింబాలిక్ పొజిషన్ నోటీసు**


దిగువ సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడింది, తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది, దాని ఇన్‌కార్పొరేషన్ తేది. 30-11-2022) ప్రకారం సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (చెప్పబడిన చట్టం) నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (చెప్పబడిన నియమాలు)లోని రూల్ 3తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి క్రింద ఇవ్వబడిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, ఈ చట్టంలోని సెక్షన్ 13(4) మరియు నిబంధనలలోని నియమం 8 కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **24 ఏప్రిల్ 2025న** సింబాలిక్ పొజిషన్ చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి అమౌంట్ |
|---|---|
| 1) **సాయి కుశాల్ పరిపాటి** S/o: వెంకటేశ్వర్లు, వయస్సు: 27 సంవత్సరాలు, వృత్తి: చికెన్ షాప్ అండ్ ట్రావెల్స్ బిజినెస్ R/o: H.no: 9-3-140, టీచర్స్ కాలనీ, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పిన్ కోడ్: 507115, సెల్ నం. 9010810649.... **రుణగ్రహీత నం.1.** 2) **పరిపాటి ప్రసన్న** W/o: వెంకటేశ్వర్లు, వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: హౌస్ వైఫ్, R/o: H.no: 9-3-140, టీచర్స్ కాలనీ, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పిన్ కోడ్: 507115, సెల్ నెం: 9866299034. ... **సహ-రుణగ్రహీత/గ్యారంటర్ నం.1.** 3) **అబ్దుల్ రఫీక్** S/o: అబ్దుల్ రజాక్, వయస్సు: 50 సంవత్సరాలు, R/o: H.no: G-186, A కాలనీ, Ktps ఏరియా, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పిన్ కోడ్: 507115, సెల్ నెం: 9052614948. **సహ-రుణగ్రహీత/గ్యారంటర్ నం.2.** | రూ.3888570/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల డెబ్బై మాత్రమే) |

**PLVCHTF2305260003- స్థిరాస్తి వివరణ: ఆస్తి హోల్డర్ పేరు:** పరిపాటి ప్రసన్న డాక్యుమెంట్ నెం: 277512023తో: ప్రశాంతి నగర్ కాలనీలో, పాల్వంచ మున్సిపాలిటీ, పాల్వంచ పట్టణం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు SRO కొత్తగూడెం సరిహద్దుల్లో ఓపెన్ ప్లేస్ ఉన్న ఇల్లు ఇంటి నెం: 30-2-43, 288.88 చదరపు గజాలు లేదా 241.53 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, RCC రూఫ్ ప్లింత్ ఏరియా 534.62 చదరపు అడుగులు సహా. తూర్పు: 30 అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్డు, పడమర వైపు: కాకతి ముత్తు ఇల్లు ఉత్తరం: ఇనుపనూరి కృష్ణ ఇం.నం. 30-2-44 ఇల్లు, దక్షిణం: దొంగల వెంకటేశ్వర్లు ప్లాట్

పైన పేర్కొన్న స్థిరాస్తిని SFL యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన సింబాలిక్ స్వాధీనంలో ఉన్నారని మరియు రుణగ్రహీతలు లేదా ఏ వ్యక్తి అయినా ఈ నోటీసు అందిన తర్వాత, SFL యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఈ నోటీసులో సూచించబడిన పైన పేర్కొన్న ఏవైనా సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని/పరాయీకరణ చేయరాదని ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజలను హెచ్చరించడం జరుగుతుంది.

ప్రదేశం: పాల్వంచ
తేది: 24-04-2025
**సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**



---

**Bandhan Bank**
Regional Office: Netaji Marg, Nr. Mithakhali Six Roads, Ellisbridge, Ahmedabad-6. Phone: +91-79-26421671-75

**రుణగ్రహీతలకు డిమాండ్ నోటీస్**

ఈ కింద పేర్కొన్న అకౌంట్ ఎన్‌పిఏగా మారింది మరియు సెక్యూరిటైజేషన్ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (చట్టం) అమలు, 2002 లోని సెక్షన్ 13 (2) కింద ఈ కింది రుణగ్రహీతలకు బంధన్ బ్యాంక్ లిమిటెడ్ డిమాండ్ నోటీసు జారీచేసింది. కాబట్టి, మీకు మరియు ప్రజలకు ప్రచురణ ద్వారా ఈ నోటీసు జారీచేయడమైనది.

| రుణగ్రహీతల పేరు మరియు రుణ ఖాతా నంబర్లు | తనఖా పెట్టిన ఆస్తి (సెక్యూర్డ్ ఆస్తి) విశదీకరణ | డిమాండ్ నోటీసు తేదీ/ ఎన్‌పిఏ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి ఒ/ఎస్ సొమ్ము | నోటీసు అతికించిన తేదీ |
|---|---|---|---|---|
| శ్రీ మల్తుంకర్ కిషోర్ రాజ్ శ్రీమతి మల్తుంకర్ పుష్ప లత 90000000628212, 90000000626436 | ఆ ఆస్తి అంతా – ఫ్లాట్ నెం.59, భాగంలో 158 చదరపు గజాలు లేదా 132.08 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న సెమీ-ఫినిష్డ్ రెసిడెన్షియల్ హౌస్, సర్వే నెం.139లో 1170 చదరపు అడుగుల విస్తీర్ణంలో, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, గ్రామపంచాయత్ నగరం వద్ద ఉంది మరియు దీని సరిహద్దులు: ఉత్తరం బై- బై 30' వెడల్పు రోడ్డు, దక్షిణం బై- బై 30' వెడల్పు రోడ్డు, తూర్పు బై- బై ప్లాట్ నెం.60, పడమర బై- బై ప్లాట్ నెం.59 భాగం | 22.01.2025/ 03.11.2024 | లోన్ అకౌంట్ నంబర్ 90000000628212 కు రూ.26,55,537.57 మరియు లోన్ అకౌంట్ నంబర్ 90000000626436 కు రూ.39,29,570.14/- మొత్తం రూ.65,85,107.71 | 15.02.2025 |

బకాయిలను మున్ముందు అయ్యే వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలతోసహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజుల లోపు బ్యాంకుకు తిరిగిచెల్లించవలసిందిగా ఈ నోటీసు ద్వారా మిమ్మల్ని డిమాండ్ చేయడమైనది, చెల్లించడంలో విఫలమైతే, సర్ఫేయిసీ చట్టంలోని సెక్షన్ 13 (4) కింద బ్యాంకు తదుపరి చర్యలు తీసుకుంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునేందుకు, లభిస్తున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టిపెట్టవలసిందిగా రుణగ్రహీతలు/తనఖాదారులను కోరడమైనది.
స్థలం: మల్కాజ్‌గిరి
తేది: **25/04/2025**
బంధన్ బ్యాంక్ లిమిటెడ్
అధీకృత అధికారి

## కాపుగల్లులో బీఆర్ఎస్ పార్టీ మహాసభ వాల్ రైటింగ్

కోదాడ ఏప్రిల్ 24 (సాక్ష్యం)

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకులు దొంతగాని అప్పారావు ఆధ్వర్యంలో చలో వరంగల్ మహాసభ వాల్



రైటింగ్ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ వరంగల్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకలకు ప్రజలు భారీగా తరలి రావాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మండల నాయకులు గంటా శ్రీనివాస్ రావు, జమ్మలముడి నారాయణ రావు, బెల్లంకొండ బ్రహ్మం,బాలేబోయిన పాపారావు,జిల్లా బోసుబాబు, అన్నెం అంజి రెడ్డి, అన్నెం వెంకట్ రెడ్డి,జిల్లా జయరాజు, ఉదయ్, జిల్లా బోసు ఓర్స్ గోపి బెస్త నరేష్ పాల్గొన్నారు.

## సాయి మందిరంలో పూజలు

కోదాడ ఏప్రిల్ 24 (సాక్ష్యం)

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సాయిబాబా విగ్రహానికి అభిషేకాలు చేశారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకుడు సాయి శర్మ, నెల్లూరి వెంకటేశ్వర్లు, సరోజిని, భరత్, జనార్ధన్, శ్రీరాం జనార్ధన్ పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

కోదాడ ఏప్రిల్ 24బీ

జమ్ము కాశ్మీర్ లోని పహాల్గంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోదాడ నాయకులు డిమాండ్ చేశారు. గుడిబండ రోడ్డులో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా



పలువురు మాట్లాడుతూ,జమ్ము కాశ్మీర్ ఉగ్రదాడికి పాల్పడిన నలుగురు ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఈ దాడిలో 26 మంది చనిపోయారని, ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా అమాయకులను పొట్టన పెట్టుకున్నారని తెలిపారు. వెంటనే ఉగ్రవాదులను ఉరిశిక్ష విధించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తూమాటి నాగిరెడ్డి, బీజేపీ నాయకులు రాధ కృష్ణ, ఓరుగంటి రామకృష్ణ రెడ్డి, పులి తిరుపతి బాబు, వెంకటేష్ రెడ్డి, వెంకి, వీర నాగు, సతీష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాగేంద్ర బాబు , కేసు బాబు, రమేష్, శ్రీను, నర్సియ్య, బాబు, దిలీప్, రవీందర్, రోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి ఇంచార్జి తో ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి భేటీ

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి) తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను మీనాక్షి నటరాజన్‌కు వివరించారు. అలాగే పార్టీ నిర్మాణం, స్థానిక రాజకీయ పరిస్థితులు, బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలను గురించి వారితో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి చర్చించగా, సానుకూలంగా స్పందించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ, అన్ని గ్రామాల్లో సర్పంచ్ స్థానాలను మన పార్టీ క్లీన్ స్వీప్ చేయడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# భద్రాద్రిని మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి: కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 24,( సాక్ష్యం న్యూస్ ),

భద్రాద్రి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు.గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్ధాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపదుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలనిసూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతరనిగా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా అటవీశాఖ అధికారులు జిల్లాలో 50 శాతం పైగా అటవీ భూములు ఉన్నాయని, అడవిని నమ్ముకుని ఉన్న



ఆదివాసి గిరిజనులకు అభివృద్ధి చెందేలా ఇప్ప, కరక్కాయ, వెలగా, ఉసిరి మరియు చింత మొక్కలను విస్తృతంగా నాటేలా అవగాహన చేపట్టాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం, ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు, రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో సికిల్ సెల్ ఎనీ మియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారికి రక్తం అవసరమవుతుందని, కాబట్టి పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈసమావేశంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి శరత్, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కరంచంద్, ఎక్సైజ్ సీఐ జానయ్య, డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్, కొత్తగూడెం ఆర్ టి ఓ వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## జిల్లాలో నూనెగింజల సాగు ను ప్రోత్సహించాలి.. కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 24 ,(సాక్ష్యం న్యూస్ ),

భద్రాద్రి జిల్లాలో నూనె గింజల సాగును ప్రోత్సహించి సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం నూనె గింజల మిషన్ జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 -26 ఆర్థిక సంవత్సరంలో నూనె గింజలు అయినటువంటి వేరుశనగ, సన్ఫ్లవర్, నువ్వులు, తదితర సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో నూనె గింజల సాగు విస్తీర్ణం పెంచి అధిక దిగుబడులు సాధించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నూనె గింజల సాగును పెంచడం ద్వారా రైతుల ఆదాయం కూడా పెరుగుతుందన్నారు.నూనె గింజల సాగును ఇతర పంటల సాగుతో మార్పిడి చేయటం ద్వారా భూమి సారవంతం చేయవచ్చు నని,దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇతర పంటలతో పోలిస్తే నూనె గింజల సాగులో నీరు, ఎరువులు వాడటం తక్కువ మోతాదులో ఉంటుంద ని దీని ద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చు అన్నారు. నూనె గింజల సాగు వ్యయం తక్కువ ఉండటంతో పాటు, చీడ పీడల బెడద తక్కువగా ఉ





ంటుందని కాబట్టి నూనె గింజల సాగు అన్నదాతలకు అన్ని విధాలుగా లాభదాయకమని, పంటల మార్పిడి కింద అందరూ ఈ పంటలు సాగు చేయాలని సూచించారు. ఈ సమావేశం లో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ బాబు, కెవికె శాస్త్రవేత్త నారాయణమ్మ,లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి , సంబంధిత అధికారులు ,తదితరులు, పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉంది ఎమ్మెల్యే శ్రీ గణేష్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏప్రిల్ 24 సాక్ష్యం న్యూస్

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కి అర్హులైన 28 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ చెక్కులను పంపిణీ చేశారు. పేదల ఆరోగ్యానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు కట్టుబడి ఉందని అందుకే సిఎమ్ఆర్ఎఫ్ పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,



గతంలో కన్నా వేగంగా చెక్కులను అందచేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి పేదకుటుంబానికి కార్పోరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యమని తద్వారా ఆరోగ్య తెలంగాణ సాధ్యమవ ుతుందని ఎమ్మెల్యే అన్నారు. అందుకే సిఎమ్ఆర్ఎఫ్, ఎల్ఓసి లు అందించడంతో పాటు నగరం నలుమూలలా మల్టిస్పెషాలిటి హాస్పిటల్స్- టిమ్స్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కులు అందుకున్న లబ్దిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ధన్యావాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీదేవి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :

ఆర్మూర్ న్యాయస్థానంలో సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేసిన నసీమా సుల్తానా నాగర్ కర్నూల్ కు బదిలీ అయ్యారు కాగా తన స్థానంలో రంగారెడ్డి కోర్టులో డి.ఎల్.ఎస్.ఎ. కార్యదర్శి గా పనిచేసిన శ్రీదేవి సీనియర్ సివిల్ జడ్జిగా ఆర్మూర్ న్యాయస్థానంలో గురువారం



బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ఉపాధ్యక్షులు గటడి ఆనంద్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ తో పాటు కార్యవర్గం స్వాగతకార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ వేముల దీప్తి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ సరళారాణి, సెకండ్ క్లాస్ జడ్జ్ గట్టు గంగాధర్, ఏజిపి చిన్నారెడ్డి, అడిషనల్ పీపీ ఖాందేశ్ శ్రీనివాస్, అసిస్టెంట్ పిపి రామకృష్ణ, బార్ కమిటీ సభ్యులైన సంయుక్త కార్యదర్శి మద్దుల గంగారం, కోశాధికారి చైతన్య, గ్రంథాలయ కార్యదర్శి శ్రావణ్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి నూతన తహసిల్దార్,ఆర్ఐ లను మర్యాదపూర్వకంగా కలిసిన పార్టీ పెద్దలు

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 24 దంతాలపల్లి ప్రతినిధి:

స్థానిక మండల కేంద్రానికి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సునిల్ రెడ్డి మరియు ఆర్ఐ రాజు లను మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసీ వైస్ చైర్మన్ మరియు మండల అధ్యక్షులు గూగుల్ భట్టు నాయక్ వారితో పాటు నియోజవర్గ ఉపాధ్యక్షులు హరికృష్ణ.మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్. మండల నాయకులు మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న. పోన్నేటి బాలాజీ. దర్శనాల రవీందర్. గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లు శ్రీనివాస్ రెడ్డి. ఓలాద్రి వెంకట్ రెడ్డి. అనిల్. రవి.సుతారపు కృష్ణయ్య. యువరాజ్.సంపత్. మరియు తదితరులు పాల్గొన్నారు.



# భూభారతిపై అవగాహన సదస్సు

నారాయణఖేడ్ నియోజకవర్గంబిఏప్రిల్ 24( సాక్ష్యం న్యూస్ ):

నగల్ గిద్ద మండల కేంద్ర పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల





ఆవరణలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'భూ భారత' చట్టం (భూమి హక్కుల రికార్డు -2025) మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ శ్రీమతి డి.మాదురి గారు,గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పొరపాట్లకు తావు లేకుండా భూభారతి చట్టం తీసుకువచ్చాం పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు మరియు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోటాను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదని ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు ఎంతోమంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూభారతి చట్టం తెచ్చామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు భూభారతి చట్టంలో తీసుకువచ్చిన మార్పులను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించి రైతులను చైతన్యం చేయాలని ఆయన కోరారు అధికారులు తప్పు చేస్తే సహించేది లేదన్నారు నగల్ గిద్ధ మండలంలోని అనేక గ్రామాలలో గతంలో బిఆర్ఎస్ నాయకులు ఎంతోమంది అమాయకమైన ప్రజల నుండి వారిని బెదిరించి వారిపై కేసులు పెట్టి మరి భూములను రైతుల నుండి ప్రజల నుండి కబ్జాలకు పాల్పడ్డారు అలాంటి భూములకు ఈ భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అలాంటి సమస్యలు ఉన్న ఈ భూభారతి చట్టం ద్వారా సమస్య పరిష్కారానికి ఎంతో సులువుగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు అనంతరం నగల్ గిద్ధ %వీజూ% కార్యాలయానికి కలెక్టర్ మరియు ఎమ్మెల్యే వెళ్ళి సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు లిపట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి లి మరియు నారాయణఖేడ్ %=ఞూ% అశోక్ చక్రవర్తి గారు మరియు రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## దర్గా స్కూల్ ప్రిన్సిపాల్ ని వెంటనే అరెస్ట్ చేయాలి

### కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్

మాదాపూర్ డిసిపికి వినతి పత్రం

శేరిలింగంపల్లి, సాక్ష్యం

శేరిలింగంపల్లి మండల పరిధిలోని దర్గా హై స్కూల్ హెడ్మాస్టర్ ఎస్.కె తాజ్ బాబుకు వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ శేర్లింగంపల్లి జోన్ కమిటీ ఆధ్వర్యంలో బాధితురాలతో కలిసి వినతిపత్రాన్ని అందజేసిన



నాయకులు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్ మాట్లాడుతూ... శేర్లింగంపల్లి మండలం పరిధిలోని దర్గా హైస్కూల్లో హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న ఎస్.కే తాజ్ బాబు ప్రైమరీ స్కూల్ లో వాచ్మెన్ గా పనిచేస్తున్న లక్ష్మి అనే మహిళను లైంగికంగా, కులం పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని తమ సంఘం ఆధ్వర్యంలో డిసిపి దృష్టికి వినతి పత్రం ద్వారా తీసుక వెళ్లడం జరిగిందని తెలిపారు.గత నెల 28వ తేదీన రాయదుర్గం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటివరకు హెడ్మాస్టర్ ను అరెస్టు చేయకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరామని తెలిపారు. డిసిపి వినీత్ వెంటనే స్పందించి ఏసిపి శ్రీకాంత్ ను పిలిచి ఈ కేసును త్వరగా సాల్వ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితురాలు లక్ష్మి , కెవిపిఎస్ శేర్లింగంపల్లి జోన్ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి- కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

మల్కాజ్గిరి, గౌతమ్ నగర్ ఏప్రిల్ 24 (సాక్ష్యం న్యూస్) :

మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో 42 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత సమయానికి ప్రజలకు అందుబాటులో ఉంచాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నాయకులు మేకల రాము యాదవ్, మల్లికార్జున నగర్ కాలనీ ప్రతినిధులు వెంకటయ్య, అచ్యుతారావు, గోపాల్ రెడ్డి సత్యనారాయణ, బి.ఆర్. ఎస్. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పని ప్రదేశంలో సందర్శించిన ఎల్లాపూర్ కార్యదర్శి నవీన్

సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్ 24):

గురువారం రోజు ఎల్లపూర్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశం ను ఎల్లాపూర్ గ్రామ కార్యదర్శి నవీన్ సందర్శించడం జరిగింది. మరియు





వారికి వాటర్ క్యాన్ల ద్వారా నీటి వసతి కల్పిచడం జరిగింది. %ూ=ూ% ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. మరియు పనికి సంబంధించిన కొలతలకు సంబంధించిన ఫ్లెక్సీ ని పని ప్రదేశంలో ఏర్పాటు చేసి వారికి కొలతల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

### ప్రజా వేదికఆధ్వర్యంలో ఉగ్రదాడి అమరులకు నివాళులు

కోదాడ ఏప్రిల్ 24బీ

జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా కోదాడ పట్టణంలో ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రధాన రహదారిపై బస్టాండ్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ తీసి అమరులైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి బడుగుల సైదులు, పంది తిరపయ్య, ముత్తవరపు రామారావు, హరికిషన్, సలీం షరీఫ్, నరసింహారావు, ఉదయగిరి,ఖాజా మియా, జానకిరామ్, బాబు, జి ఎల్ ఎన్ రెడ్డి, గోదేశీ రామారావు, రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు



## ఎద్దు, యవసం లేని వారికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి: బిజెపి నాయకుల మండిపాటు

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :

ఎద్దు, యవసం లేని వారికి ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కట్టబెట్టడం విడ్డూరంగా ఉందని బిజెపి నాయకులు మండిపడ్డారు. గురువారం ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకుల ఆరోపణలపై తీవ్రంగా మండిపడ్డారు. ఊసరవెల్లి లాగా పూటకో పార్టీని మార్చే కాంగ్రెస్ నాయకులు రాకేష్ రెడ్డి పై విమర్శించడం తగదని హితవు పలికారు. గతంలో బిజెపిలో ఉన్న వినయ్ కుమార్ రెడ్డి నేడు కాంగ్రెస్ పార్టీలో కొనసాగినప్పటికీ ఆయన భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారిందని బిజెపి నాయకులు జోస్యం చెప్పారు. తాను నియోజకవర్గ ఇన్చార్జినని చెప్పుకుంటున్నప్పటికీ రాబోయే రోజుల్లో ఆ పదవే ఆయనకు ఉంటుందో, ఉడుతుందో తేలని అయోమయ పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కొత్త సీసాలో పాత సారాయి లాగా నేడు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులంతా ఒకనాడు టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారన్న విషయం మర్చిపోవద్దని హెచ్చరించారు. ఆనాడు టిఆర్ఎస్ పార్టీలో ఉండి కొంపను ముంచిన నాయకులు నేడు కాంగ్రెస్ పంచాణచరి చిల్లర రాజకీయాలు చేస్తూ రాకేష్ రెడ్డిని స్థాయిని మరిచి విమర్శించడం సరైనది కాదన్నారు. అభివృద్ధిపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కూర్చొని బలాబలాలు తేల్చుకుందామని బిజెపి నాయకులు పరోక్షంగా హెచ్చరించారు. ఈనాడు పార్టీ జెండాను మొయ్యని నాయకులు కేవలం వారి ఆస్తులను, వ్యాపారాలను నడుపుకోవడానికి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. వినయ్ కుమార్ రెడ్డి పై ఎంతో కొంత అభిమానం ఉన్నప్పటికీ చిల్లర రాజకీయ నాయకుల చేతులు కలిపి ఆయన కూడా దోషిగా మారడానికి మారారని అన్నారు. ఆర్మూర్లో సెటిల్మెంట్ లతో వినయ్ కుమార్ రెడ్డి ఆయన అనుచరులు చేస్తున్న దోపిడీలకు తొందర్లోనే అడ్డుకట్ట వేస్తామని హెచ్చరించారు. ఎంతోమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నప్పటికీ ఎవరు కూడా మాట మాట్లాడకపోవడం వినయ్ కుమార్ రెడ్డి అర్థం చేసుకోవాలని కేవలం కొంతమంది దొంగలను తమ చుట్టూ చేర్చుకొని వినయ్ రెడ్డిని విమర్శించడం తగదన్నారు.

ఆర్మూర్లో బిజెపి కార్యకర్తలు నాయకులు ఒక సైన్యంగా ఏర్పడి ఆయనకు అండగా నిలుస్తామని ఇకనుండి కాంగ్రెస్ నాయకుల ఆగడాలను ఎక్కడికక్కడ నిలదీయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వారు ఈ సందర్భంగా వెల్లడించారు.

నేడు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న వారందరూ కూడా కనీసం కౌన్సిలర్ కు కానీ గ్రామాల్లో వార్డు మెంబర్లకు గానీ పోటీ చేయాలని తాము తమ వార్డులలో ఎక్కడైనా పోటీకి నిలుస్తామని కాంగ్రెస్ నుండి ఏ ఒక్కరు గెలిచిన తాము దేనికైనా సిద్ధమని ఈ సందర్భంగా బిజెపి నాయకులు సవాల్ విసిరారు. చేతగాని దద్దమ్మలను వినయ్ కుమార్ రెడ్డి తమ పంచన చేర్చుకొని చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఇకనైనా అలాంటివి మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, జిల్లా అధికార ప్రతినిధి జస్సు అనిల్,బిజెపి కిషన్ మోర్చా నాయకులు నూతల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి నియోజకవర్గంలో శూన్యానికి చేరువలో బీఆర్ఎస్

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి మద్దతుగా పార్టీలో చేరిన నాయకులు

### గాంధీభవన్ లో టిపిసీసీ చీఫ్ సమక్షంలో పార్టీలోకి పొనుగోటి సోమేశ్వర్ రావు

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 24
తొర్రూరు ప్రతినిధి:

పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్



రెడ్డి ల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు. అందులో భాగంగా ఈ రోజు గాంధీ భవన్లో టిపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మెన్, నియోజకవర్గ స్థాయి నాయకుడు డా.పొనుగోటి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులలో తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్, రాయపర్తి మాజీ ఎంపిపి కంజర్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీలు సొమ్లు నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ జాటోత్ సురేష్ నాయక్, రాజేందర్, భోజ్యా, బానోత్ శ్రీను, జాటోత్ నరేష్, పద్మా యకేందర్, రవి నాయక్, కృష్ణ మూర్తి, నరసింహ నాయక్, మైనారిటీ నాయకులు ఎం.డి. అన్వర్, యూత్ నుంచి వీరమనేని రాజు, గుగులోతు అశోక్, నెహ్రూ నాయక్, మహిళా విభాగం నుంచి కేతావత్ అనుజా, దారవత్ అనిత, విమల తదితరులు వున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అందరం కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.... మా అత్త కోడళ్ళను తక్కువ అంచనా వేసి మాజీ మంత్రి ఎర్రబెల్లి ఇంకా...ఏదో ఆశతో ఉన్నారని, వారు ఆశలు వదులుకుంటే వారికే మంచిదని చెప్పారు.ఈ చేరికలు ఇంకా... కొనసాగుతాయని, చాలామంది నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

బిఆర్ఎస్ పనితీరు నచ్చకపోవడముతో కాంగ్రెస్ లో చేరాను

బి డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు

పాలకుర్తి నియోజకవర్గం లో గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘోర పరాజయం పాలైనప్పటికీ. పాలకుర్తి నియోజకవర్గం నాయకుడు ఎలాంటి సమీక్షలు నిర్వహించకుండా, కనీసం బిఆర్ ఎస్ పార్టీ సంస్థ గత నిర్మాణం చేపట్టకుండా, గ్రామాల, మండలాల్లోని కార్యకర్తలను నిరుత్సాహపరిచే రీతిలో వ్యవహరించడంతో విసుగు చెందాను. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సేవా దృక్పథంతో అమెరికా నుంచి వచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి పాలకుర్తి నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి నిర్ణయించుకున్నాను. వారి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని భావించి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నాతో పాటుగా పార్టీలో చేరిన మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, ముఖ్య నాయకులందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నుండి తరలి వచ్చిన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఐ వి ఓ ఆధ్వర్యంలో ఉగ్రదాడి అమరులకు నివాళులు

### పహల్గాం లో ఉగ్రదాడి అమానుషం: కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి

కోదాడ ఏప్రిల్ 24 (సాక్ష్యం)

జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా కోదాడ పట్టణంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ (ఐవిఓ) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రధాన రహదారిపై కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ తీసి అమరులైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. అనంతరం ఉగ్రవాదం, మతోన్మాదం నశించాలి అంటూ







నినాదాలు చేశారు. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పహల్గాం లో సామాన్య ప్రజలపై ఉగ్రవాదులు జరిపిన దాడి అమానుషం అన్నారు. దేశ ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుండా మధుసూదన్ రావు, పి ఆర్ ఓ ఎస్ రమేష్, పాట్రన్స్ గుండపునేని నాగేశ్వరరావు, జగనీ ప్రసాద్, సెక్రటరీ ఉపేందర్, ట్రెజరర్ కె వెంకన్న, రహీం, గుండెపంగు రమేష్, హిందువులు, ముస్లిం సోదరులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ లోని పహెల్ గామ్ పర్యాటకుల మీద జరిగిన దాడిని ఖండిస్తూ కోదాడకు చెందిన కోదాడ పట్టణ ముస్లిం జేఏసీ

కోదాడ ఏప్రిల్ 24 (సాక్ష్యం)

స్థానిక వెంకటేశ్వర థియేటర్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు దాడి లో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వుతుల ర్యాలీ తీయడం జరిగింది ఆ



దాడిలో హిందూ సోదరులు ముస్లింలు కూడా చనిపోవడం జరిగింది ఈ దాడిని ఖండిస్తూ ఈ దాడికి మతాన్ని ముడి పెట్టడం సరికాదని అక్కడ పర్యాటకుల ప్రాణాలు కాపాటానికి ముస్లింలు కూడా ప్రాణ త్యాగం చేయటం జరిగిందని కాబట్టి ఈ దాడి ఎవరు చేసినా అది ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి దీనిని మతంతో చూడకుండా భారత లౌకిక తత్వాన్ని ఏకత్వాన్ని దెబ్బతీసే ఇటువంటి ఏ కార్యక్రమాలైనా ఏ దాడులైనా అందరము కలిసికట్టుగా ఎదుర్కోవాలని ఉగ్రవాదుల్ని పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఫయాజ్ అలి, మౌలానా హామిద్, ఖాజ, మైనారిటీ నాయకులు నజీర్, వాజిద్, మౌలానా అతహర్, ఇస్మాయిల్, అయ్యూబ్, పట్టణ ముస్లిం ప్రజలు పాల్గొన్నారు.

## భారత ప్రజల సమైక్యతను ఎవరు దెబ్బతీయలేరు.. అఫ్జల్ పఠాన్

భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 24 ,(సాక్ష్యం న్యూస్)

భారత ప్రజల సమైక్యతను ఎవరు దెబ్బతీయలేరని సీనియర్ జర్నలిస్టు అఫ్జల్ పఠాన్ అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించిన ఆయన ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవు అని స్పష్టం చేశారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు అండగా నిలవాలన్నారు.



## రియల్ టైమ్గవర్నెన్స్ ముఖ్యం

### ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లోనూ మానవీయ కోణం
### రెండురోజుల వర్క్‌షాపులో సిఎం చంద్రబాబునాయుడు

అమరావతి,ఏప్రిల్24(సాక్ష్యం): మానవీయకోణంలో పాలనలో ఏఐ వినియోగించడం ముఖ్యంఅని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పాలనలో ఏఐ వినియోగించినా మానవీయకోణం ముఖ్యమని స్పష్టం చేశారు.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్సఫర్మేషన్' అంశంపై సచివాలయంలో వర్క్‌షాప్ నిర్వహించారు.
సచివాలయంలో రెండు రోజులపాటు- జరగనున్న ఏఐ వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ.. ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైనా ఉన్నతాధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఈ వర్క్‌షాప్‌నకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీశాఖ మాజీ సెక్రెటరీ చంద్రశేఖర్ సహా పలువురు నిపుణులు హాజరయ్యారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన -టె-క్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై చర్చించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పౌర సేవల్లో -టె-క్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, ఫలితాలను పరిశీలించారు. ఏయే విభాగాల్లో ఎలాంటి సాంకేతికత వాడొచ్చు. ప్రస్తుత సమాచారం ఆధారంగా సేవలను ఎలా విస్తృత పరచవచ్చు అనే అంశాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పాలనలో ఏఐ వినియోగించినా.. మానవీయ కోణం ముఖ్యమని సీఎం అన్నారు. -టె-క్నాలజీ వినియోగంతో రియల్-టైమ్‌లో సేవలు అందిస్తామన్నారు. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఇస్తూ త్వరలో 'డేటా లేక్' ఏర్పాటు చేస్తామన్నారు. భూ రికార్డుల డిజిటలైజేషన్ వేగంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ వర్క్‌షాప్ రెండు రోజుల పాటు జరగనుంది. టెక్నాలజీ వినియోగంతో రియల్-టైమ్‌లో సేవల డెలివరీ చేయవచ్చు అని.. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఇస్తాం.. త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు- చేయనున్నట్టు వెల్లడించారు..పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలన్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని పేర్కొన్నారు.. ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టాలి.. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలని స్పష్టం చేశారు.. రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు- చేయడంపై దృష్టి పెట్టాం అన్నారు. ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజుల నుంచి డేటా ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దామన్నారు.. వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ చేయాలన్న సీఎం చంద్రబాబు.. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయని తెలిపారు.. ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత..

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,ఏప్రిల్24(సాక్ష్యం): ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు తదితరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య( టీడీపీ), వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి ఉన్నారు.

## సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌కుమార్‌పై ఆర్టికల్స్ ఆఫ్ ఛార్జ్

అమరావతి,ఏప్రిల్24(సాక్ష్యం): సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌కుమార్‌పై ఆర్టికల్స్ ఆఫ్ ఛార్జ్ నమోదైంది. సర్వీసు నిబంధనల ఉల్లంఘన, వివిధ అభియోగాలతో ఆర్టికల్స్ ఆఫ్ ఛార్జ్‌ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. సీఐడీ చీఫ్‌గా, అగ్నిమాపకశాఖ డీజీగా నిబంధనలు ఉల్లంఘించారని తేలడంతో ప్రభుత్వం ఆయనపై చర్యలు తీసుకుంది. ప్రభుత్వానికి తెలియకుండా పలుమార్లు సునీల్ విదేశీ పర్యటనలకు వెళ్లినట్లు- విచారణలో తేలింది.2022లో జార్జియా పర్యటనకు అనుమతి తీసుకొని యూఏఈకి, మరోసారి అనుమతి లేకుండా స్వీడన్ వెళ్లాడని ప్రభుత్వం పేర్కొంది. వెయింటింగ్‌లో ఉన్నప్పుడూ అనుమతి తీసుకోకుండా అమెరికా వెళ్లాడని మూడో ఛార్జ్ నమోదు చేసింది. మరోవైపు 2019లో అమెరికా వెళ్తానంటూ యూకే వెళ్లినట్లు- ఆరో ఆర్టికల్ ఆఫ్ ఛార్జ్, 2021లో ప్రభుత్వానికి తెలియకుండా యూఏఈ వెళ్లినట్లు- ఐదో ఛార్జ్ నమోదు చేసింది.

# గ్రామాలు స్వయం ప్రతిపత్తి సాధించాలి

### గాంధీ మహాత్ముడి ఆశయం కూడా అదే.. పంచాయితీ నిధులు వాటికే ఖర్చు చేస్తున్నాం
### జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవంలో డిప్యూటి సిఎం పవన్

అమరావతి,ఏప్రిల్24(సాక్ష్యం): గ్రామాలు స్వయం ప్రతిపత్తి గల వ్యవస్థలుగా ఏర్పడాలని గాంధీజీ చెప్పేవారని, తాను నగరాల్లో ఉన్నా.. పల్లెల్లో ఉండాలనే కోరిక ఉండేదని డిప్యూటీ సీఎం, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. పల్లెల అభివృద్ధి ఎంతో కీలకం అని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులు వాటికే ఖర్చు చేయాలని చెప్పానని.. అలాగే అమలు చేస్తున్నానని అన్నారు. ఈ విషయంలో తనకు సహాయ సహకారాలు అందిస్తున్న శశిభూషణ్, కృష్ణ తేజ , ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సభ గురువారం అమరావతి లోని సికె కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధిని చూపిస్తూ ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. గ్రామాల్లో రోడ్లు, మంచినీరు, మౌలిక వసతుల కల్పన వంటి పురోగతిని పవన్‌కు అధికారులు వివరించారు.
అంతకుముందు కార్యక్రమంలో పహెల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ అందరూ మౌనం పాటించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పాటు- అయిన సందర్భంగా తాను పంచాయతీ రాజ్ శాఖను ఇష్టంగా ఎంచుకున్నానని చెప్పారు. నేడు గ్రామాల్లో రోడ్లు, నీరు, ఇతర మౌలిక వసతులు కల్పించడంలో కీలక పాత్ర వారిదేనన్నారు. ఈ అభివృద్ధి పనులకోసం నగలు తాకట్టు- పెట్టి పనులు చేశారని, నిధులు రావడంలో కొంత జాప్యం జరిగిందన్నారు. దీని వల్ల కాంట్రాక్టర్‌లకు బిల్లులు ఇవ్వలేక పోయామన్నారు. త్వరలో నిధులు వస్తాయని... అందరికీ బిల్లులు చెల్లిస్తామని పవన్ కల్యాణ్ భరోసా ఇస్తున్నామన్నారు. పంచాయతీల వ్యవస్థ బలోపేతం చేయడం కోసం తొలుత అధ్యయనం చేశానని, సిఫార్సులు, డబ్బులు లేకుండా బదిలీ ఉండదనే అభిప్రాయం ఉందన్నారు. ఎవరూ పైరవీలు చేయవద్దని తన పేషీ నుంచి ఆదేశాలు స్పష్టంగా ఇచ్చానని చెప్పారు. ఈసారి అన్ని స్థాయిల్లో అవినీతి లేకుండా బదిలీలు జరిగాయన్నారు. తాను సమర్థవంతంగా పని చేసే అధికారులను వెతికి పట్టు-కున్నానని, గతంలో నిర్లక్ష్యానికి గురి కాబడిన వారిని గుర్తించి ప్రతిభ ఆధారంగా పోస్టింగ్ ఇచ్చానని చెప్పారు. తనకు అనేక రూపాల్లో సిఫార్సులు వచ్చినా తాను నిబంధనల ప్రకారం వెళతానని చెప్పి అమలు చేశానన్నారు. కొన్ని గ్రామాలు వర్గ పోరు, కులాలపోరు వల్ల నష్టపోయాయని, కూటమికి చెందిన సర్పంచ్‌లు లేకపోయినా.. మేము ప్రజలకోసం ఆలోచన చేశామన్నారు. పంచాయతీ సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసీ, ఎంపిపిలకు ఇచ్చే మర్యాద, గౌరవం ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి నిధులు కూడా మళ్లించిందని, రూ. 1120 కోట్లు మన ప్రభుత్వం వచ్చాక పంచాయతీల అభివృద్ధికి వినియోగించామని పవన్ చెప్పారు. 100 నుంచి పది వేలు, 250 నుంచి 25 వేలు పంచాయతీల కు పెంచామన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీ అనే పదం వాడకూడదన్నారు. గ్రామాల అభివృద్ధికి వాడే శ్రామికులు అంటే బాగుంటు-ందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కూడా దీనిపై ఆలోచన చేయాలని, నరేగా శ్రామికులు



గానే ఇక నుంచి అందరూ పిలవాలని, ఉపాధి శ్రామికులకు వంద రోజుల పనికల్పించామన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేశామని, రూ. 10,690 కోట్లు- తొమ్మిది నెలల పాలనలో ఖర్చు చేసి గ్రామాలు అభివృద్ధి చేశామన్నారు. రూ. 1005 కోట్లతో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి చేశామన్నారు.
ఏపీ అభివృద్ధిలో పంచాయతీ రాజ్ శాఖ పని తీరు చాలా కీలకమని, ఉద్యోగులు, సిబ్బందికి మేము ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో మోదీ, చంద్రబాబు నాయకత్వంలో మన ఎపి 24వ స్థానం నుంచి రెండో స్థానంలోకి వచ్చిందన్నారు. చిత్తశుద్ధితో పని చేస్తే మంచి ఫలితాలు ఉంటాయ నేందుకు ఇదే నిదర్శనమన్నారు. గ్రామాల్లో కలప మొక్కలు పెంచాలని నిర్ణయించామని, ఎపిలో నాలుగో వంతు ఉన్న దేశాల్లో కలప ప్రధాన ఆదాయ వనరుగా ఉందన్నారు. ఏపిలో కూడా కలప పెంచి ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలన్నారు. గ్రామాల్లో ఉష్ణోగ్రతలు తగ్గించడంతో పాటు-, ఆదాయం కూడా వస్తుందని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అందరూ ఈ దిశగా ఆలోచన చేయాలని సూచించారు. స్వర్ణంధ్ర, ఆత్మ నిర్భర్ భారత్ సాధించేలా అందరూ కలిసి నడవాలని పిలుపిచ్చారు. చాలా ప్రాంతాల్లో పాఠశాలలకు ఆట స్థలాలు లేవని, రైల్వే కోడూరులో ఒక గ్రామంలో ఆట స్థలం కొని ఇవ్వాల్సి వచ్చిందన్నారు. చాలా గ్రామాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, గ్రామాల్లో అసలు ఎంత భూమి ఉంది... ఎవరెవరు స్వాధీనం చేసుకున్నారో తేల్చలని అధికారులకు సూచించారు. ఎటు-వంటి రాజకీయ పక్షాల అడ్డంకులు ఉన్నా తనకు చెప్పాలన్నారు. అన్ని గ్రామాల్లో స్థలాల వివరాలు తనకు అందించాలి పవన్ కల్యాణ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయాలి

**వారిటపట్ల కనికిరం చూపడంలో అర్థం లేదు**

**అమాయకులను పొట్టన పెట్టుకున్న వారిని వదలకూడదు**

**మధుసూధనరావు కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఓదార్పు**

నెల్లూరు,ఏప్రిల్24(సాక్ష్యం): ఉగ్రవాదుల ఏరివేతలో కనికరం ఉండరాదని, వారిని క్షమించరాదని డిప్యూటి సిం పవన్ కళ్యాణ్ అన్నారు. వారికి మతం,మానవత్వంవ లేదన్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదనరావుకు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ నివాళు లర్పించారు. గురువారం కావలి చేరుకున్న పవన్.. నేరుగా మధుసూదనరావు ఇంటికి వెళ్లి.. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆపై కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో కిరాతకంగా తూటాలు పేలిస్తే, దేశ వ్యాప్తంగా మధుసూదనరావుకు నివాళు లర్పించారన్నారు. ఈ సంఘటనను కుటుంబ సభ్యులు ఇంకా నమ్మలేకపోతున్నారని తెలిపారు. వారితో



మాట్లాడినప్పుడు... ఆయన భార్య, పిల్లలు ఏం జరిగింది.. ఎలా జరిగిందో చెప్పారన్నారు. వాళ్లు చెబుతుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని మండిపడ్డారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా సరే నిర్దాక్షిణ్యంగా ఏరేయాలి, మనకి కనికరం ఎక్కువైపోయింది అని అన్నారు. తాను మాట్లాడలేక పోతున్నానని.. రేపో, ఎల్లుండో మంగళగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని వివరిస్తానని తెలిపారు. శుక్రవారం వైజాగ్ కూడా వెళుతున్నానని చెప్పారు. ఎంత శాడిస్టికల్‌గా, మెతడాలికల్‌గా, కోల్డ్ బ్లెడెడ్‌గా చంపేశారన్నారు. కాశ్మీర్ రెండేళ్లుగా ప్రశాంతంగా ఉందనే ఇంతటి దారుణానికి, కిరాతకానికి పాల్పడ్డారని మండిపడ్డారు. సమ్మర్‌లో షూటింగ్ కోసం కాశ్మీర్‌కు చాలా సార్లు వెళ్లానని.. అక్కడ పరిస్థితులు తనకు తెలుసన్నారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పవన్ వెంట మంత్రులు ఆనం, నాదెండ్ల, సత్యకుమార్, ఎమ్మెల్యేలు కావ్యా కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఆర్ఎస్ఎస్ జాతీయనేత మధుకర్ ఉన్నారు.కాగా.. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రమూకల దాడిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మధుసూదన్‌రావు ప్రాణాలు కోల్పోయాడు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడ్డ మధుసూదన్ ఫ్యామిలీతో కలిసి పహల్గామ్ విహారాయత్రకు వెళ్లారు. అయితే ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అతడు మృతిచెందాడు. బుధవారం రాత్రి మధుసూదన్ మృతదేహాన్ని చెన్నై ఎయిర్‌పోర్టుకు.. అక్కడి నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు జిల్లా కావలికి తీసుకొచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీమున్నీరుగా విలపించారు. ఇక పెహల్గామ్ ఉగ్రదాడిలో మరో ఏపీ వాసి కూడా ప్రాణాలు కోల్పోయాడు. విశాఖకు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఉగ్రమూకల దాడిలో మృతిచెందాడు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం.. డైవర్షన్ పాలిటిక్స్‌లో ఆరితేరారు

**అవినీతి మితిమీరిపోయింది**

**అప్పనంగా విశాఖలో భూముల పందేరం**

**తెగువ చూపిన వైఎస్సార్ కార్యకర్తలకు సెల్యూట్**

**బాబు సింగిల్ డిజిట్‌కు రాక తప్పదు**

**ప్రజాప్రతినిధుల భేటీలో జగన్ కీలక వ్యాఖ్యలు**

అమరావతి,ఏప్రిల్24(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. యుద్ధ వాతావరణంలో ప్రజలు బతుకుతున్నారు. దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలన జరుగుతోందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రజావ్యతిరేకతను అణచివేయడం సాధ్యం కాదన్న ఆయన.. మేనిఫెస్టో అమలు చేయకపోతే ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త నిలదీస్తాడని చెప్పారు. బలం లేకపోయినా స్థానిక సంస్థల్లో టీడీపీ పోటీ చేస్తోంది. ప్రజలు ఓడించారు కాబట్టే.. చంద్రబాబు తన సొంత నియోజకవర్గం చంద్రగిరిని విడిచిపెట్టి కుప్పం వెళ్లిపోయాడు. అక్కడ బీసీలు ఉన్నారు.. వారు ఆర్థికంగా ఇతరత్రా బలంగా ఉండరు కాబట్టి, వారిని తొక్కితొక్కిపెట్టవచ్చని చంద్రబాబు కుప్పంలో పాగావేశారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఉప ఎన్నికలు, అవిశ్వాస తీర్మానాల సమయంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు తెగువ చూపారని.. వారందరికీ సెల్యూట్ చేస్తున్నానని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో గురువారం ఆయన భేటీ అయ్యారు. ముందుగా జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారి మృతికి సంతాపంగా వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాసేపు మౌనం పాటించారు. అనంతరం సమావేశం ప్రారంభించారు. చంద్రగిరి ఎంపీపీ ఉప ఎన్నికల్లో గెలిచాక జై జగన్, జై వైఎస్సార్‌సీపీ అన్నారని కేసులు పెట్టారు. గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు తిరిగే ధైర్యం లేదు. తిరిగితే ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ విధ్వంసం. ప్రభుత్వ స్కూళ్లకు వెళ్లడాన్ని నరకంగా మార్చేశారు. విద్యా, వైద్య రంగాలు దారుణంగా తయారయ్యాయి. చంద్రబాబుగారు అధికారంలో వచ్చాక 4 లక్షలు పెన్షన్లు తీసేశారు. అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. బెల్టుషాపులు గుడి, బడి పక్కనే కనిపిస్తున్నాయి. ప్రతి బాటిల్‌పైన రూ.20ల ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. వైఎస్సార్‌సీపీలో కన్నా ఇసుక రేటు రెండింతలు పెరిగింది. ఉచితం అని చెప్పి.. దోచుకుంటున్నారు. పైనుంచి



కిందిదాకా ముడుపులు చెల్లిస్తేనే మైనింగ్ అయినా, పరిశ్రమ అయినా నడిచేది. అవినీతినుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి డైవర్షన్ టాపిక్స్ ఎంచుకుంటున్నారు. విశాఖపట్నంలో ఊరూపేరు లేని ఉర్సా లాంటి కంపెనీలకు రూ.3,000 కోట్లు- ఖరీదు చేసే భూములిస్తున్నారు. ఒక చిన్న ఇంట్లో రెషిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కట్టే కరెంటు బిల్లు ఆ కంపెనీ కడుతుంది. అమెరికాలో వాళ్ల ఆఫీసు చూస్తే.. అది కూడా చిన్న ఇల్లే. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ చంద్రబాబు హయాంలో ఉర్సా లాంటి ఊరూ పేరు కంపెనీకి రూ.3,000 కోట్ల డబ్బులు దోచిపెడుతున్నారు. విశాఖపట్నంలో లూలు గ్రూపులకు, లిల్లీ గ్రూపులకు రూ.1500- 2000 వేల కోట్లు- ఖరీదు చేసే భూములను.. టెండర్లు లేకుండా కట్టబెట్టారు. లెఫ్ట్, రైట్, సెంటర్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. అమరావతి నిర్మాణ పనుల్లోనూ దోపిడీ. 2018లో ఐదేళ్ల కిందట చంద్రబాబు హయాంలో టెండర్లు పిలిచినప్పుడు పనుల విలువ రూ. రూ.36,000 కోట్లు-. అప్పట్లో ఇప్పటికన్నా స్టీలు, సిమెంట్లు రేట్లు ఎక్కువ. అయినా కూడా ఆ రూ.36,000 కోట్ల విలువ ఈరోజు రూ.78,000 కోట్లకు పెంచేశారు. టెండర్లు రింగ్ ఫార్మ్ చేసి వాళ్ల కాంట్రాక్టర్లకే ఇచ్చుకుంటున్నారు. మొబలైజేషన్ అడ్వాన్సులు కొత్తగా ఇవ్వడం మొదలుపెట్టాడు. 10 శాతం మొబలైజేషన్ అడ్వాన్స్‌లు ఇవ్వడం, అందులో 8శాతం కమీషన్లుగా తీసుకోవడం.. ప్రభుత్వం చేసిన అప్పులన్నీ ఎక్కడకు పోతున్నాయో తెలియడంలేదు. గతంలో ఎందుకు జగన్ చేయగలిగాడు.. చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడని అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. జగన్ నేరుగా బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వేసేవాడు. ఇప్పుడు చంద్రబాబు హయాంలో బటన్లు లేవు.. నేరుగా ఆయన జేబులోకే పోతున్నాయి. ఇదే విషయాన్ని ఎన్నికల సమయంలో మొత్తుకుని చెప్పాను. చంద్రబాబు నాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే. ఈ రోజు ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. వీటికి సమాధానం చెప్పుకోలేక ప్రతిరోజూ డైవర్షనే. ఒక రోజు లడ్డూ, మరోరోజు బోటు-.. ఇంకోరోజు ఐపీఎస్ అధికార్ల అరెస్టులు అంటూ డైవర్షన్లు చేస్తున్నారని మండిపడ్డారు. కరెంటు బిల్లులు షాక్ కొట్టేలా పెంచారు.. వీటి గురించి అడిగితే.. ఆయన చేసిన లిక్కర్ స్కాంను మరలా ఇంకొకరు మీద రుద్ది అరెస్టు చేస్తాడు. ఇలా ప్రతి రోజూ ఏదో ఒక సెన్సేషన్ క్రియేట్ చేసి దాన్నుంచి టాపిక్ డైవర్షన్ చేయడం పరిపాటిగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పాలన జరుగుతుంది. ఎంతో మంచి చేసిన మనమే ప్రతిపక్షంలో కూర్చొన్నాం. ఇక ఏ మంచీ చేయకుండా, మోసం చేసిన చంద్రబాబు పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పక్కరలేదన్నారు. ఇంత మోసం చేసిన మనిషిని ప్రజలు సింగిల్ డిజిట్ రాని పరిస్థితుల్లోకి పరిమితం చేస్తారు.ఆ రోజు వస్తుంది. కచ్చితంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండమైన మెజార్టీతో అధికారంలోకి వస్తుంది. ప్రతి కార్యకర్తకు.. మన ప్రభుత్వంలో మీ జగన్ 2.0లో తోడుగా ఉంటాడు అని హామీ ఇస్తున్నాను. ఈ రోజు కార్యకర్త ఎంతలా ఇబ్బంది పడుతున్నాడో చూస్తున్నానని వైఎస్ జగన్ అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో అవినీతి విరుచుకుపడిందని, ప్రజలపై భారం పెడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థల్ని దెబ్బతీశారని జగన్ విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వంలో 4 లక్షల పింఛన్లు తీయించారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా దిగజార్చారని జగన్ విమర్శించారు. జగన్ హయాంలో డైరెక్ట్ బెనిఫిట్ ద్వారా నేరుగా ఖాతాల్లోకి డబ్బులు వెళ్లేవని గుర్తుచేశారు. వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేసిన జగన్, 'జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానఅని స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే. ప్రజలు మోసాన్ని గుర్తించి ఆయనను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేస్తారని జగన్ హెచ్చరించారు.

# ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులరిస్టులు మాట్లాడరేం

## రాహుల్ విదేశాలకు వెళ్లినప్పుడల్లా ఏదో అలజడి
## మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శలు

సిద్దిపేట,ఏప్రిల్24(సాక్ష్యం): జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. ఈ సందర్భంగా అమరులకు సంతాపం తెలిపారు. పహల్‌గామ్‌లో తీవ్ర వాదుల చర్య దుర్మార్గమైనదని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అన్యపుణ్యం తెలవని 27మంది పర్యాటకులను ఉగ్రవాదులు దుర్మార్గంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా దేశంలో అలజడులు జరుగుతున్నాయని ఆరోపించారు. జమ్మూ కశ్మీర్‌లో తెలంగాణకి చెందిన 150మంది పర్యాటకులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదని.. వారికి దేశం పట్ల ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. తమిళనాడు సిఎం స్టాలిన్, కమలహాసన్, ప్రకాశ్‌రాజ్ ఎందుకు జమ్మూ కశ్మీర్ ఘటనపై నోరు మెదపడం లేదని.. ఈ దేశంపై మీకు ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. టెర్రరిస్ట్ సంస్థలపై మోదీ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటు-ందని అన్నారు. రాబర్ట్ వాద్రా బీజేపీపై బురదజల్లటం మానుకోవాలని.. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ నిర్ణయాల వల్ల హైదరాబాద్‌లో అభివృద్ధి




జరగలేదని విమర్శించారు. ఒవైసీ పేద ముస్లింల కోసం ఆలోచించడం లేదని చెప్పారు. డెవలప్‌మెంట్‌కి ముస్లింలను దూరంగా ఉంచేది ఏంఐఎం పార్టీ అని విమర్శించారు. గత రెండు రోజులుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో జరుగుతున్న సంఘటనలు బాధాకరమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఒక వర్గానికి చెందిన కొంతమంది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మదర్సాల గురించి రేవంత్ ప్రభుత్వం ఆలోచించాలని చెప్పారు. తెలంగాణను ఇస్లామిక్ అడ్డాగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హిందూ ధర్మం పరమత సహనాన్ని పాటించమని చెబుతోందని అన్నారు. హిందూ దేవాలయాల మీద దాడులు చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో ప్రస్తుతం లేరని అన్నారు. మతం పేరిట జరిగిన దాడులను హిందువులు ఖండించాలని.. ఆలోచించాలని చెప్పారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మదర్సాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

## ములుగు కర్గగుట్టల్లో ఎన్‌కౌంటర్

### ఐదుగురు మావోయిస్టుల మృతి

ములుగు,ఏప్రిల్24(సాక్ష్యం): ములుగు జిల్లాలోని తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భీమారంపాడు సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన భీకర పోరు ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాతో పాటు దాదాపు 2500 మంది మావోయిస్టులు భీమారంపాడు సమీపంలోని కర్రగుట్టలో ఉన్నట్లు నిఘావర్గాలకు ఇటీవల సమాచారం అందింది. దీంతో కర్రగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు రెండు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. అటవీ ప్రాంతం మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయడంతో పాటు హెలికాప్టర్లతోనూ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే తారసపడ్డ మావోయిస్టులపై కాల్పులు జరిపి ఐదుగుర్ని హతమార్చారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ నేపథ్యంలో భీమారంపాడు గ్రామస్తులు ఎవరూ కూడా బయటకు రావద్దని భద్రతా బలగాలు హెచ్చరికలు జారీ చేశాయి. కాగా, ఈ ఆపరేషన్ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎన్డీఏ కూటమిలో చేరేందుకు కేటీఆర్ తహతహ

### జనతా గ్యారేజీలో హీరో కొడుకే విలన్
### అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,ఏప్రిల్24(సాక్ష్యం): ఎన్డీఏ కూటమికి దగ్గరయ్యేందుకు కేటీఆర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకి మాజీమంత్రి కేటీఆర్ వల వేస్తున్నారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేటీఆర్ చంద్రబాబు గురించి పాజిటివ్‌గా మాట్లాడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం గాంధీభవన్‌లో అద్దంకి దయాకర్ మీడియాతో మాట్లాడారు. కనీసం కేసీఆర్ కుటు-ంబం నుంచి కాకుండా వేరే వెలమనైనా బీఆర్ఎస్ అధ్యక్షుడిని చేయగలరా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేటీఆర్‌కి దమ్ముంటే పార్టీ అధ్యక్ష పదవి తీసుకొని బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సవాల్ విసిరారు. అధ్యక్ష పదవి చేపట్టిన రెండు సంవత్సరాలకే కాంగ్రెస్ పార్టీని రేవంత్‌రెడ్డి అధికారంలోకి తెచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీ-ఆర్ వర్కింగ్ ప్రెసిడెంటో, నాన్ వర్కింగ్ ప్రెసిడెంటో ఆయనకే తెలియాలని ఎద్దేవా చేశారు. 25 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకా.. టీ-ఆర్ఎస్ పార్టీకా అని నిలదీశారు. తెలంగాణలో టీ-ఆర్ఎస్ పార్టీ లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టి రెండేళ్లు అయిందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చెప్పారు. జనతా గ్యారేజ్ సినిమాలో ఓనర్ కొడుకు విలన్ అయ్యారని.. బీఆర్ఎస్ పార్టీ జనతా గ్యారేజ్ అయితే పార్టీ ఓనర్ కొడుకు కేటీఆర్ విలనా అని సెటైర్లు గుప్పించారు. కమలం పువ్వు కాడికి గులాబీ పువ్వును అంటగడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు తాము వేర్వేరు కాదని కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటు-న్నారని ప్రశ్నించారు. చంద్రబాబుకి తమకు సారూప్యత ఉందని కేటీ-ఆర్ చెప్పడం లేదా అని నిలదీశారు. హెచ్‌సీయూ భూముల విషయంలో బీఆర్ఎస్ హ్యాండిల్స్ నుంచి ఫొటోలు ఎందుకు డిలీట్ చేస్తున్నారో చెప్పాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు

హైదరాబాద్,ఏప్రిల్24(సాక్ష్యం): హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు కలకలం రేపుతున్నాయి. ఏకకాలంలో ఏకంగా 13 మంది హవాలా ఆపరేటర్లపై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, గతంలోనూ దేశవ్యాప్తంగా హవాలా వ్యాపారులపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఢిల్లీ, జైపూర్, బెంగాల్, కోల్‌కతాలోనూ దాడులు చేశారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచింది

## ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24, సాక్ష్యం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు గురువారం డోర్నకల్ మండల కేంద్రం, గోళ్ళచర్ల విజయ గార్డెన్ లో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ , మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం రైతు భరోసా, రుణ మాఫీ, భూ భారతీ చట్టం, మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు స్వయం ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం, అమలు, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు, సన్న బియ్యం పథకం, బోనస్ పథకం, దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్‌హో చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.హోప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని



అన్నారు. గ్రామాలలో సర్వే చేసి, హద్దులు, నక్ష సిద్ధం చేయాలని సూచించారు, రైతులు, ప్రజలు చెరువు పూడిక తీతలు, చేపట్టి చెరువుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవలన్నారు, గ్రామాలలో మొక్కలు నాటాలన్నారు, రైతులు ఆధునిక పంటల పై మొగ్గు చూపాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలు చేర్చాలని సూచించారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌లిమాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు, అందుతాయని, ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది. గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు, ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు, క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటుకల్పించింది. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, మాట్లాడుతూ నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు, ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపిడిఓ శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ధరణితో రైతులకు తీవ్రనష్టం

## భూభారతితో పారదర్శక విధానం
## దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం
## అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం

సిద్దిపేట,ఏప్రిల్24(సాక్ష్యం): గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్



తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు.
కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదంని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు.
భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాల కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

## కాశ్మీర్ ఘటనపై కాంగ్రెస్ తీరు బాధాకరం

### భద్రతా వైఫల్యం పేరుతో రాజకీయ పాకులాట
### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బీజేపీ లక్ష్మణ్

హైదరాబాద్,ఏప్రిల్24(సాక్ష్యం): ఉగ్రదాడిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ భద్రతా వ్యవస్థ వైఫల్యాన్ని చూపించేందుకు ప్రయత్నిస్తూ రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాజాగా జరిగిన కాంగ్రెస్ నేతలు సమావేశంలో దాడి ఘటనను పొలిటికల్ ఈవెంట్‌లా మార్చే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. భద్రతా సమస్యపై అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు కాంగ్రెస్ పూనుకుంటోందని విమర్శించారు. కాగా, కాంగ్రెస్ పార్టీకి పాకిస్తాన్ పట్ల ఉన్న ప్రేమ కొత్తది కాదని, ఇప్పటికే మన రాష్ట్రానికి చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు పాకిస్తాన్‌ను ప్రేమిస్తున్నారని అన్నారు. అలాంటి నేతలకు భారత భద్రతపై మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ నేతలు హిందువులపై దాడులను నెపంగా చూపించి 'సాఫ్రాన్ టెర్రరిజం' అంటూ మాట్లాడినవాళ్లే.. ఇప్పుడేమిటో 'ఇస్లామిక్ టెర్రరిజం', 'జిహాదీ టెర్రరిజం' అనే పదాలను ఉపయోగించేందుకు కూడా భయపడుతున్నారని విమర్శించారు. రాబర్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలు ఉగ్రవాదాన్ని సమర్థించేలా ఉన్నాయని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ అతని వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కావాల్సినప్పుడు మాట్లాడే బీఆర్ఎస్ పార్టీ ఈ విషయంలో మాత్రం నోరు మెదపకపోవడమేమిటని ఆయన అన్నారు. మజ్లిస్ పార్టీకి మద్దతు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తుందా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ లో చురుగ్గా ఉండే కేటీఆర్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్‌కు సహకరించారని అన్నారు. చివరగా కాంగ్రెస్ చౌకబారు రాజకీయాలు మానుకోవాలని, దేశ భద్రత వంటి సున్నిత అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు.

## బాలుడి కిడ్నాప్..గంటలోనే ఛేదించిన పోలీసులు

హైదరాబాద్,ఏప్రిల్24(సాక్ష్యం): పాతబస్తీ చంద్రాయణగుట్ట ప్రాంతంలో ఓ చిన్నారి కిడ్నాప్ కలకలం రేపింది. అయితే, ఈ సంఘటనలో పోలీసులు వేగంగా స్పందించడంతో గంటలోనే బాలుడిని రక్షించి, కిడ్నాపర్లను పట్టు-కోవడం విశేషం. ఇందుకు సంబంధించిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఒక బాలుడిని అతని బాబాయి సాదిక్ దగ్గరకు తీసుకెళ్లారు. సాదిక్ బాలుడిని ఓ వైన్ షాప్ కు తీసుకెళ్లాడు. అక్కడ మద్యం సేవించిన సాదిక్ స్పృహ కోల్పోయి రోడ్డు పక్కనే పడిపోయాడు. ఈ సమయంలో బాలుడు ఒంటరిగా ఉన్నదాన్ని గమనించిన ఒక కిడ్నాప్ ముఠా పిల్లాడిని ఎత్తుకెళ్లింది. బాలుడు కనిపించకపోవడంతో వెంటనే ఆ బాలుడి బాబాయి, తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి సీసీకెమెరా ఫుటేజ్ ద్వారా విచారణ ప్రారంభించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు త్వరిత చర్యలు తీసుకుని గంటలోనే బాలుడిని కిడ్నాప్ చేసిన ముఠాను పట్టుకున్నారు. ఈ ఘటనలో పోలీసులు చూపిన స్పందనకు ప్రజల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నారుల భద్రతపై పెద్దల బాధ్యత ఎంత ముఖ్యమో ఈ సంఘటన మరొకసారి గుర్తు చేసింది.

# స్కూటీలు..తులం బంగారం ఏమాయె

వరంగల్,ఏప్రిల్24(సాక్ష్యం): వరంగల్ గడ్డ అంటే ఉద్యమాల గడ్డని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని.. వరంగల్ లో సభ పడితే విదేశాల్లో ఉన్న



వాళ్ళు కూడా వచ్చి మద్దతు తెలిపారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తు చేసారు. వరంగల్ జిల్లాలో ఆమె పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆమె ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ఆమె ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆపై మీడియాతో ముచ్చటించారు. తెలంగాణ ఉనికిని కోల్పోతున్న సమయంలో కేసీఆర్ పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంతో అందరినీ ఒక్క తాటికి పైకి తెచ్చి తెలంగాణ ను ఉనికి కాపాడాడన్నారు. 2001లో కేసీఆర్ పెట్టిన తెలంగాణ పార్టీ టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు. ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల్ని మోసం చేసిందని.. స్కూటీలు ఇస్తామని విద్యార్థులు మోసం చేసారని అన్నారు. అలాగే బంగారం ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేసారని తెలిపారు. ఇలా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే మహిళలు సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. తెలంగాణ తలపై కాళేశ్వరం నిర్మించి రైతన్నకు మరోసారి ఇచ్చిన కేసీఆర్ కు మద్దతుగా రైతన్నలు పెద్ద ఎత్తున సభలో పాల్గొనలన్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీలో 12 మంది చనిపోతే ఒత్తిడి మేరకు మాత్రమే తెలంగాణ ఇచ్చిందని, ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసం చేస్తుంది కుట్రలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆ కుట్రలన్నిటిని పటాపంచలు చేయాలంటే ఈ సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు. కేసిఆర్ మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించే లాగా రిజర్వేషన్ తీసుకువచ్చిన ఘనత ఉందని, ఎల్కతుర్తి సభలో ప్రత్యేక మహిళా గ్యాలరీలను ఏర్పాటు- చేస్తున్నమని, సభకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అవ్విడా తెలిపారు. కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్.. ప్రజలకు నీ మోసం ఏంటో తెలిసిపోయిందని, 16 నెలల్లోనే మీరు ఏమి చేయలేరని తెలంగాణ ప్రజలకు తేలిపోయిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకుల్లారా అవాకలు చెవాకులు పేలుస్తున్నారు. మా సభలో పల్లీలు, బఠానీలు అమ్ముకునే అంత మంది కూడా మీరు ఉండరు. అవాకులు, చివాకులు పేలిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. రూపాంతరం చెందడం అనేది సర్వసాధారణం.. టీ-ఆర్ఎస్ బీఆర్ఎస్ గా రూపాంతరం మాత్రమే చెందింది.. పార్టీ మారలేదని ఆవిడ మాట్లాడారు.

# వాళ్ల ప్రేమాభిమానాలు నిజమైనవేనా..?



నమ్మకమే అనుబంధాల్ని శాశ్వతం చేస్తుందంటారు. అయితే ఈ నమ్మకంతోనే ఎదుటివారిని మోసం చేస్తుంటారు కొందరు. స్నేహితుల్లోనే కాదు.. బంధువులు, అత్యంత సన్నిహితుల్లోనూ ఇలాంటి వారుంటారు. మన ముందు ప్రేమగా ఉంటూనే.. వెనకాల మన పతనాన్ని కోరుకుంటారు. మనం సంతోషంగా ఉండడం చూడలేక.. పరోక్షంగా ఆ ఆనందాన్ని హరించాలని చూస్తుంటారు. ఇలాంటి వారితో ఎప్పటికైనా ప్రమాదమే అంటున్నారు నిపుణులు. మంచి వారిగా నటిస్తూనే.. మనసును గాయం చేసే అలాంటి మోసపూరితమైన అనుబంధాల్ని ఎలా గుర్తించాలి? వారితో ఎలా మెలగాలి? తెలుసుకోవాలంటే ఇది చదివేయండి!

### మీతో ఇలా ప్రవర్తిస్తున్నారా?

వ్యక్తుల ప్రవర్తన/నడవడికను బట్టి వారు మీపై చూపే ప్రేమ, అభిమానం అసలైనవా? నకిలీవా? అనేది గుర్తించచ్చంటున్నారు నిపుణులు.ముందొకలా, వెనకాల మరోలా ప్రవర్తించే వాళ్ల ఆలోచనలు, స్వభావం, చేతలు స్థిరంగా ఉండవు.. పరిస్థితుల్ని బట్టి వాటిని తమకు అనువుగా మార్చుకుంటుంటారు. ఈ క్రమంలో ఎదుటివారు బాధపడతారేమోనన్న ఆలోచన, కనీస జ్ఞానం కూడా వారికి ఉండదు.ఇలాంటి వారు తమ బంధువుల్లో డబ్బు/పలుకుబడి ఉన్న వాళ్లతో అణిగిమణిగి ఉన్నట్లు.. వాళ్ల నిర్ణయాలే సరైనవన్నట్లు ప్రవర్తిస్తుంటారు. అదే ఇతర బంధువుల దగ్గరికి వచ్చేసరికి ఇందుకు భిన్నంగా ప్రవర్తిస్తుంటారు.. తమ ఆలోచనలే సరైనవన్నట్లు గొప్పలు చెప్పుకుంటుంటారు. నకిలీ వ్యక్తుల నవ్వు కూడా నకిలీగానే ఉంటుంది. మీకు మంచి జరిగినా.. మీ పిల్లలకు ఉన్నతోద్యోగాలొచ్చినా.. వాళ్లు ఓర్చుకోలేరు. మీ ముందు నకిలీ సంతోషాన్ని వ్యక్తపరిచినా.. వెనకాల ఈర్ష్య పడుతుంటారు. ఈ క్రమంలో మీపై లేనిపోనివి కల్పించి మీ బంధువులందరికీ మీ గురించి నెగెటివ్‌గా ప్రచారం చేయడానికీ వెనకాడరు. ఎప్పుడూ ఎదుటివారిలో ఏ లోపాలు/తప్పులు కనిపిస్తాయా? వాటి గురించి బంధువులందరికీ చెబుదామా? అన్న ఆలోచనల్లోనే నిమగ్నమవుతుంటారు. ఈ క్రమంలో చిన్న క్లూ దొరికినా.. వాటిని పెద్దవి చేయడానికి ఆరా తీస్తుంటారు. ఇలా అనవసరమైన విషయాల్ని భూతద్దంలో పెట్టి చూస్తూ నలుగురిలో మిమ్మల్ని నవ్వులపాలు చేయాలనుకుంటారు.. అది కూడా వారిపై సందేహం రాకుండానే..!మీపై నకిలీ ప్రేమను, అభిమానాన్ని చూపే బంధువుల కంటికి మీరు ఎంత అందంగా కనిపించినా.. దాన్ని వాళ్లు అంగీకరించరు. ఈ క్రమంలో మీ చర్మ ఛాయ, శరీరాకృతి.. గురించి ద్వంద్వార్థాలు తీస్తూ.. విమర్శిస్తుంటారు.ప్రతి విషయంలోనూ గొప్పలు చెప్పుకొనే తత్వాన్ని ఇలాంటి వ్యక్తులు/బంధువుల్లో గమనించచ్చు. ఎదుటివారి భావాలు ఎలా ఉన్నా తమ మాటలు, చేతలతో వాటిని తక్కువ చేసి చూస్తుంటారు. ఇలా ఒక రకమైన అభద్రతా భావాన్ని వారిలో గుర్తించచ్చు.కష్టాల్లో ఉన్నప్పుడు తమ సహాయం అడుగుతారేమోనని దూరంగా ఉంటారు.. అదే వాళ్లకు కష్టాలు/సమస్యలొస్తే ఎదుటివారి సహాయం అడగడానికి వెనకాడరు. అంతేకానీ.. వాళ్లకు అప్పుడు సహాయం చేయలేకపోయామే, ఇప్పుడు వాళ్ల సహాయం కోరితే ఏమనుకుంటారోనన్న కనీస ఆలోచన కూడా వారికి ఉండదు. ఎంతమంది బంధువుల మధ్య ఉన్నా.. ఎవరి గురించి చర్చ జరుగుతున్నా.. ప్రతిసారీ తమ గురించే, తమ జీవితంలో జరిగిన విషయాల గురించే చర్చించడానికి ఆసక్తి చూపుతుంటారు. ఇలా అందరూ తమ గురించే మాట్లాడుకోవాలన్న ఆతృత వారిలో కనిపిస్తుంటుంది. తమ పొరపాటును అంగీకరించే స్థితిలో వారుండరు. మంచి చెప్పినా వారి తలకెక్కదు. తమ నిర్ణయమే సరైందన్నట్లుగా ఒక రకమైన ఆధిపత్య ధోరణిని వారిలో చూడచ్చు.

### దూరం పెట్టాల్సిందే!

అయితే ఇలా పైకి మంచిగా ఉంటూనే.. వెనకాల గోతులు తవ్వే నకిలీ వ్యక్తులు/బంధువులతో జాగ్రత్తగా మెలగాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు.ఇలాంటి వారి ప్రవర్తన గురించి ఆలోచిస్తూ మనసు పాడు చేసుకుంటుంటారు కొందరు. కానీ వాళ్లను పట్టించుకోకుండా, ప్రతి విషయంలో వారిని సాధ్యమైనంత దూరం పెట్టడం మంచిదంటున్నారు నిపుణులు. అప్పుడే వాళ్లకు మీరిచ్చే విలువేంటో అర్థం చేసుకొని మీ జీవితంలో కలగజేసుకోకుండా ఉంటారని చెబుతున్నారు. మీ వ్యక్తిగత, కెరీర్‌కు సంబంధించిన ఎలాంటి విషయాల్లోనూ వారి అభిప్రాయాలు, సలహాలు తీసుకోకూడదు. ఒకవేళ కలగజేసుకొని వాళ్లు తమ అభిప్రాయాన్ని/ఆలోచనల్ని చెప్పినా.. వినీ విననట్లుగా ఊరుకోవడం మంచిది. ఇలాంటి వ్యక్తులు/బంధువులు ఏ విషయంలోనైనా మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి వెనకాడరు. కాబట్టి ఇలా జరగకుండా ఉండాలంటే.. ఎదుటివారి ప్రవర్తన సందేహంగా అనిపించిన వెంటనే వాళ్ల నుంచి పూర్తిగా దూరం జరగడం ఉత్తమం. ఇలాంటి బంధువులు భార్యాభర్తలు, అత్తకోడళ్ల మధ్యా నిప్పు రాజేయాలనుకుంటారు. కాబట్టి వాళ్ల మాటలు నమ్మి మీరు గొడవ పడడం కాకుండా.. ఏవైనా సమస్యలొస్తే ముందు నిజానిజాలేంటో తెలుసుకోండి.. ఆపై కలిసి కూర్చొని మాట్లాడుకుంటే బంధాలు దూరమవవు. సమస్యలూ త్వరగా పరిష్కారమవుతాయి. ఇలాంటి వారితో ఒంటరిగా ఉన్నా.. వాళ్ల విషపూరితమైన ఆలోచనలతో ఎదుటివారి మనసులు మార్చడానికీ వెనకాడరు. కాబట్టి అలాంటి వ్యక్తులతో ఒంటరిగా గడపకపోవడం మంచిది. మీకు సంబంధించిన విషయాల గురించి వారు ప్రతికూలంగా స్పందించినా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. మీకు నమ్మకంగా అనిపించే వ్యక్తుల సలహాలు తీసుకొని మీకు నచ్చినట్లుగా ముందుకెళ్లడం శ్రేయస్కరం! ఇలాంటి వ్యక్తుల్ని దూరం పెట్టడం వల్ల వారు తమకు ఎదురుతిరుగుతారేమో, తమ గురించి నెగెటివ్‌గా ప్రచారం చేస్తారేమోనన్న భయం కొంతమందిలో ఉంటుంది. కానీ మనసులోంచి ఆ భయాన్ని తీసేస్తే ఎక్కడా, ఎవరి ముందూ నెర్వస్‌గా ఫీలవ్వాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు.

# రెండోసారి ప్రేమలో పడితే..!

వ్యక్తిగత కారణాలు, చిన్న చిన్న మనస్పర్థలే ప్రస్తుతం చాలామంది ప్రేమికుల మధ్య చిచ్చుపెడుతున్నాయి. వారి అనుబంధాన్ని బ్రేకప్ దాకా లాగుతున్నాయి. దీంతో 'వన్‌సైడ్ లవ్' శాశ్వతం కాదు కాబట్టి.. ఇష్టం లేకపోయినా కొంతమంది తమ భాగస్వామితో విడిపోతుంటారు.వ్యక్తిగత కారణాలు, చిన్న చిన్న మనస్పర్థలే ప్రస్తుతం చాలామంది ప్రేమికుల మధ్య చిచ్చుపెడుతున్నాయి. వారి అనుబంధాన్ని బ్రేకప్ దాకా లాగుతున్నాయి. దీంతో 'వన్‌సైడ్ లవ్' శాశ్వతం కాదు కాబట్టి.. ఇష్టం లేకపోయినా కొంతమంది తమ భాగస్వామితో విడిపోతుంటారు. ఇలాంటి వారు మరోసారి ప్రేమలో పడడమంటే అది చాలా అరుదనే చెప్పాలి. మొదటి ప్రేమబంధం తమ జీవితంలో మిగిల్చిన చేదు జ్ఞాపకాలే దీనికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. అయితే మరి నిజంగానే రెండోసారి ప్రేమ పలకరిస్తే.. దాన్ని స్వీకరించాలా? వద్దా? అంటే.. ఆ ప్రేమలో నిజాయతీ ఉంటే దాన్ని స్వీకరించడంలో తప్పు లేదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. అయితే ఈ క్రమంలో మొదటిసారి జరిగిన తప్పు మరోసారి పునరావృతం కాకుండా ఉండాలంటే ముఖ్యంగా అమ్మాయిలు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.ఒకసారి ప్రేమలో విఫలమయ్యామంటే ఇక ఆ బంధంపై నమ్మకం పూర్తిగా కోల్పోతాం. దీనికి మొదటి అనుబంధంలో ఎదురైన చేదు జ్ఞాపకాలు, ఇతర అంశాలు కారణాలు కావచ్చు. అయితే బ్రేకప్ అయినంత మాత్రాన మన జీవితం ఇక్కడే ఆగిపోదు. కాబట్టి ఆ బాధ నుంచి క్రమంగా బయటపడుతూ కొత్త జీవితాన్ని ప్రారంభించాలంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. అంతేకాదు.. ఇలా ఓసారి దెబ్బతిన్న వారు మరోసారి ప్రేమంటేనే విసుగెత్తుతుంటారు. అవతలి వారు తమని నిజాయతీగా ప్రేమిస్తున్నప్పటికీ.. ఇది కూడా బ్రేకప్ అవుతుందేమోనని భయపడుతుంటారు. అయితే ఇలాంటి నిజమైన ప్రేమను అంగీకరించడంలో తప్పు లేదని, ఈ క్రమంలో కొన్ని అంశాల్ని దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగితే ఈ ప్రేమబంధాన్ని శాశ్వతం చేసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

### ఆ సంతోషాన్ని ఆస్వాదించండి!

మొదటిసారి విఫలమైన ప్రేమ నుంచి పాఠాలు నేర్చుకొని.. రెండోసారి దాన్ని అంగీకరించే క్రమంలో మనసులో కొన్ని భయాలుండడం సహజమే! అలాగని ఎప్పుడూ వాటినే తలచుకుంటూ కూర్చుంటే ముందుకు సాగలేం! ఈ క్రమంలో కొంతమంది మొదటిసారి ఎదురైన చేదు జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుంటూ.. ఇప్పుడున్న సంతోషాన్ని కోల్పోతుంటారు. కానీ దీనివల్ల మానసిక ఒత్తిడి తప్ప మరే ప్రయోజనం ఉండదు. అందుకే మీ ప్రేమను కోరుతూ మీ వద్దకొచ్చే వ్యక్తి తన మనసులో మీపై ఎంత ప్రేముందో వ్యక్తపరచనివ్వండి. ఈ క్రమంలో మీకు అంతగా సందేహం అనిపిస్తే.. 'అసలు నేను మీకు ఎందుకు నచ్చాను? నన్నే ఎందుకు ప్రేమించాలనుకున్నారు?' అని నిర్మొహమాటంగా అడగచ్చు. అలాగే ఇదే సంభాషణలో భాగంగా వారి అభిరుచులు, ఇష్టాయిష్టాలు వంటివి తెలుసుకోవడంతో పాటు మీ అభిరుచులు, ప్రాధాన్యతల గురించి కూడా వారికి వివరించండి. తద్వారా ఇద్దరికీ ఒకరంటే ఒకరికి ఒక కచ్చితమైన అవగాహన ఏర్పడుతుంది. ప్రేమ బంధాన్ని శాశ్వతం చేసుకోవడానికి ఇది తొలి అడుగు అంటున్నారు నిపుణులు.

### గతాన్ని దాచద్దు!

మీరంటే ఇష్టమంటూ వచ్చిన వ్యక్తి దగ్గర మీ గత అనుబంధం గురించి దాచడం ఎంతమాత్రం కరక్ట్ కాదు. దాని గురించి మూడో వ్యక్తి చెబితే తెలుసుకోవడం కంటే మీరే నేరుగా వారితో చెప్పడం వల్ల మీ ఇద్దరి మధ్య పొరపొచ్చాలు దొర్లకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఈ క్రమంలో వారికి సంబంధించి గతంలో చేదు జ్ఞాపకాలు, బ్రేకప్స్ ఏమైనా ఉన్నాయేమో అని మనసులో సందేహించే కంటే నేరుగా అడిగేయడం మంచిది. తద్వారా వారి నిజాయతీ గురించి మీకు తెలుస్తుంది. ఇలా ఒకరికొకరు చెప్పుకునే క్రమంలో మీ మనసుల్లో ఉన్న బాధ ఇద్దరినీ మరింత దగ్గర చేస్తుంది. అయితే అంతటితో మీ సంభాషణను ఆపకుండా.. భవిష్యత్తు గురించి కూడా మాట్లాడుకుంటే ఓ పనైపోతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ లక్ష్యాలు, మీరు ఎలా ఉండాలనుకుంటున్నారు? వంటివన్నీ వారితో చెప్పచ్చు. అలాగే భవిష్యత్తులో వారేం చేయాలనుకుంటున్నారో కూడా మీకు ఒక అవగాహన వస్తుంది. ఇలా ఇద్దరూ పంచుకున్న అభిప్రాయాల్ని ఒకరికొకరు గౌరవించుకోవాలే తప్ప విమర్శించడం, ఇది నాకు నచ్చలేదనడం.. అస్సలు సరికాదు.

### వారిని కలుస్తున్నారా?

ప్రేమబంధం ఎప్పుడూ ప్రైవసీని కోరుకుంటుంది. ప్రేమికులిద్దరూ ఒకరికి ఒకరుంటే చాలనుకుంటుంది.. ఈ క్రమంలో కుటుంబాన్ని, స్నేహితుల్నీ మర్చిపోతుంటాయి కొన్ని జంటలు. కానీ కొత్తగా, అది కూడా రెండోసారి ప్రేమబంధంలోకి అడుగుపెట్టే జంటలు తమ స్నేహితులతో కాస్త సమయం గడపడం మంచిదని చెబుతున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. ఈ క్రమంలో ఓసారి మీ భాగస్వామిని మీ స్నేహితులకు పరిచయం చేయడం, మరోసారి మీరు వారి ఫ్రెండ్స్‌ని కలవడం.. చేయాలి. తద్వారా మీ భాగస్వామి గురించి మీకు మరిన్ని విషయాలు తెలుస్తాయి. ఇది మీ మధ్య అనుబంధాన్ని మరింత దగ్గర చేయడంతో పాటు మీ ఫ్రెండ్స్ సర్కిల్ కూడా పెరుగుతుంది.

### మిమ్మల్ని మీరు మర్చిపోతున్నారా?

ప్రేమంటే మనల్ని మనమే మర్చిపోయేలా చేస్తుంది. నిరంతరం భాగస్వామి ధ్యాసలో పడిపోయి.. 'ఇలా ఉంటేనే వారికి నచ్చుతుందేమో?, తనకు ఆ రంగంటే ఇష్టం కాబట్టి ఈ రోజు ఆ కలర్ డ్రస్ వేసుకుంటా?' అంటూ తమ ఇష్టాయిష్టాల్ని పూర్తిగా పక్కన పెట్టేస్తుంటారు కొందరు. అయితే ప్రేమ కోసం ఎదుటివారి ఇష్టాయిష్టాల్ని గౌరవించడం వరకు ఓకే కానీ ప్రతి విషయంలో మీ ఇష్టాలను మార్చుకోవాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. అంతేకాదు.. ఎదుటివారికి ఇష్టం అనిపించిన ఇవే ఒక్కోసారి మీకు అసౌకర్యంగా అనిపించచ్చు. కాబట్టి మీకు ఏది నచ్చుతుందో ఆ పనే చేయమంటున్నారు నిపుణులు.. తద్వారా మీపై మీకు మరింత ఇష్టం, ఆత్మవిశ్వాసం ఏర్పడతాయి. ఇలా మీలో ఉన్న ఈ ప్రత్యేకత మీ భాగస్వామికీ నచ్చచ్చు. ఇక ఓసారి ప్రేమలో విఫలమయ్యాక ఇలాంటి సెల్ఫ్ లవ్ మిమ్మల్ని మరింత పాజిటివ్‌గా మార్చుతుంది కూడా!

### ప్రేమకు పీటముడి!

ప్రేమంటే పెళ్లికి ముందే ఉంటుందా? ఆ ప్రేమను పెళ్లితో శాశ్వతం చేసుకున్నాక మునుపటిలాగే ప్రేమించుకోలేరా? అంటే.. అంతకుమించిన ప్రేమను కురిపించుకోవచ్చంటున్నారు నిపుణులు. అందుకే రెండోసారి ప్రేమను అందుకున్నాక, ఆ ప్రేమలోని నిజాయతీని తెలుసుకున్నాక.. ఇక ఆలస్యం చేయకుండా ప్రేమబంధానికి పెళ్లితో పీటముడి వేయమంటున్నారు. ఈ క్రమంలో ముందుగా ఇరు కుటుంబాల్లోని పెద్దల్ని ఒప్పించి ఒక్కటవ్వాలంటున్నారు. ఇలా పెళ్లితో ఇద్దరొక్కటయ్యాక కూడా మీ అనుబంధాన్ని నిత్యనూతనం చేసుకోవాలంటే.. అందుకు అకేషన్స్‌తో పనిలేదు.. మునుపటి లాగే రోజూ ఇద్దరూ కాస్త సమయం గడుపుతూ, ఒకరినొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగితే చాలు.. ఇక మీ అనుబంధాన్ని ఎవ్వరూ విడదీయలేరు. ఈ క్రమంలో ఒకవేళ అప్పుడప్పుడూ చిన్న చిన్న గొడవలు, మనస్పర్థలు వచ్చినా మీ అనుబంధం ముందు అవి నిలవలేవు.



# పెళ్లైన కొత్తలో..!


ఈ కాలపు దంపతుల్లో భాగస్వామి కోసం నేనెందుకు మారాలన్న స్వార్థ పూరిత ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఇందుకు ఇద్దరూ ఉద్యోగాలు చేయడం.. చేతి నిండా సంపాదించడం.. వంటివి కారణాలు కావచ్చు. అయితే ఇద్దరి మధ్య ప్రతి విషయంలోనూ ఈ స్వార్థం పనికి రాదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు.ఈ కాలపు దంపతుల్లో భాగస్వామి కోసం నేనెందుకు మారాలన్న స్వార్థ పూరిత ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఇందుకు ఇద్దరూ ఉద్యోగాలు చేయడం.. చేతి నిండా సంపాదించడం.. వంటివి కారణాలు కావచ్చు. అయితే ఇద్దరి మధ్య ప్రతి విషయంలోనూ ఈ స్వార్థం పనికి రాదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. ఇది అర్థం చేసుకోలేక చాలామంది దంపతులు తమ వైవాహిక జీవితంలో తొలి ఏడాదే కొన్ని చేదు అనుభవాలు చవిచూడాల్సి వస్తోందంటున్నారు. ఇలా జరగకూడదంటే ఇద్దరూ కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలని సూచిస్తున్నారు.

### మార్చుకుంటే తప్పేంటి?!

పెళ్లయ్యాక అమ్మాయిలు మాత్రమే తమ ఇంటి పేరు మార్చుకోవడం పాత ట్రెండ్. భార్యాభర్తలిద్దరూ ఒకరి పేరు వెనకాల మరొకరి పేరు జోడించుకోవడం ఇప్పుడు కామనైపోయింది. నిజానికి ఇది దాంపత్య బంధంలోని సమానత్వాన్ని చాటుతుంది. అయితే అందరూ ఇలా ఉండచ్చు.. ఉండకపోవచ్చు..! కొంతమంది 'ఇది నా జీవితం.. నాకు నచ్చినట్లుగా ఉంటా.. పెళ్లైతే పేరు మార్చుకోవాల్సిన అవసరమేముంది..!' అనుకోవచ్చు. అయితే ఇది కొన్నిసార్లు ఇద్దరి మధ్య తగాదాలకు దారితీయచ్చు. కాబట్టి ఇంత చిన్న విషయాన్ని పెద్దది చేయకుండా.. ఎవరో ఒకరు సర్దుకుపోవడం లేదంటే ఏ సమస్యా లేకుండా ఒకరి పేరు మరొకరు జోడించుకోవడం.. మంచిది.

### భరోసా కల్పించాలి!

పెళ్లైన తొలి ఏడాది చాలామంది దంపతులకు కష్టంగా అనిపించే మరో అంశం.. ఆర్థిక విషయాలు! ఎందుకంటే అప్పటిదాకా తమ సంపాదనతో స్వేచ్ఛగా గడిపిన వారు.. ఇప్పుడు కుటుంబం కోసం ఖర్చు పెట్టాల్సి రావచ్చు.. మరికొంతమందికి భవిష్యత్తు కోసం చేసే పొదుపు-మదుపుల గురించి సరైన అవగాహన ఉండకపోవచ్చు.. ఇంకొంతమంది తక్కువ సంపాదనతో ఖర్చులన్నీ నెట్టుకురావాల్సిన పరిస్థితులు తలెత్తచ్చు.. ఇలా కారణమేదైనా ఆర్థిక విషయాల్లో ఇద్దరికీ పొసగక.. పలు భేదాభిప్రాయాలు వచ్చే అవకాశాలు ఎక్కువ. ఇలాంటప్పుడు ఇద్దరూ గొడవపడడం మాని.. భవిష్యత్తు కోసం భరోసా ఇచ్చిపుచ్చుకోవాలి. ఇద్దరూ తమ లక్ష్యాలు, ఆలోచనలు చర్చించుకొని.. చక్కటి ప్రణాళిక వేసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.. సంసారమూ సాఫీగా సాగుతుంది.



### మొహమాటాలొద్దు!

పెళ్లంటే రెండు కుటుంబాల కలయిక. కాబట్టి ఇకపై మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా కుటుంబాలను సైతం ప్రభావితం చేయచ్చు. అయితే పెళ్లైన కొత్తలో చాలా జంటలు మొహమాటానికి పోయి.. ఇరు కుటుంబాలను సంతృప్తిపరిచే క్రమంలో కాస్త ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఇది వారి దాంపత్య జీవితం పైనా ప్రభావం చూపచ్చు. కాబట్టి మీరు తీసుకునే ప్రతి నిర్ణయం మీ ఇద్దరికీ నచ్చినట్లుగా, పెద్దవాళ్లను నొప్పించకుండా ఉండేలా చూసుకుంటే సరిపోతుంది. తద్వారా మీరూ సంతోషంగా ఉండచ్చు.. అనుబంధాన్నీ దృఢం చేసుకోవచ్చు.

### మితిమీరకుండా..!

వైవాహిక బంధం శాశ్వతం కావాలంటే దంపతులిద్దరూ సర్దుకుపోవడం ఎంతో ముఖ్యం. అలాగని ప్రతి విషయంలోనూ సర్దుకుపోయినా.. ఒకరంటే మరొకరికి లోకువై.. క్రమంగా గొడవలకు దారితీయచ్చు. అలాగే కొత్తగా పెళ్లైన మోజులో ఎక్కువ సమయం భాగస్వామితో గడపడం మంచిదే అయినా..

కొన్నాళ్లకు ఇది బోర్ కొట్టచ్చు. కాబట్టి ఈ రెండు విషయాలు మితిమీరకుండా చూసుకోవాలి. దీన్ని బ్రేక్ చేయాలంటే ఎవరికి వారు కొంత వ్యక్తిగత సమయాన్ని కేటాయించుకోవాలి. ఈ క్రమంలో మీ స్నేహితుల్ని కలవడం, మీకు నచ్చిన పనులు చేయడం, అభిరుచులకు పదును పెట్టడం.. వంటివి చేస్తే జీవితంలో బోర్ అనే ఫీలింగే రాదు.. ఈ సంతృప్తి దాంపత్య బంధం పైనా సానుకూల ప్రభావం చూపుతుంది.



# అది అపోహే

చాలామంది తల్లులకి పిల్లల్ని చైల్డ్‌కేర్‌లో వదిలేసి ఉద్యోగానికి వెళ్లాలంటే గిల్టీగా అనిపిస్తుంటుంది. పిల్లలు సరిగా ఎదగరేమో, నేనే దగ్గరుండి చూసుకోవాలేమో అని అపోహ పడుతుంటారు. దాంతో మూడు నాలుగేళ్లు వచ్చేవరకూ వాళ్లే చూసుకుంటూ ఉంటారు. అయితే, తోహోకు యూనివర్సిటీ తాజా అధ్యయనం ప్రకారం... మూడేళ్లలోపు పిల్లల్ని కిండర్‌గార్డెన్‌లో ఉంచడం వల్ల వాళ్లలో కమ్యూనికేషన్, వ్యక్తిగత, సామాజిక, ఫైన్ మోటార్ స్కిల్స్ వంటివి పెరిగాయట. ఇంట్లో ఉన్న పిల్లలతో పోలిస్తే, చైల్డ్‌కేర్‌లోని పిల్లలకి కమ్యూనికేషన్, వ్యక్తిగత- సామాజిక నైపుణ్యాలు అధికంగా ఉన్నాయట. వాళ్లమీద వాళ్లకు నియంత్రణ, కోఆర్డినేట్ చేసుకునే తత్వం ఎక్కువట. కాబట్టి, తల్లులు ఎలాంటి ఆందోళన, అపరాధభావం లేకుండా కెరియర్‌ను నిర్మించుకోవచ్చు.

# వీటితో వయసు కనిపించదట..!



**కొంతమందికి చిన్నతనంలోనే ముఖంపై ముడతలు, గీతలు వస్తుంటాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. మరి ఈ సమస్యను నివారించుకోవాలంటే పోషకాహారం తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు.కొంతమందికి చిన్నతనంలోనే ముఖంపై ముడతలు, గీతలు వస్తుంటాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. మరి ఈ సమస్యను నివారించుకోవాలంటే పోషకాహారం తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు.**

**బ్లూబెర్రీ**



చర్మ సౌందర్యానికి ఉపయోగపడే పాలీఫినోల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, విటమిన్లు.. మొదలైనవి బ్లూబెర్రీ పండ్లలో అధికంగా లభిస్తాయి. ఇవి ఫ్రీరాడికల్స్ ముప్పు నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. అలాగే కొత్త చర్మకణాలను ఉత్పత్తి చేయడంలోనూ ఇవి సహాయపడతాయి. కాబట్టి వీటిని రోజూ తీసుకోవడం వల్ల నవయవ్వనంగా మెరిసిపోవచ్చంటున్నారు నిపుణులు.

**టొమాటో**



టొమాటోలో ఉండే లైకోపీన్ సూర్యుడి నుంచి వెలువడే అతి నీలలోహిత కిరణాల నుంచి చర్మానికి రక్షణ కల్పిస్తుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రక్తప్రసరణ మెరుగై చర్మానికి మెరుపు వస్తుంది.

**తేనె**



తేనెలో ఉండే ఔషధ గుణాలు చర్మాన్ని నవయవ్వనంగా ఉంచడంలో సహాయ పడతాయి. అందుకే తేనెను ఆహారంలో భాగం చేసుకోవడంతో పాటు, పలు ఫేస్‌ప్యాక్స్‌లోనూ వాడచ్చు.

**పెరుగు**



చర్మానికి ఉపయోగపడే బ్యాక్టీరియా పెరుగులో ఉంటుంది. దీనివల్ల చర్మం లోలోపలి నుంచి మెరిసిపోతుంది. చర్మంపై వచ్చే అలర్జీ, దద్దుర్లను తగ్గించడంలోనూ పెరుగులో ఉండే ప్రొబయోటిక్స్ తోడ్పడతాయి.

**ఓట్స్**



మొక్కల నుంచి ఉత్పత్తయ్యే ఓట్స్, గోధుమ, బార్లీ.. వంటి వాటినీ మనం రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల చర్మంపై ముడతలు, గీతలు.. వంటివి ఏర్పడకుండా, తద్వారా వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు నిపుణులు.

గ్రీన్ టీ

మన శరీరంలో ఎప్పటికప్పుడు కొత్త చర్మ కణాలు ఉత్పత్తయితే చర్మం తాజాగా, నవయవ్వనంగా కనిపిస్తుంది. ఇందుకోసం యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభించే గ్రీన్ టీని ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది.

**నీటి శాతం తగ్గకుండా!**



చర్మం నవ యవ్వనంగా కనిపించాలంటే మన శరీరంలో నీటిశాతం తగినంత ఉండాలి. కాబట్టి నీళ్లు ఎక్కువగా తాగడంతో పాటు నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలి. వీటితో పాటు యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే పండ్లు, కాయగూరల్నీ ఎక్కువ మొత్తంలో తినడం అలవాటు చేసుకుంటే వృద్ధాప్య ఛాయలు రాకుండా నివారించుకోవచ్చు.





# ఇలా దువ్వుకుంటే జుట్టు రాలదట..!

**జుట్టును అదే పనిగా దువ్వుకుంటే ఎక్కువగా రాలిపోతుందనుకుంటాం.. అందుకే ఏదో అలా పైపైన దువ్వుకొని జడ వేసేసుకుంటాం. అయితే ఇలా చేయడం వల్ల కూడా చిక్కులు కట్టి జుట్టు రాలిపోతుంటుంది. అందుకే హడావిడిగా కాకుండా.. కుదుళ్ల నుంచి చివర్ల దాకా నెమ్మదిగా జుట్టును దువ్వుకోవాలంటున్నారు నిపుణులు. ఫలితంగా కుదుళ్లకు రక్తప్రసరణ మెరుగై ఒత్తుగా పెరుగుతుందని చెబుతున్నారు.జుట్టును అదే పనిగా దువ్వుకుంటే ఎక్కువగా రాలిపోతుందనుకుంటాం.. అందుకే ఏదో అలా పైపైన దువ్వుకొని జడ వేసేసుకుంటాం. అయితే ఇలా చేయడం వల్ల కూడా చిక్కులు కట్టి జుట్టు రాలిపోతుంటుంది. అందుకే హడావిడిగా కాకుండా.. కుదుళ్ల నుంచి చివర్ల దాకా నెమ్మదిగా జుట్టును దువ్వుకోవాలంటున్నారు నిపుణులు. ఫలితంగా కుదుళ్లకు రక్తప్రసరణ మెరుగై ఒత్తుగా పెరుగుతుందని చెబుతున్నారు.**

**నెమ్మదిగానే ఎందుకు?**

సాధారణంగా మనం రోజూ జుట్టు దువ్వుకునే క్రమంలో సుమారు 50 నుంచి 100 వెంట్రుకల దాకా రాలిపోతాయంటున్నారు నిపుణులు. అయితే హడావిడిగా దువ్వడం వల్లే ఇలా జరుగుతుందని, అదే కాస్త సమయం వెచ్చించి నెమ్మదిగా దువ్వుకోవడం వల్ల జుట్టు రాలే సమస్య క్రమంగా తగ్గుతుందని చెబుతున్నారు.

కుదుళ్లలో సహజసిద్ధమైన నూనెల్ని విడుదల చేసే సెబేషియస్ గ్రంథులుంటాయి. దువ్వే క్రమంలో అవి ప్రేరేపితమై అవసరమైన మొత్తంలో నూనెల్ని విడుదల చేస్తాయి. ఫలితంగా కుదుళ్లు, జుట్టు తేమను కోల్పోకుండా ఉంటాయి. ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది.. అలాగే కేశాల్ని పట్టుకుచ్చులా మెరిపిస్తుంది.

దువ్వుకునే క్రమంలో కుదుళ్లకు చక్కటి మసాజ్ అందుతుంది. తద్వారా అక్కడ రక్తప్రసరణ మెరుగై.. జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది.

జుట్టులో దుమ్ము-ధూళి చేరి.. సరిగ్గా దువ్వకపోతే చిక్కులు కట్టినట్లుగా తయారవుతుంది. జుట్టు రాలడానికి ఇదీ ఓ కారణమే! కాబట్టి ఇలాంటప్పుడు చిక్కులు తొలగిస్తూ జుట్టును దువ్వుకోవడం వల్ల జుట్టు రాలకుండా ఉండడంతో పాటు వెంట్రుకలు-కుదుళ్లలో చిక్కుకున్న దుమ్ము-ధూళి కూడా తొలగిపోతాయి.

**ఎన్నిసార్లు దువ్వుకోవాలి?**

జుట్టు దువ్వుకోవడం మంచిదన్నాం కదా అని ఎలా పడితే అలా.. ఎంతసేపు పడితే అంతసేపు దువ్వుకోవడం కూడా మంచిది కాదంటున్నారు నిపుణులు. అందుకే రోజుకు రెండుసార్లు దువ్వుకోవడం మంచిదంటున్నారు. అది కూడా దువ్వెన కుదుళ్లకు తాకేలా, వెంట్రుకల్లో చిక్కులు తొలగించుకుంటూ పైనుంచి కింది వరకు నెమ్మదిగా దువ్వుకోవాలి. ఇక ఈ క్రమంలో చెక్కతో చేసిన ప్యాడిల్ బ్రష్/దువ్వెన ఉపయోగిస్తే వెంట్రుకలు, కుదుళ్లు డ్యామేజ్ కాకుండా ఉంటాయంటున్నారు నిపుణులు.

తడి జుట్టు ఇలా!

తడిగా ఉన్న జుట్టును ఆరాక దువ్వుకుందాంలే అని వదిలేస్తుంటారు చాలామంది. తద్వారా వెంట్రుకలు చిక్కులు కట్టే అవకాశం ఉంటుంది. అందుకే తడిగా ఉన్న జుట్టును ఇలా దువ్వుకోవాలి.

తలస్నానం చేశాక కండిషనర్ రాసుకోవాలి. ఒకవేళ ఈ అలవాటు లేని వారు దీన్ని వదిలేయచ్చు.

ఇప్పుడు బ్రిజిల్స్ మధ్య గ్యాప్ ఎక్కువగా ఉన్న, చివర్ల వద్ద మృదువైన బొడిపెల్లా ఉన్న దువ్వెన తీసుకొని కుదుళ్ల వద్ద నుంచి చివర్ల దాకా దువ్వుతూ రావాలి. ఈ క్రమంలో ఎక్కడైనా చిక్కులు కట్టినట్లు అనిపిస్తే వేళ్లతో వాటిని తొలగించాలి.

చిక్కులన్నీ తొలగిపోయాక.. మరోసారి జుట్టును పైనుంచి కింది వరకు దువ్వుకుంటే సరిపోతుంది. తడి జుట్టు బలహీనంగా ఉంటుంది కాబట్టి చిక్కులు తొలగించుకునేలా దువ్వుకుంటే చాలు.

**పొడి జుట్టు కోసం..!**

జడ వేసుకున్నా, ముడేసుకున్నా, వదిలేసినా.. జుట్టు ఎక్కువగా చిక్కులు కట్టేది చివర్ల వద్దే.. కాబట్టి ముందుగా ఆ భాగంలో చిక్కులు తొలగించుకోవాలి. ఇందుకోసం జుట్టు మధ్య భాగం నుంచి కింది వరకు చిక్కులు తొలగించుకుంటూ నెమ్మదిగా దువ్వాలి.

ఇప్పుడు ఇంకాస్త పై నుంచి కింది వరకు నెమ్మదిగా దువ్వుకుంటూ రావాలి. ఆ తర్వాత ఇంకాస్త పై నుంచి.. ఆఖరుగా కుదుళ్ల నుంచి కింది దాకా మరోసారి జుట్టు మొత్తాన్ని దువ్వాలి. ఇలా చేయడం వల్ల చిక్కులు తొలగిపోతాయి.. జుట్టు కూడా ఎక్కువగా రాలకుండా ఉంటుంది.



# ‘తొక్క’తోనూ అందం

**అందం సంరక్షణకు అమ్మాయిలు ఎన్నెనో ప్రయత్నాలు చేస్తుంటారు. మెరుపుకోసం ఖరీదైన క్రీములూ వాడుతుంటారు. మరి అరటిపండు తొక్కని ఎప్పుడైనా ప్రయత్నించారా?శుభ్రమైన ముఖానికి అరటిపండు తొక్క లోపలి భాగంతో అయిదు నిమిషాలు మృదువుగా రుద్దండి. ఆపై కొద్దిసేపు అలా వదిలేసి, చల్లని నీటితో కడిగేయాలి. తరవాత మాయిశ్చరైజర్ రాస్తే సరి. ఇది నైట్ మాస్క్‌లా పనిచేస్తుంది.**

ఈ తొక్కలో చిన్న ముక్క తీసుకుని పేస్ట్‌లా చేసుకోవాలి. దానికి అరచెంచా చొప్పున ఫ్రెష్ క్రీమ్, తేనె కలపాలి. దీన్ని ముఖానికి ప్యాక్‌లా వేసి, పది నిమిషాలయ్యాక కడిగేయండి. దీన్ని స్క్రబ్‌లానూ వాడొచ్చు. ఈ తొక్క మీద కొద్దిగా పంచదార, తేనె వేసి ముఖానికి రుద్దితే సరి. అయిదు నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడిగి, మాయిశ్చరైజర్ రాయాలి. ఇది మృతకణాలను తొలగించేస్తుంది.

చుండ్రుకి చెక్ పెట్టాలంటే... కప్పు అరటి పండు తొక్కల పేస్ట్‌కి... పావుకప్పు కొబ్బరిపాలు, టేబుల్‌స్పూను పెరుగు కలిపి, మిక్సీ పట్టండి. దీన్ని తలకు పట్టించి అరగంట వదిలేయాలి. తరవాత మైల్డ్ షాంపూతో తలస్నానం చేస్తే చాలు.

అరటి పండు తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్, ఎండవేడి వల్ల కలిగే నష్టం నుంచి చర్మాన్ని కాపాడతాయి. అరటి తొక్కలోని బి6, బి12 విటమిన్లు చర్మసమస్యలను దూరం చేసి నిగారింపు తెస్తాయి. వృద్ధాప్యఛాయలనూ దూరం చేస్తాయి. ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మాడును శుభ్రం చేయడమేకాదు... చుండ్రు, ఎగ్జిమా వంటివాటిని తగ్గిస్తాయి. పొటాషియం చర్మానికీ కురులకీ తేమను అందిస్తుంది. ఎన్ని ప్రయోజనాలో కదా... అందుకే పనికిరాదని చెత్తలో పడేయక చర్మ సంరక్షణకు ప్రయత్నించండి.





# ‘పసుపు నూనె’తో.. ప్రయోజనాలెన్నో!

అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడానికి వివిధ రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ వాడడం మనకు అలవాటే! ఈ క్రమంలో పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన అత్యవసర నూనె వల్ల కూడా సౌందర్యపరంగా బోలెడన్ని ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడానికి వివిధ రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ వాడడం మనకు అలవాటే! ఈ క్రమంలో పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన అత్యవసర నూనె వల్ల కూడా సౌందర్యపరంగా బోలెడన్ని ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

మొటిమలకు విరుగుడు!

సీబమ్ ఉత్పత్తి పెరగడం వల్ల చర్మంపై ఎక్కువ నూనె ఉత్పత్తై జిడ్డుగా మారుతుంది. తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు ఏర్పడతాయి. సీబమ్ ఉత్పత్తిని క్రమబద్ధీకరించి.. జిడ్డుదనాన్ని తొలగించడంలో పసుపు నూనె కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా మొటిమల బెడద తగ్గుతుంది.ఈ నూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. చర్మానికి తేమనందించి పొడి చర్మ సమస్యను దూరం చేస్తాయి.

ముఖంపై ముడతలు, గీతలు రాకుండా చేసి.. తద్వారా నవ యవ్వనంగా కనిపించేలా చేసేందుకు ఈ నూనె తోడ్పడుతుంది.

కురులకు..

ఈ ఎసెన్షియల్ ఆయిల్ వల్ల చర్మానికే కాదు.. కురులకు కూడా చక్కని ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. చుండ్రుని నివారించడంతో పాటు జుట్టు రాలడాన్ని అరికట్టడంలోనూ ఇది ఉపకరిస్తుంది. అలాగే దీనిలో యాంటీ ఫంగల్ గుణాలు ఉండడం వల్ల ఇవి కుదుళ్లలో ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడతాయి. దీనికోసం ఈ నూనెను నేరుగా కాకుండా మనం ఉపయోగించే సాధారణ నూనె (కొబ్బరినూనె, బాదంనూనె..)లో కొన్ని చుక్కలు కలుపుకొని ఉపయోగించాలి.

ఇతర ప్రయోజనాలు..

ఈ నూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. కాబట్టి వాపు నుంచి ఉపశమనం పొందడానికి కూడా ఈ ఆయిల్‌ను ఉపయోగించచ్చు.పాదాల్లో పగుళ్లను తగ్గించడానికి కూడా ఇది బాగా ఉపకరిస్తుంది. దీనికోసం కొబ్బరినూనె లేదా ఆముదంలో రెండు చుక్కల పసుపు నూనె కలిపి ఆ మిశ్రమంతో రోజూ పాదాలను మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల తక్కువ సమయంలోనే పగుళ్లు తగ్గడంతో పాటు పాదాలు మృదువుగా మారతాయి. ఇందులో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్స్ రాకుండా కాపాడతాయి.


కొన్ని రకాల మచ్చలను నివారించే సౌందర్యోత్పత్తుల్లో కూడా ఈ నూనెను వాడతారు.

## అభిరుచులు కలవకపోయినా.. అన్యోన్యంగా ఉండచ్చుట

ప్రేమైనా, పెళ్లైనా.. ఇద్దరి ఆలోచనలు, అభిరుచులు కలిస్తేనే ఆ బంధం శాశ్వతమవుతుందంటారు చాలామంది. కానీ అలా ఏరి కోరి ఎంచుకున్న బంధాలే ఈ రోజుల్లో మూణ్నాళ్ల ముచ్చటగా మారడం చూస్తున్నాం. మనస్తత్వం నచ్చట్లేదనో, ఆలోచనలకు తగినట్లుగా నడచుకోవట్లేదనో.. నూరేళ్ల బంధాన్ని మధ్యలోనే తెంచుకుంటున్నాయి చాలా జంటలు. ఈ సమస్యంతా ఎందుకనుకున్నాయో, ఏమో.. ఈ కాలంలో కొన్ని జంటలు ఇందుకు పూర్తి భిన్నమైన డేటింగ్ రూల్స్ పాటించేస్తున్నాయి. ఈ క్రమంలోనే అభిరుచులు, ఆలోచనలు ఒకేలా కాకుండా.. పూర్తి భిన్నంగా ఉన్న వారినే తమ భాగస్వామిగా ఎంచుకుంటున్నారట! ఒక్కమాటలో చెప్పాలంటే.. తమకు నచ్చినట్లుగా ఉంటూనే.. ఎదుటివారి ఇష్టాయిష్టాలకు గౌరవమివ్వడమన్నమాట! 'కాంట్రా డేటింగ్'గా పిలిచే ఈ రిలేషన్‌షిప్ ట్రెండ్ జంటల అనుబంధాన్ని శాశ్వతం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి, అభిరుచులు కలవకపోయినా అన్యోన్యంగా ఉండడం ఎలా సాధ్యమో తెలుసుకుందాం రండి. భర్తకు నచ్చేలా భార్య, భార్యకు నచ్చేలా భర్త నడుచుకోవడం పాత పద్ధతి. ఎవరికి నచ్చేలా వాళ్లు ఉండడం కొత్త ట్రెండ్. ఇక ఆలోచనలు, అభిరుచులు, కెరీర్, జీవనశైలి ఎంపికలు.. ఇలా ప్రతి విషయంలోనూ తమకు భిన్నమైన మనస్తత్వం ఉన్న వ్యక్తిని జీవిత భాగస్వామిగా ఎంచుకోవడమే 'కాంట్రా డేటింగ్'. ఇలాంటి జంటల రూటే సెపరేటు అంటున్నారు నిపుణులు. ప్రేమించడానికైనా, పెళ్లి చేసుకోవడానికైనా ఇలాంటి వ్యక్తుల్ని ఎంచుకోవడమంటే ఒక రకంగా కంఫర్ట్ జోన్ నుంచి బయటపడడమే అని చెబుతున్నారు.

**మీలా ఉండకూడదట!**

భాగస్వామి తమకు నచ్చినట్లు ఉండాలనుకోవడం తప్పు కాదు.. అయితే ఈ భావనే కొన్నాళ్లకు భాగస్వామిపై ఆధిపత్య ధోరణికి కారణమవ్వచ్చంటున్నారు నిపుణులు. తద్వారా ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు, పొరపచ్చాలు వచ్చే ఆస్కారం ఎక్కువంటున్నారు. అయితే కాంట్రా డేటింగ్‌లో ఇవేవీ ఉండవట! తమకు పూర్తి భిన్నమైన వ్యక్తిని ఎంచుకోవడం వల్ల ఎవరి పరిధుల్లో వారికి పూర్తి స్వేచ్ఛ లభిస్తుందని, ఇది క్రమంగా ఇద్దరి మధ్య ప్రేమను, అన్యోన్యతను పెంచుతుందని చెబుతున్నారు. అయితే ఇది విజయవంతం కావాలంటే.. భాగస్వామిని ఎంచుకునే విషయంలో కొన్ని అంశాలు కీలకమంటున్నారు. ఎంతసేపూ అలవాటైన కంఫర్ట్ జోన్‌లోనే కూర్చోకుండా.. సాహసాలు చేసే వాళ్లు, ఇలాంటి రంగాల్లో కొనసాగే వారితో అనుబంధం ఏర్పరచుకోవాలంటున్నారు నిపుణులు. ఫలితంగా మనమూ ధైర్యవంతులం కావచ్చు.. అలాగే వారి నుంచి బోలెడన్ని విషయాలూ నేర్చుకోవచ్చు.భిన్న మనస్తత్వం ఉన్న వ్యక్తిని ఎంచుకున్నా.. మన ఎంపిక సరైనదిగా ఉండాలట! అంటే.. మనం ఎలాగైతే వాళ్ల అభిరుచులు, అభిప్రాయాలకు విలువిస్తున్నామో.. వాళ్లూ అలాగే మన ఇష్టాయిష్టాలకు విలువిచ్చే వారై ఉండాలంటున్నారు నిపుణులు. అలాంటి వాళ్లను జీవితంలోకి ఆహ్వానించినప్పుడే ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు రావంటున్నారు. ఈ రోజుల్లో చాలామంది తమ మనసుకు నచ్చితే చాలు.. భాగస్వామి వయసుతో పని లేదనుకుంటున్నారు. అలా వయోభేదం ఎక్కువగా ఉన్న జంటలు ఈ కాలంలో కామనైపోయాయి. ఇదీ కాంట్రా డేటింగ్ సంస్కృతిలో ఓ భాగమే అంటున్నారు నిపుణులు. అయితే ఈ క్రమంలోనూ ఒకరి అభిరుచుల్ని మరొకరు గౌరవించుకోవడం తప్పనిసరి! కాంట్రా డేటింగ్‌ని ఎంచుకునే వారు.. ఎదుటి వ్యక్తి బాహ్య సౌందర్యం కంటే వాళ్ల మనసునే ఇష్టపడడం కనిపిస్తుందంటున్నారు నిపుణులు. అలాంటప్పుడే తగిన భాగస్వామి దొరికే అవకాశాలు ఎక్కువంటున్నారు.



## ఆస్కార్ వేదికపై మోడ్రన్ 'చీరకట్టు'తో!



ఆస్కార్.. సినీ అవార్డుల వేడుకే అయినా ఫ్యాషన్ పరేడ్‌ను తలపిస్తుందీ ఉత్సవం. ప్రపంచ వ్యాప్తంగా సినీ రంగానికి చెందిన మహామహులు ఈ వేడుకలో పాల్గొనడం చూస్తుంటాం. ఇక నటీమణులు, ఇతర మహిళా సెలబ్రిటీలు ఒకరితో ఒకరు పోటీపడుతూ మరీ తమ ఫ్యాషన్లతో మాయ చేస్తుంటారు.ఆస్కార్.. సినీ అవార్డుల వేడుకే అయినా ఫ్యాషన్ పరేడ్‌ను తలపిస్తుందీ ఉత్సవం. ప్రపంచ వ్యాప్తంగా సినీ రంగానికి చెందిన మహామహులు ఈ వేడుకలో పాల్గొనడం చూస్తుంటాం. ఇక నటీమణులు, ఇతర మహిళా సెలబ్రిటీలు ఒకరితో ఒకరు పోటీపడుతూ మరీ తమ ఫ్యాషన్లతో మాయ చేస్తుంటారు. ఇలాంటి వేదికపై ఎవరైనా మోడ్రన్ దుస్తులు ధరించడానికే ఇష్టపడుతుంటారు. కానీ మన దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా మోడ్రన్ చీరకట్టును ఎంచుకున్నారు ప్రముఖ భారతీయ సినీ నిర్మాత గునీత్ మోంగా. రెండేళ్ల క్రితం 'ఆస్కార్' అవార్డు గెలుచుకున్న ఆమె.. ఈ ఏడాది అవార్డు రేసులో నిలిచి పురస్కారం దక్కించుకోకపోయినా.. తన ట్రెండీ చీరకట్టుతో ఈ అవార్డుల ప్రదానోత్సవంలో సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

గునీత్ మోంగా.. భారతీయ చిత్ర నిర్మాతగా ఆమె మనందరికీ సుపరిచితమే! 'సఖియా ఎంటర్‌టైన్‌మెంట్' అనే నిర్మాణ సంస్థను స్థాపించి.. ఈ వేదికగా పలు సినిమాలు, లఘుచిత్రాలు, డాక్యుమెంటరీల్ని తెరకెక్కిస్తున్నారామె. తదితర చిత్రాల్ని నిర్మించిన ఆమె.. లఘుచిత్రాన్నీ తెరకెక్కించారు. 2023లో ఆస్కార్ బరిలో నిలిచిన ఈ షార్ట్ ఫిల్మ్ ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్నీ చేజిక్కించుకుంది. అయితే ఈ ఏడాది ఆస్కార్‌లో పోటీపడిన 'అనుజా' లఘుచిత్ర నిర్మాతల్లో గునీత్ కూడా ఒకరు. 'ఉత్తమ లఘుచిత్రం (లైవ్ యాక్షన్)' కేటగిరీలో నామినేట్ అయిన ఈ సినిమా అవార్డు గెలుచుకోలేకపోయింది. అయినా ఈ వేడుకలో పాల్గొన్న గునీత్.. రెడ్ కార్పెట్‌పై తన డ్రెస్సింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నారు.

**ప్రి-స్టిచ్‌డ్ శారీ స్కర్ట్‌లో..!**

విభిన్న ఫ్యాషన్లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ఆస్కార్ వేడుకల్లో మోడ్రన్ చీరకట్టుతో మెరిసిపోయారు గునీత్. సంప్రదాయ చీరకట్టుకు మోడ్రన్ హంగులు జోడిస్తూ డిజైన్ చేసిన బ్రౌన్ కలర్ ప్రి-స్టిచ్‌డ్ శారీ స్కర్ట్‌తో మెరుపులు మెరిపించారామె. దానిపై మ్యాచింగ్ కలర్ ట్రెంచ్ కోట్‌తో వన్నెలద్దారు. ఇక ఈ చీరను కళాకారులు చేత్తో రూపొందించగా.. కోట్‌పై వజ్రాలు పొదిగిన బటన్స్ అందరి దృష్టినీ ఆకర్షించాయి. ఇలా తన డ్రెస్సింగ్‌కు జతగా ఇయర్ స్టడ్స్, గోల్డెన్ బ్రేస్‌లెట్ ధరించి హొయలుపోయిన ఈ చక్కనమ్మ.. మన దేశ సంస్కృతీ సంప్రదాయాలు, ఆహార్యాన్ని మరోసారి అంతర్జాతీయ వేదికపై చాటారు. ఈ శారీ స్కర్ట్, నగల్ని బాలీవుడ్ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా డిజైన్ చేశారు. ప్రస్తుతం గునీత్ శారీ స్కర్ట్.. అంతర్జాతీయ ఫ్యాషన్ ప్రియుల్ని ఆకట్టుకుంటోంది. అలాగే ఆమె శారీ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

**మెథడ్ డ్రెస్సింగ్‌తో మాయ!**

ఇప్పుడే కాదు.. 2023లో ఆస్కార్ వేడుకల్లో పాల్గొన్న గునీత్.. అప్పుడూ చీరకట్టులోనే సందడి చేశారు. ఈ క్రమంలో పింక్ కలర్ బనారసీ శారీని ఎంచుకున్న ఆమె.. దానిపై తన షార్ట్ ఫిల్మ్ థీమ్‌ను ప్రతిబింబించేలా సిల్వర్ జరీతో ఏనుగు బొమ్మల మోటిఫ్స్‌తో కస్టమైజ్ చేయించుకున్నారు. తన చీరకట్టుకు పింక్ కలర్ ఫుల్ స్లీవ్స్ బ్లౌజ్‌తో మ్యాచ్ చేసిన ఈ లేడీ ప్రొడ్యూసర్.. సిల్వర్ జ్యుయలరీ, మ్యాచింగ్ క్లచ్‌తో తన లుక్‌ని పూర్తిచేశారు. ఇక ఆమె తన శారీపై ధరించిన.. ఎలిఫెంట్ బ్రూచ్ ఆకట్టుకుంది. ఇలా మెథడ్ డ్రెస్సింగ్‌తో అప్పుడూ తన లుక్‌తో మాయ చేసిన గునీత్.. చీరకట్టుతోనే ఆస్కార్ అందుకొని మన దేశ సంస్కృతీ సంప్రదాయాలు, సినీ ప్రతిభను ప్రపంచానికి చాటారు. ఇక దేశవిదేశాల్లో జరిగే పలు కార్యక్రమాలు, అవార్డుల వేడుకల్లోనూ ఎక్కువగా చీరకట్టుతోనే దర్శనమిస్తుంటారీ సినీ నిర్మాత. తద్వారా తాను 'శారీ లవర్'ని అని చెప్పకనే చెబుతుంటారామె.

## వ్యాయామం తర్వాత రిలాక్సవడానికి..!



వ్యాయామానికి ముందు వార్మప్ చేయడం మనకు తెలిసిందే! అంటే.. దీంతో శరీరాన్ని వర్కవుట్‌కు సిద్ధం చేయడమన్నమాట! ఇదే విధంగా వ్యాయామం తర్వాత కూడా వార్మప్ తప్పనిసరి అంటున్నారు నిపుణులు. దీనివల్ల ఆయా వ్యాయామాల వల్ల పట్టేసిన కండరాలు రిలాక్సవడంతో పాటు.. అలసటను దూరం చేసుకోవడానికి, గాయాలు కాకుండా జాగ్రత్త పడడానికి ఇది దోహదం చేస్తుంది.వ్యాయామానికి ముందు వార్మప్ చేయ డం మనకు తెలిసిందే! అంటే.. దీంతో శరీరాన్ని వర్కవుట్‌కు సిద్ధం చేయడమన్నమాట! ఇదే విధంగా వ్యాయామం తర్వాత కూడా వార్మప్ తప్పనిసరి అంటున్నారు నిపుణులు. దీనివల్ల ఆయా వ్యాయామాల వల్ల పట్టేసిన కండరాలు రిలాక్సవడంతో పాటు.. అలసటను దూరం చేసుకో వడానికి, గాయాలు కాకుండా జాగ్రత్తపడడానికి ఇది దోహదం చేస్తుంది. అయితే ఇందుకోసం మార్కెట్లో కొన్ని ప్రత్యేకమైన టూల్స్/గ్యాడ్జెట్స్ అం దుబాటులో ఉన్నాయి. అవేంటో? వాటిని ఎలా వాడాలో తెలుసుకుందాం రండి..వ్యాయామం తర్వాత మహిళల్లో సాధారణంగా చీలమండలు, భుజాలు, కీళ్లలో నొప్పులు వచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. ఆయా వర్కవుట్ల వల్ల పురుషులతో పోల్చితే మహిళల్లో మోకాళ్లలో ఉండే లిగమెంట్ గాయాలయ్యే అవకాశాలు 2-8 శాతం అధికమని ఓ అధ్యయనం చెబుతోంది. అయితే ఇలా జరగకుండా ఉండాలన్నా, వ్యాయామం తర్వాత తిరిగి కోలుకోవాలన్నా.. కొన్ని స్ట్రెచింగ్ టూల్స్‌తో వార్మప్ చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు.

### ఫోమ్ రోలర్స్

వ్యాయామం వల్ల కొన్ని శరీర భాగాల్లోని కండరాలు బిగుసుకుపోవచ్చు. తిరిగి వాటిని యథాస్థితికి తీసుకురావడానికి 'ఫోమ్ రోలర్స్' ఉపయోగపడతాయి. పొడుగ్గా, మందంగా ఉండే ట్యూబ్ ఆకృతిలో ఉండే వీటి ఉపరితలం ప్లెయిన్‌గా లేదంటే బొడిపెల్లా ఉంటుంది. వీటిని మెడ, భుజాలు, వీపు, కాళ్లు.. ఇలా కండరాలు బిగుసుకుపోయి నట్లనిపించిన చోట ఉంచి.. ముందుకు, వెనక్కి అంటూ రోల్ చేయాలి. దీనివల్ల ఆయా భాగాల్లో రక్తప్రసరణ మెరుగవుతుంది. తద్వారా కండరాలూ రిలాక్సై.. తదనంతర గాయాలు కాకుండా జాగ్రత్తపడచ్చు.

### పింకీ బాల్

ఒత్తిడిని దూరం చేసే స్ట్రెస్ బాల్ గురించి మనకు తెలిసిందే! మరి, ఈ 'పింకీ బాల్' ఏంటని అనుకుంటున్నారా? ఇదీ ఆ తరహా బాలే. లేటెక్స్ మెటీరియల్‌తో చేసిన రబ్బర్ బాల్ ఇది. వ్యాయామం కారణంగా అలసిపోయిన కండరాలకు ఈ బాల్ రిలాక్సేషన్‌ని అందిస్తుంది. అలాగే కండరాలు బిగుసుకుపోయిన, నొప్పిగా అనిపించిన శరీర భాగాలకూ ఇది ఉపశమనం కలిగిస్తుంది. ఇందుకు చేయాల్సిందల్లా ఈ బాల్‌తో ఆయా ప్రదేశాల్లో ప్రెస్ చేయడమే! ఉదాహరణకు.. పాదాల్లో నొప్పిగా అనిపిస్తే.. బాల్‌ని అరికాలి కింద ఉంచి గుండ్రంగా, ముందుకు-వెనక్కి కాసేపు అనడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. రక్త ప్రసరణ మెరుగై అక్కడి కండరాలు కూడా రిలాక్సవుతాయి. అయితే ఈ బాల్స్‌లోనూ చిన్నవి, పెద్దవి దొరుకుతాయి. ఆయా శరీర భాగాల్ని బట్టి ఆయా సైజుల్లో ఉండే బాల్స్‌ని ఉపయోగించచ్చు.

### స్ట్రెచ్ స్ట్రాప్

నొప్పిగా అనిపించిన శరీర భాగాల్ని కాస్త లాగితే ఎంతో ఉపశమనం కలుగుతుంది. వర్కవుట్‌తో అలసిన శరీర భాగాలకూ ఇలాంటి ఉపశమనాన్ని అందించాలంటే 'స్ట్రెచ్ స్ట్రాప్' టూల్ ఉపయోగించాల్సిందే! సాగే గుణం కలిగిన ఇది ప్లెయిన్‌గా లేదంటే మధ్యమధ్యలో బొడిపెల మాదిరిగా ఉండే బ్యాండ్‌ను పోలి ఉంటుంది. చేతులు, కాళ్లు, పాదాలు, నడుం.. భాగాల్లో నొప్పిగా, కండరాలు పట్టేసినట్లుగా అనిపిస్తే ఈ బ్యాండ్‌ని ఆయా భాగాల్లో ఉంచి.. చేతులతో సాగదీయచ్చు. తద్వారా ఆయా భాగాలపై ఒత్తిడి పడి.. రిలాక్సవుతాయి. ఇక బొడిపెల్లాంటి బ్యాండ్స్ ఆయా శరీర భాగాలకు రక్తప్రసరణను మెరుగు పరచడంలో సహకరిస్తాయి. ఇక మరికొన్ని డబుల్ బ్యాండ్స్‌లా ఉండి మధ్యమధ్యలో గ్యాప్స్ మాదిరిగా ఉంటాయి. వాటిలో చేతులు, పాదాల్ని ఉంచి స్ట్రెచ్ చేస్తే స్లిప్పవకుండా ఉంటుంది.

వీటితో పాటు నీళ్లు ఎక్కువగా తాగడం, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం.. వంటి చిట్కాలు కూడా వ్యాయామం తర్వాత త్వరగా కోలుకునేలా చేస్తాయంటున్నారు నిపుణులు.

## బాల మధుమేహం ముప్పును ముందే గుర్తించే రక్త పరీక్ష

రక్త పరీక్షతో మధుమేహాన్ని గుర్తించటం తెలిసిందే. మరి మధుమేహం వచ్చే అవకాశాన్నీ ముందే పసిగడితే?అలాంటి కొత్త రక్త పరీక్షనే రూపొందించారు కింగ్స్ కాలేజ్ లండన్ పరిశోధకులు.రక్త పరీక్షతో మధుమేహాన్ని గుర్తించటం తెలిసిందే. మరి మధుమేహం వచ్చే అవకాశాన్నీ ముందే పసిగడితే?అలాంటి కొత్త రక్త పరీక్షనే రూపొందించారు కింగ్స్ కాలేజ్ లండన్ పరిశోధకులు. ఇది రక్తంలో కొవ్వు రకాల ఆధారంగా మధుమేహం, కాలేయ జబ్బు, గుండె సమస్యల వంటి జీవక్రియ జబ్బుల గురించి ముందుగానే హెచ్చరించటానికి, చర్యలు తీసుకోవటానికి తోడ్పడుతుంది. శరీరంలో జరిగే వివిధ జీవక్రియల్లో కొవ్వులు మరింత సంక్లిష్ట పాత్ర పోషిస్తున్నట్టు పరిశోధకులు గుర్తించారు. బరువుతో నిమిత్తం లేకుండా కొన్ని ప్రత్యేక కొవ్వు అణువులు అధిక రక్తపోటు, ఇన్సులిన్ నిరోధకత వంటి ముప్పులకు కారణమవుతున్నాయనీ కనుగొన్నారు. మాస్ స్పెక్ట్రోమెట్రీ పరికరం సాయంతో వేలాది రకాల కొవ్వులను విశ్లేషించే ఈ రక్త పరీక్ష జీవక్రియ జబ్బులతో సంబంధం గల కొవ్వు అణువులను కచ్చితంగా గుర్తిస్తుండటం విశేషం. ఇప్పటికే ఆసుపత్రుల్లో రక్తంలోని ప్లాస్మాను పరీక్షించే పరికరాలున్నాయి. అందువల్ల ఈ కొత్త విధానాన్ని అమలు చేయటం తేలికేనని, దీంతో పిల్లల్లో మధుమేహం వంటి జబ్బుల లక్షణాలను ముందే గుర్తించటానికి వీలవుతుందని పరిశోధకులు భావిస్తున్నారు. ఈ పరీక్ష సామర్థ్యాన్ని గుర్తించటానికి 1,300 మంది ఊబకాయుల మీద అధ్యయనం నిర్వహించారు. వీరిలో 200 మందికి జీవనశైలి మార్పుల చికిత్సను సూచించారు. ఏడాది తర్వాత వీరిలో మధుమేహం ముప్పు, ఇన్సులిన్ నిరోధకత, అధిక రక్తపోటుకు కారణమయ్యే కొవ్వు సూచికలు తగ్గటం గమనార్హం. అదీ శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ)లో ఎలాంటి మార్పులు లేకపోయినా కూడా. అందుకే కొవ్వుల తీరు మీద జన్యుపరమైన అంశాలు ఎలా ప్రభావం చూపుతున్నాయో, జీవక్రియ జబ్బుల్లో వాటి పాత్ర ఏంటో తెలుసుకోవటం మీదా పరిశోధకులు దృష్టి సారించారు.





# అంపైర్ల తప్పిదంతోనే కిషన్ ఔట్..

ఉప్పల్ మైదానం వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. వారం వ్యవధిలో రెండోసారి ముంబైపై సన్ ఓడిపోయింది. ఈ రెండుసార్లు బ్యాటింగ్ వైఫల్యంతోనే ఆరెంజ్ ఆర్మీ ఓటమి మూటగట్టుకుంది. ఇక ఈ మ్యాచ్ లో ఇషాన్ కిషాన్ ఔట్ పై చెలరేగిన వివాదం క్రికెట్ ప్రేమికులను అలజడికి గురి చేస్తోంది.
ముఖ్యంగా ఇన్నింగ్స్ మూడో ఓవర్ ను దీపక్ చాహర్ బౌలింగ్ చేయగా,, లెగ్ స్టంప్ కు కాస్త ఆవలగా వచ్చిన బంతిని కిషన్ వేటాడగా, అది నేరుగా కీపర్ చేతుల్లో పడింది. అయితే దీనిపై అటు వికెట్ కీపర్ ర్యాన్ రికెల్టన్ గానీ, ఇటు బౌలర్ చాహర్ కానీ అప్పీల్ చేయలేదు. అయితే కిషన్ మాత్రం క్రీజును వీడి డగౌట్ కు వెళ్లిపోయాడు. దీంతో అంపైర్ ఔట్ గా ప్రకటించాల్సి వచ్చింది. నిజానికి అక్కడే ట్విస్ట్ నెలకొని ఉంది. నిజానికి ఔట్ కాకుండానే కిషన్ మైదానం వీడి వెళ్లడంపై అంతా ఆశ్చర్యానికి లోనయ్యారు. ముఖ్యంగా సన్ టీమ్ మేనేజ్మెంట్ కు నోటమాట రాలేదు. రీప్లేలో బంతి అటు బ్యాట్ కు గానీ, ఇటు ప్యాడ్ కు గానీ తగల్లేదని తేలింది. అయితే ఎడ్జ్ కానీ బంతికి క్రీజు నుంచి ఇషాన్ ఎందుకు వెళ్లాడోనని ఎవరికీ అంతు పట్టని మిస్టరీగా తేలింది. ఇక ఈ మ్యాచ్ లో ఆరంభంలోనే ట్రావిస్ హెడ్ వికెట్ కోల్పోయిన దశలో ఉన్న సన్.. ఔట్ కాకుండానే, బాధ్యతారాహిత్యంగా పెవిలియన్ కి వెళ్లిన కిషన్ నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అతడిని వెంటనే టీమ్ నుంచి సాగనంపాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొలి మ్యాచ్ లో సెంచరీ చేయడం తప్పించి, ఆ తర్వాత ఆడిన మ్యాచ్ ల్లో కిషన్ ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో సన్ కు వరుస పరజాయాలు ఎదురవుతున్నాయి. జరిగిన సంఘటన వెనక అంపైర్ల తప్పిదం ఉన్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రూల్ బుక్ పరిశీలిస్తే, అంపైర్లు సమయానుకూలంగా ప్రవర్తించలేదని తెలుస్తోంది. పొరపాటుగా బ్యాటర్ ను ఔట్ గా ప్రకటించి అతను పెవిలియన్ కు వెళ్లిపోతే, అందులో అంపైర్ జోక్యం చేసుకుని వెనక్కి పిలిపించే అధికారం వాళ్లకి ఉంటుందని సమాచారం.
గతవారం ఇదే జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో రికెల్టన్ ఔటయి పెవిలియన్ కు వెళ్లిపోతే, థర్డ్ అంపైర్ జోక్యం చేసుకుని, అతడిని వెనక్కి పిలిచిన సంఘటన ఉంది. అదే చొరవ ఇషాన్ విషయంలోనూ ప్రదర్శిస్తే బాగుండేది కదా అని ఆరెంజ్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఇరువురి విషయంలో ఒక్కలా వ్యవహరించలేదని, ఇది సబబు కాదని పేర్కొంటున్నారు. ఏదేమైనా అటు ఇషాన్, ఇటు అంపైర్ల తప్పిదంతో సన్ రైజర్స్ మూల్యం చెల్లించుకుంది. బ్యాటింగ్ పిచ్ పై చాలెంజింగ్ స్కోరును చేయడంలో విఫలమై, టోర్నీలో ఆరో ఓటమిని మూటగట్టుకుంది. దీంతో ప్లే ఆఫ్స్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. ఇప్పటి నుంచి ఆడబోయే ఆరు మ్యాచ్ ల్లో నెగ్గితేనే నాకౌట్ కు అర్హత సాధిస్తుంది. లేకపోతే, అంతే సంగతులని ఫ్యాన్స్ విమర్శిస్తున్నారు.

## చంపేస్తామంటూ గౌతమ్ గంభీర్‌కు వార్నింగ్

టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు 'ఐసిస్ కశ్మీర్' నుంచి లైఫ్ థ్రెట్ మెయిల్ వచ్చింది. నిన్ను చంపేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈ పేరుతో మెయిల్ పంపించారు. దీనిపై గంభీర్ బుధవారం పోలీసులను




ఆశ్రయించారు. ఢిల్లీ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తన కుటుంబానికి భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పహల్గాం టెర్రరిస్ట్ దాడిని గౌతమ్ గంభీర్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపం తెలిపి, భారతదేశం ఈ దారుణమైన చర్యకు ప్రతీకారం తీర్చుకుంటుందని అన్నారు. గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లో మృతుల కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారంతా ఇంతకింత అనుభవించాల్సి ఉ ఒటుందని భారతదేశం ప్రతీకారం తీర్చుకుంటుందని రాశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పెద్ద ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఈ దాడికి లష్కర్-ఎ-తైయబా ప్రాక్సీ విభాగం ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించింది. అయితే, పాకిస్థాన పాత్ర బహిర్గతమైన తరువాత కూడా ఈ ఉగ్రవాద దాడిలో తనకు ఎలాంటి పాత్ర లేదని చెబుతోంది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఈ దాడిలో తమకు ఎలాంటి పాత్ర లేదని అన్నారు. జమ్మూ-కశ్మీర్ పోలీసులు, భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా వేట కొనసాగిస్తున్నారు. విచారణ కోసం వందలాది మందిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సీసీఎస్ సమావేశం జరిగింది. పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఇది జరిగిన కొన్ని గంటల తరువాత, పాకిస్తాన్ ప్రధానమంత్రి షాహబాజ్ షరీఫ్ జాతీయ భద్రతా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నేడు అనగా ఏప్రిల్ 24న జరుగుతోంది. ఈ ప్రకటనను పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ డార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లో పోస్టు చేశారు, ఇందులో జాతీయ భద్రత చర్చ ప్రధాన అంశం అని ఆయన తెలిపారు. ఆయన ఇల్లా రాశారు, "ప్రధానమంత్రి మొహమ్మద్ షాహబాజ్ షరీఫ్ భారత ప్రభుత్వ ప్రకటనకు ప్రతిస్పందనగా నేడు సాయంత్రం ఏప్రిల్ 24 గురువారం ఉదయం జాతీయ భద్రతా సమావేశం ఏర్పాటు చేశారు."

## ఇషాన్ కిషన్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ మధ్య ఉప్పల్ వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఔటవ్వకుండానే వెనుదిరగడం తీవ్ర వివాదాస్పదమైంది. ఆటగాళ్లు అప్పీల్ చేయకుండానే.. అంపైర్ తన నిర్ణయాన్ని ప్రకటించక ముందే ఇషాన్ కిషన్ పెవిలియన్ బాట పట్టడం అనేక సందేహాలకు దారి తీసింది. ఈ ఘటనపై సన్‌రైజర్స్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇషాన్ కిషన్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడని, ముంబై ఇండియన్స్ అధినేత ముఖేష్ అంబానీ తన పలుకుబడితో ఆటగాళ్లతో పాటు అంపైర్లను కొనేసాడని, ఐపీఎల్ మొత్తం ఫిక్సింగ్, స్క్రిప్ట్ ప్రకారమే జరుగుతుందని కొందరు అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇంకొందరైతే ఐపీఎల్‌ను ఎవరూ చూడవద్దని కూడా హితవు పలుకుతున్నారు. దీపక్ చాహర్ వేసిన వేసిన మూడో ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ తొలి బంతిని ఇషాన్ కిషన్ లెగ్ సైడ్ ఆడే ప్రయత్నం చేశాడు. కానీ బ్యాట్‌ను మిస్సైన బంతి కీపర్ చేతిలో పడింది. ఆ వెంటనే ఇషాన్ కిషన్ క్రీజును వదిలాడు. వైడ్ ఇచ్చేందుకు సిద్దమైన అంపైర్ వినోద్.. ఇషాన్ కిషన్ క్రీజును వీడటం చూసి తన నిర్ణయాన్ని మార్చుకొని ఔటిచ్చాడు. ముంబై వికెట్ కీపర్, బౌలర్లు అప్పీల్ చేయలేదు. బంతి బ్యాట్‌కు తాకిందని పొరబడిన ఇషాన్.. ఇవేవి పట్టించుకోకుండా క్రీజును వీడాడు. కానీ రిప్లేలో బంతి బ్యాట్‌కు తాకలేదని స్పష్టమైంది. దాంతో వివాదం చెలరేగింది. క్రీడా స్ఫూర్తిని చాటాలనే అత్యుత్సాహంతో ఇషాన్ కిషన్ ఘోర తప్పిదం చేశాడు. అయితే ఆటగాళ్లు అప్పీల్ చేయకుండానే అంపైర్ ఎలా ఔటిచ్చాడని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కానీ కీపర్, బౌలర్ అప్పీల్ చేయకపోయినా ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా అప్పీల్ చేశాడు. ఈ మ్యాచ్ హైలైట్స్ చూస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతోంది.

## జట్టులోకి సంజూ శాంసన్ ?

సంజూ శాంసన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ జట్టు ఐపీఎల్ 2025లో దారుణ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆ జట్టు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల లాగే ఆరు మ్యాచ్‌లలో పరాజయాలను చవిచూసింది. ప్లేఆఫ్స్ అవకాశాలు చాలావరకు తగ్గిపోయాయి. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అంతగా రాణించడం లేదు. రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ కూడా ఈ సారి అంతగా ఆకట్టుకునే ప్రదర్శన చేయకపోవడం గమనార్హం. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా సంజు శాంసన్ మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ సందర్భంగా సంజూ శాంసన్ గాయపడ్డాడు. ఇంకా పూర్తి స్థాయిలో కోలుకోలేదు. గాయం కారణంగా సంజూ శాంసన్ చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. నేడు రాజస్థాన్ రాయల్స్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడనుంది. ఈ క్రమంలో సంజూ శాంసన్ ఆరోగ్య పరిస్థితి గురించి రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కీలక అప్డేట్ ఇచ్చాడు. సంజూ శాంసన్ ఆరోగ్యంగా లేడని.. వైద్య బృందం తనకు ఆడటానికి అనుమతి ఇవ్వలేదని ఆయన అన్నారు. సంజూ శాంసన్ ఈ సీజన్‌లో ఏడు మ్యాచ్ లు ఆడాడు. సగటున 30 కన్నా ఎక్కువ పరుగులతో 140 స్ట్రైక్ రేట్‌తో 224 పరుగులు చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో సంజూ శాంసన్ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగినట్లు రాహుల్ ద్రవిడ్ మీడియా సమావేశంలో చెప్పాడు. సంజూ శాంసన్ లక్నోతో జరిగిన మ్యాచ్ లో ఆడలేకపోయాడని.. ఆర్సీబీతో జరిగే మ్యాచ్ లో ఆడడానికి వైద్యులు అతనికి అనుమతి ఇవ్వలేదని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. సంజూ శాంసన్ ఎందుకు ఆడడం లేదో కూడా ద్రవిడ్ వివరించాడు. వైద్యుల సలహా ప్రకారం వచ్చే మ్యాచ్‌లలో ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పాడు. ఫిజియోను కూడా సంజూ శాంసన్ తో ఉంచామని తద్వారా అతడినికి చికిత్స జరుగుతోందన్నారు. వీలైనంత త్వరగా సంజూ కోలుకునేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. సంజూ ఆరోగ్యాన్ని ప్రతి రోజూ పర్యవేక్షిస్తున్నామన్నారు. సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి ఎప్పుడు చేరతాడనేది చెప్పలేమని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. నేడు ఆర్సీబీతో రాజస్థాన్ జట్టు తలపడనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28న గుజరాత్ టైటాన్స్ జట్టుతో మ్యాచ్ ఆడనుంది. మే 1న సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ముంబై ఇండియన్స్ తో జరిగే మ్యాచ్ ఆడనుంది.



## ఎస్‌ఆర్‌హెచ్ ఆటగాళ్లపైకి బాటిల్స్ విసిరేసిన ఫ్యాన్స్!

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం (ఏప్రిల్ 23) ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 143 పరుగులు మాత్రమే చేసింది. హెన్రీచ్ క్లాసెన్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సలతో 71), అభినవ్ మనోహర్(37 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సలతో 43) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆ తర్వాత బ్యాటింగ్ కు దిగిన ముంబై 15.3 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు కోల్పోయి టార్గెట్ ను ఛేదించింది. రోహిత్ శర్మ 70 పరుగులతో ముంబైను ఈజీగా గెలిపించాడు. కాగా ఈ ఓటమితో ఎస్ ఆర్ హెచ్ ప్లే ఆఫ్ అవకాశాలు దాదాపు సన్నగిల్లాయి. దీంతో ఆ జట్టు అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఈ క్రమంలోనే ముంబై చేతిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమిని తట్టుకోలేని ఫ్యాన్స్.. ఆటగాళ్లపై వాటర్ బాటిల్స్ విసిరేశారంటూ ఓ వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోను చూసిన వారందరూ ఇది నిజమే అనుకుంటున్నారు. కానీ ఇది ఒక ఫేక్ వీడియో. %జుజూఅఎజశీఎవత్‌యవశ్రీబస్త్రబ% అనే ఒక ఇన్ స్టా గ్రామ్ యూజర్.. ఈ ఫేక్ వీడియోను షేర్ చేశాడు. సదరు యూజర్ ఆర్‌సీబీ ఫ్యాన్ అయినట్లున్నాడు. అందుకే ఎస్ఆర్ హెచ్ ఆటగాళ్లు, ఫ్యాన్స్ ను రెచ్చగొట్టేలా ఈ ఫేక్ వీడియోను షేర్ చేస్తున్నాడు.
ఇది ఫేక్ వీడియో అని, మిస్ లీడింగ్ కంటెంట్ అని ఎక్స్ ఏఐ టూల్ గ్రోక్ కూడా స్పష్టం చేసింది. ఈ ఘటన బుధవారం జరిగిన మ్యాచ్‌లో అసలు జరగలేదని, మైదానంలోకి బాటిల్స్ విసిరేసారనడానికి స్పష్టమైన ఆధారాలు లేవని గ్రోక్ క్లారిటీ ఇచ్చిది. పైగా ఉప్పల్ స్టేడియం రూల్స్ ప్రకారం వాటర్ బాటిల్స్‌ను అనుమతించరని కూడా గ్రోక్ పేర్కొంది. కానీ కొంత మంది ఈ ఫేక్ వీడియోను నిజమేనని పొరబడుతున్నారు. అదే సమయంలో ఇతరుల జట్లను, ఆటగాళ్లను టార్గెట్ గా చేసుకుని ఇలాంటి వీడియోలు క్రియేట్ చేయడం బాధాకరమంటున్నారు.



## వికెట్ తీసిన ఆనందంలో కీపర్‌ను కొట్టిన బౌలర్

పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో ఓ వింత సంఘటన జరిగింది. వికెట్ తీసిన ఆనందంలో బౌలర్ చేసిన పనికి వికెట్ కీపర్‌కు గాయమైంది. వికెట్ తీసిన తర్వాత సంబరాలు చేసుకునే క్రమంలో బౌలర్ చేయి, అదే జట్టుకు చెందిన కీపర్ తలకు బలంగా తగిలింది. దీంతో కీపర్ మైదానంలోనే కూప్పకూలిపోయాడు. ఫిజియోలు వచ్చి ట్రీట్‌మెంట్ చేసిన తర్వాత కీపర్ కోలుకున్నాడు. దీంతో



మ్యాచ్ మళ్లీ ప్రారంభమైంది. టోర్నీలో భాగంగా మంగళవారం ముల్తాన్ సుల్తాన్స్- లాహోర్ ఖలాందర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముల్తాన్ 228-5 స్కోర్ సాధించింది. ఇక 229 పరుగుల భారీ ఛేదనలో లాహోర్ ధీటుగా బదులిచ్చింది. అయితే 14.6వ ఓవర్ వద్ద ముల్తాన్ బౌలర్ ఉబైద్ షా వేసిన బంతిని క్రీజులో ఉన్న బ్యాటర్ శామ్ బిల్లింగ్స్ భారీ షాట్ ఆడాడు. కానీ బ్యాట్‌కు సరిగ్గా కనెక్ట్ అవ్వని బంతి అక్కడే గాల్లోకి లేచింది. దీంతో ఫీల్డర్ క్యాచ్ అందుకున్నాడు. వికెట్ తీసిన తర్వాత ఉబైద్ ఫుల్ అగ్రెసివ్ అయ్యాడు. కోపంగా సంబరాలు చేసుకున్నాడు. ఈ క్రమంలోనే దగ్గరికి వచ్చిన కీపర్‌కు హై ఫై ఇవ్వగా మిస్ అయ్యింది. ఉబైద్ చెయ్యి, కీపర్ తలకు బలంగా తగిలింది. హెల్మెట్ లేకపోవడం వల్ల కీపర్‌కు తీవ్ర గాయమైంది. అంతే అతడు అక్కడే కింద పడిపోయాడు. వెంటనే మైదానంలోకి వచ్చిన ఫిజియోలు అతడికి ట్రీట్‌మెంట్ అందించారు. కాసేపటికే కీపర్ కోలుకోవడంతో మ్యాచ్ రీ స్టార్ట్ అయ్యింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో ముల్తాన్ 33 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంలో ఉబైద్ కీలకంగా వ్యవహరించాడు. తన 4 ఓవర్ల స్పెల్‌లో 37 పరుగులిచ్చి, 3 వికెట్లు పడగొట్టాడు. అయితే ఇటీవల పీఎస్ఎల్ తరచూ వార్తల్లో నిలుస్తోంది. రీసెంట్‌గా సెంచరీతో మ్యాచ్ గెలిపించిన తమ ప్లేయర్‌కు ఆ ఫ్రాంచైజీ హెయిర్ డ్రైయర్ గిఫ్ట్‌గా ఇచ్చింది. ఇది తెగ వైరల్ అయ్యింది.

## డ్రెస్సింగ్ రూమ్ బ్యాటింగ్ అవార్డులు!

మాజీ ముంబై ఇండియన్స్ కెప్టెన్ రోహిత్ శర్మ ఐపీఎల్ 2025లో గొప్పగా పునఃప్రవేశం చేశాడు. రోహిత్ శర్మ తన జట్టును గెలిపించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. రోహిత్ శర్మ హైదరాబాద్‌లో 46 బంతుల్లో 70 పరుగులు చేశాడు. ముంబై ఇండియన్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను 7 వికెట్లతో ఓడించింది. ఇది ముంబై ఇండియన్స్‌కు నాలుగో విజయం. రోహిత్ శర్మ తన అద్భుతమైన ఇన్నింగ్స్ కోసం 'డ్రెస్సింగ్ రూమ్ బ్యాటింగ్ అవార్డు' అందుకున్నాడు.మ్యాట్ ముగిసిన అనంతరం సూర్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా రోహిత్ శర్మ ఆ అవార్డును అందుకున్నాడు. అనంతరం జట్టు కోసం అద్భుతమైన ప్రసంగంతో రోహిత్ శర్మ అందరిని ప్రేరేపించాడు.రోహిత్ శర్మ మాట్లాడుతూ.. "ఒక జట్టుగా ఇలాగే కొనసాగుదాం. నిలకడగా ఆడేద్దాం. క్లిష్ట సమయాల్లోనూ నేను



మాట్లాడాను. మనదైన శైలిలో క్రికెట్ ఆడుతూ వెళ్తే మంచి ఫలితాలు వస్తాయి. సన్‌రైజర్స్ తో ఆడిన దీనికి మంచి ఉదాహరణ. ఇలాగే మిగతా మ్యాచ్‌ల్లోనూ రాణించాలి."అని రోహిత్ శర్మ వ్యాఖ్యానించాడు. రోహిత్ శర్మ మాట్లాడుతున్నప్పుడు పక్కన కూర్చున్న హార్దిక్ పాండ్యా నిశ్శబ్ధంగా వింటున్నాడు. జట్టు యజమాని ఆకాశ్ అంబానీ రోహిత్ ప్రసంగించిన వెంటనే చప్పట్లతో ప్రశంసించాడు. దీనికి సంబంధించి ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో ఒక వీడియోను పంచుకుంది. ఆ వీడియో వైరల్ గా మారింది.రోహత్ శర్మ తిరిగి ఫామ్ లోకి రావడంతో ముంబై ఇండియన్స్ జట్టు చాలా సంతోషంగా ఉంది. మొదటి 6 మ్యాచ్ లలో రోహిత్ శర్మ 82 పరుగులు మాత్రమే చేశాడు. కానీ గత రెండు మ్యాచ్ లలో అద్భుతంగా రాణించాడు. రోహిత్ శర్మ సీఎస్కేపై అజేయంగా 76, సన్‌రైజర్స్ జట్టుపై 70 పరుగులు చేశాడు. ఈ సీజన్ లో రోహిత్ శర్మ 8 మ్యాచ్‌లలో 32.57 సగటుతో 154.05 స్ట్రైక్ రేట్ తో 228 పరుగులు చేశాడు. ముంబై ఇండియన్స్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. 9 మ్యాచ్ ల్లో 5 విజయాలను నమోదు చేసి మరో నాలుగింట్లో ఓటమి పాలైంది. మిగిలిన 5 మ్యాచ్ ల్లో కనీసం 3 మ్యాచ్ లు గెలిచినా ప్లేఆఫ్స్ చేరుకునేందుకు అవకాశాలు ఉంటాయి.

## పాకిస్తాన్‌తో క్రికెట్ సంబంధాలు పూర్తిగా తెగినట్టేనా?

పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత ఇప్పుడు పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాలని భారతదేశం నిశ్చయించుకుంది. భారతదేశం ఉగ్రవాద దేశానికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంది. బుధవారం (ఏప్రిల్ 23, 2025) ప్రధానమంత్రి నివాసంలో జరిగిన సీసీఎస్ సమావేశంలో సింధు జల ఒప్పందం రద్దు, పాకిస్థానీయులకు వీసాలు ఇచ్చేందుకు నిరాకరించడం వంటి అనేక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు బీసీసీఐ తరపున బిగ్ స్టేట్మెంట్ వచ్చింది. భవిష్యత్తులో భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతుందా లేదా అనే దానిపై కీలక ప్రకటన చ్టేసింది. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. దుర్ఘటనలో నష్టపోయిన బాధితులకు అండగా నిలబడాల్సిన టైం అని అన్నారు. ఈ ఘటనతో భారత్ , పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలు ఎలా ఉంటాయనే ప్రశ్నిస్తే.... ప్రభుత్వం ఏమి చెబితే అది చేస్తామని అన్నారు. ప్రభుత్వం గతంలో నిర్ణయించినందుననే ఇప్పటి వరకు పాకిస్థాన్‌తో ద్వైపాక్షక సిరీస్‌లు ఆడం లేదు. ఇకపై కూడా పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఉండవు. ఐసీసీ ఈవెంట్ విషయానికి వస్తే, ఐసీసీ ఇన్వాల్వమెంట్ కారణంగా ఆడుతున్నాము అని అన్నారు.



రెండు జట్ల మధ్య చివరి ద్వైపాక్షిక లిమిటెడ్ ఓవర్స్ (50 ఓవర్లు) సిరీస్ 2012-13లో జరిగింది, ఆ సమయంలో భారత్ వచ్చిన పాకిస్థాన్ ఈ సిరీస్ అడింది. పాకిస్థాన్ జట్టు 2023 వన్డే ప్రపంచ కప్ సమయంలో ఆడటానికి వచ్చింది. పాలఘాట్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సీసీఎస్ సమావేశం జరిగిన కొన్ని గంటల తర్వాత, పాకిస్థాన్ ప్రధానమంత్రి షాహబాజ్ షరీఫ్ జాతీయ భద్రతా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం గురువారం ఏప్రిల్ 24న జరగాలి. ఈ ప్రకటన పాకిస్థాన్ ఉప ప్రధానమంత్రి మరియు విదేశాంగ మంత్రి ఇషాక్ డార్ ద్వారా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో పోస్టు చేశారు. జాతీయ భద్రత చర్చ ప్రధాన అంశం అని ధృవీకరించారు. ఇంకా ఏం రాశారంటే... "ప్రధానమంత్రి మొహమ్మద్ షాహబాజ్ షరీఫ్ భారత ప్రభుత్వ ప్రకటనకు ప్రతిస్పందనగా గురువారం ఉదయం ఏప్రిల్ 24న జాతీయ భద్రతా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు." అని తెలిపారు.



# మాచో స్టార్ గోపీచంద్ హీరోగా శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రొడక్షన్ నెం.39 పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం

ప్రతిష్టాత్మకమైన, అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థ, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. ప్రముఖ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ మార్గదర్శకత్వంలో వరుసగా సక్సెస్‌లను సాధిస్తోంది. ప్రస్తుతం ఈ ఈ విజయవంతమైన నిర్మాణ సంస్థ మాచో స్టార్ గోపీచంద్‌తో సినిమా చేయబోతోంది. 'సాహసం' తర్వాత గోపీచంద్ మళ్లీ ఈ బ్యానర్‌లో సినిమా చేస్తున్నారు. అలాంటి ఈ క్రేజీ ప్రాజెక్ట్ గురువారం (ఏప్రిల్ 24) నాడు అధికారికంగా ప్రారంభమైంది. ఈ ఆసక్తికరమైన థ్రిల్లర్‌తో కుమార్ సాయి దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు.

సాహసం తర్వాత ప్రతిభావంతులైన సినిమాటోగ్రాఫర్ శామ్‌దత్ ISC కూడా ఈ టీంలో జాయిన్ అయ్యారు.

ఈ టీం బాక్సాఫీస్ వద్ద మరో సారి సంచలనాన్ని సృష్టిస్తుండటం ఖాయమనిపిస్తోంది. అద్భుతమైన కథనం, గోపీచంద్ యాక్షన్, హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈ చిత్రం రాబోతోంది. ఈ మూవీ అత్యున్నత స్థాయి నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మలయాళ నటి మీనాక్షి దినేష్ ఈ థ్రిల్లర్‌లో గోపీచంద్ సరసన కథానాయికగా నటించనుంది.

బివిఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, బాపినీడు సమర్పిస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. నటీనటులు, ఇతర సిబ్బంది గురించి మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నారు.

# తెల్లా తెల్లారినాదో ఊరుకోదు కన్ను

## చూడాలెగాని చుట్టూ బోలెడంత ఫన్ను' ... అంటూ 'సారంగపాణి జాతకం' నుంచి థీమ్ సాంగ్ విడుదల

## మల్లేశం, బలగం, 35, కోర్ట్ ... ఇలా వరుస విజయాలతో ప్రియదర్శి

దూసుకుపోతోన్నారు. ప్రియదర్శి హీరోగా, రూపా కొడవయూర్ హీరోయిన్‌గా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం 'సారంగపాణి జాతకం' ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్ కార్యక్రమాల్లో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. బుధవారం నాడు టీం అంతా కూడా విజయవాడలో సందడి చేసింది. 'సారంగపాణి జాతకం' టీం దుర్గమ్మని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకుంది. రేపు వైజాగ్ లో హంగామా చేయబోతున్నారు. వైజాగ్ లో ప్రీమియర్ షో కూడా ప్లాన్ చేశారు. ఇక ఇదే ఊపులో 'సారంగపాణి జాతకం' నుంచి స్పెషల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీ కథ ఏంటో చెప్పేలా సాగే ఈ 'సారంగ పాణి జాతకం' థీమ్ పాట ప్రస్తుతం శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది.

''తెల్లా తెల్లారినాదో ఊరుకోదు కన్ను
చూడాలెగాని చుట్టూ బోలెడంత ఫన్ను

తెల్లా తెల్లారినాదో ఊరుకోదు కన్ను
ఏదోటి చూస్తానే ఉంటది
చూడాలెగాని చుట్టూ బోలెడంత ఫన్ను
వద్దన్నా కంటపడతనంటది

ఎవ్విడే
కష్టమూ నష్టమూ సోది
సొంత లైఫు లోన ఉండనే ఉంది
చుట్టుపక్క తయ్యతక్క చూసి
కాస్త నవ్వుకుంటే నష్టమేమిటుంది

హో జిందగీ కామెడీ సంత
పిచ్చ కామెడీనే భూప్రపంచమంతా
అంతా''....

అంటూ సాగే ఈ 'సారంగపాణి జాతకం' థీమ్ సాంగ్‌కు రామజోగయ్య శాస్త్రి సాహిత్యాన్ని అందించారు. వివేక్ సాగర్ క్యాచీ ట్యూన్‌కు రామ్ మిర్యాల గాత్రం మరింత ఆకర్షణగా నిలిచింది. 'సారంగపాణి జాతకం' సినిమా ఎలా ఉంటుందో ఈ ఒక్క పాటలోనే చెప్పే ప్రయత్నం చేశారు. ఈ పాటతో సినిమా మీద మరింత ఇంట్రెస్ట్ కలగేజేసే ప్రయత్నం చేశారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా 'సారంగపాణి జాతకం' ఆడియో మార్కెట్లోకి వచ్చిన సంగతి తెలిసిందే.



ఇప్పటికే 'సారంగపాణి జాతకం' టీజర్, ట్రైలర్ అందరినీ ఆకట్టుకున్నాయి. క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లా ఈ చిత్రం ఉండబోతోందని అర్థం అవుతోంది. ప్రియదర్శితో పాటుగా ఈ చిత్రంలో తణికెళ్ల భరణి, నరేష్, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిషోర్, వైవా హర్ష వంటి వారంతా నవ్వించబోతోన్నారు. ఈ సినిమాలో ప్రియదర్శికి జంటగా రూప కొడువయూర్ నటించారు. ఈ సినిమా ఏప్రిల్ 25న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.

నటీనటులు : ప్రియదర్శి, రూపా కొడువయూర్, వీకే నరేష్, తణికెళ్ల భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిషోర్, వైవా హర్ష తదితరులు

సాంకేతిక బృందం
బ్యానర్ : శ్రీదేవీ మూవీస్
నిర్మాత : శివలెంక కృష్ణ ప్రసాద్
దర్శకుడు : మోహనకృష్ణ ఇంద్రగంటి
సంగీత దర్శకుడు : వివేక్ సాగర్
కెమెరామెన్ : పీజీ విందా
ఎడిటర్ : మార్తాండ్ కె. వెంకటేష్

# సుధీర్ అత్తవర్ చిత్రం 'కొరగజ్జ'తో ప్రయోగం చేసే అవకాశం లభించిందన్న మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్

త్రివిక్రమ సినిమాస్, సక్సెస్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహించిన చిత్రం 'కొరగజ్జ'. కర్ణాటక, కేరళలోని కరావళి (తులునాడు) ప్రాంతంలో, ముంబైలోని కొన్ని ప్రదేశాలలో పూజించబడే ప్రధాన దేవత కొరగజ్జ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సుధీర్ అత్తవర్‌తో కలిసి పనిచేస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ ఈ ప్రాజెక్ట్‌ను ఓ ప్రత్యేక అనుభవంగా చెబుతున్నారు. ఈ చిత్రంతో తాను మ్యూజిక్‌లో సరికొత్త ప్రయోగాల్ని చేశానని తన వర్క్ ఎక్స్‌పీరియన్స్ గురించి పంచుకున్నారు.

'ఈ చిత్రానికి సంగీతం కంపోజ్ చేయడానికి ఎంతో రీసెర్చ్ చేయాల్సి వచ్చింది. సంగీతంలో కొత్త ప్రయోగాల్ని చేయాల్సి వచ్చింది. గత చరిత్రను తెలుసుకోవాల్సి వచ్చింది. అందుకే కాస్త ఎక్కువ సమయం పట్టింది. నాటి ఆచారాలను, సంప్రదాయాల్ని అర్థం చేసుకున్న తర్వాత నాకు ఈ ట్యూన్స్ వచ్చాయి. దర్శకుడికి నా పని నచ్చినందుకు, నేను ఇచ్చిన మ్యూజిక్ నచ్చినందుకు సంతోషంగా ఉంది. 'కొరగజ్జ' కథాంశం కొత్త సంగీతాన్ని అన్వేషించడానికి, కొత్త శైలిని కనిపెట్టడానికి నాకు వీలు కల్పించింది. ఈ చిత్రం నాకు ఎంతో సవాలుగా అనిపించింది' అని అన్నారు.

ఈ చిత్రంలో ఆరు పాటలు ఉంటాయి, వీటిని వివిధ శైలి, భాషల్లో స్వరపరిచారు. ఈ పాటలకు సుధీర్ అత్తవర్ స్వయంగా సాహిత్యం అందించారు. ఈ చిత్రంలో శ్రేయ ఘోషల్, సునిధి చౌహాన్, శంకర్ మహదేవన్, జావేద్ అలీ, స్వరూప్ ఖాన్, అర్మాన్ మాలిక్ వంటి ప్రతిభావంతులైన గాయకులు పాటలు పాడారు. ఇందులో కబీర్ బేడి, ప్రఖ్యాత కొరియోగ్రాఫర్లు సందీప్ సోపార్కర్, గణేష్ ఆచార్య, దక్షిణాది అగ్ర నటులు భవ్య, శ్రుతి మరెంతో అద్భుతమైన



"కాంతార" సినిమా కంటే ఎంతో భిన్నంగా ఉంటుందని దర్శకుడు వెల్లడించారు. వేల దేవతలకు నిలయమైన కర్ణాటక, కేరళ గొప్ప సాంస్కృతిక వారసత్వంలో 'కాంతార' ఒకరిని మాత్రమే చూపించింది. దీనిపై EP శ్రీ విద్యాధర్ శెట్టి సహాయంతో దర్శకుడు సుధీర్ అత్తవర్ పరిశోధన చేశారు. 'కాంతార' తర్వాత ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం మల్టీ లాంగ్వేజెస్‌లో విడుదల కానుంది.

సమిష్టి తారాగణం పని చేసింది. మనోజ్ పిళ్ళై సినిమాటోగ్రఫీ, జిత్ జోషి, విద్యాధర్ శెట్టి ఎడిటింగ్, బిబిన్ దేవ్ సౌండ్ డిజైనింగ్, మూడుసార్లు కేరళ రాష్ట్ర అవార్డు గెలుచుకున్న డిఐ కలరిస్ట్ లిజు ప్రభాకరన్ డిఐ, లవన్-కుషన్ విఎఫ్ఎక్స్ & గ్రాఫిక్స్ వంటి అసాధారణ సాంకేతిక బృందం ఈ చిత్రానికి పని చేసింది. ఇక ఈ మూవీ ఆడియో రైట్స్ కోసం భారీ రేటుని చెల్లించేందుకు పెద్ద కంపెనీలు పోటీ పడుతున్నాయి.

# రాజశేఖర్ జీవిత లాంచ్ చేసిన రాజశేఖర్ వర్మ, గాయత్రీ ప్రొడక్షన్ హారర్ థ్రిల్లర్ 'కాళాంకి బైరవుడు' ఇంటెన్స్ ఫస్ట్ లుక్

శ్రీరాముడింట శ్రీక్రిష్ణుడంట, నివాసి చిత్రాల తరువాత గాయత్రీ ప్రొడక్షన్ నిర్మిస్తున్న చిత్రం "కాళాంకి బైరవుడు". హారర్, థ్రిల్లర్ జోనర్ లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో రాజశేఖర్ వర్మ, పూజ కిరణ్ హీరో, హీరోయిన్ గా నటిస్తున్నారు. హరి హరన్.వి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కె.ఎస్.రావు, శ్రీనివాసరావు.ఆర్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ ని రాజశేఖర్ జీవిత లాంచ్ చేశారు. హీరోని ఇంటెన్స్ లుక్ లో పవర్ ఫుల్ గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది.

ఈ చిత్రం లో ఆమని, రితిక చక్రవర్తి, నాగ మహేష్, బలగం జయరాం, భవ్య, మహమద్ బాషా, బిల్లి మురళి నటిస్తున్నారు."ఈ చిత్రం హారర్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో తియ్యడం జరిగింది. దాదాపు షూటింగ్ మొత్తం కంప్లీట్ అయ్యి పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అతి త్వరలో ఈ చిత్రం విడుదల చెయ్యడం జరుగుతుంది'అని నిర్మాతలు తెలియజేశారు.



# స్టార్ హీరోగా ప్రేక్షకుల అభిమానం పొందడం నన్ను చాలా ఎగ్జైట్ చేస్తుంటుంది

## "రౌడీ వేర్" ఫస్ట్ ఆఫ్ లైన్ స్టోర్ ప్రారంభోత్సవంలో విజయ్ దేవరకొండ

స్టార్ హీరో విజయ్ దేవరకొండ తన ఫ్యాషన్ బ్రాండ్ రౌడీ వేర్ తో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పటిదాకా ఆన్ లైన్ లోనే అందుబాటులో ఉన్న ఈ బ్రాండ్ ఇప్పుడు ఆఫ్ లైన్ లోకి తీసుకొచ్చారు. రౌడీ వేర్ ఫస్ట్ ఆఫ్ లైన్ స్టోర్ ను హైదరాబాదులో ప్రారంభించారు విజయ్ దేవరకొండ. బంజారాహిల్స్ బ్రాడ్ వేలో రౌడీ వేర్ స్టోర్ ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - రౌడీ వేర్ ఆఫ్ లైన్ స్టోర్ కోసం చాలా డిమాండ్ ఉంది. ఎప్పటినుంచో ఫ్యాషన్ లవర్స్ మమ్మల్ని రిక్వెస్ట్ చేస్తూ వస్తున్నారు. హైదరాబాదులో మా ఫస్ట్ ఆఫ్ లైన్ స్టోర్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇది నా ప్లేస్, వీళ్లంతా నా వాళ్లు. ఏ గుర్తింపు లేని స్థాయి నుంచి స్టార్ హీరోగా గుర్తింపు సంపాదించుకోవడం నన్ను చాలా ఎగ్జైట్ చేస్తుంటుంది. అన్నారు.



# అబీర్ గులాల్ భారత్‌లో నిషేధం

పాకిస్థాన్ నట-డు ఫవాద్ ఖాన్ హీరోగా నటించిన సినిమా 'అబీర్ గులాల్' ను భారత్ నిషేధించింది. వాణీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ మూవీ పాకిస్థాన్ నటుడి సినిమా కావడంతో.. ఈ మూవీ ప్రకటన వెలువడిన క్షణం నుంచే బాయ్‌కాట్ చేయాలంటూ నెట్టింట వ్యతిరేకత మొదలైంది. పహల్గాం ఉగ్రదాడి పరిణామాల నేపథ్యంలో ఈ సినిమాని బ్యాన్ చేస్తున్నట్టు అధికారిక




వర్గాలు వెల్లడించినట్టు- జాతీయ మీడియా పేర్కొంది. మే 9న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు చిత్ర బృందం ప్రకటించిన సంగతి తెలిసిందే. మరోవైపు, యూట్యూబ్లో ఈ సినిమా పాటలను తొలగించారు. ఈ విషయంపై మేకర్స్ స్పందించలేదు. ఉగ్రదాడిపై స్పందించకుండా.. అదే రోజు సోషల్ మీడియా వేదికగా సినిమాని ప్రమోట్ చేశారంటూ వాణీ కపూర్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. పాకిస్థాన్ నటులను ప్రోత్సహిస్తున్నారంటూ బాలీవుడ్ పైనా కొందరు ట్రోల్స్ చేస్తున్నారు. రొమాంటిక్ కామెడీ నేపథ్యంతో ఆర్తి ఎస్. బగ్డీ 'అబీర్ గులాల్'ను తెరకెక్కించారు.

# నేను పక్కా భారత్ మూలాలున్న వ్యక్తినే

## ప్రభాస్ మూవీ హీరోయిన్ ఇమాన్వీ స్పష్టం

కాశ్మీర్‌లోజరిగిన మారణకాండ మీద ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్తాన్ నటీనటులను మన సినిమాల్లో నటింపజేయకూడదంటూ ఒక డిమాండ్ వినిపిస్తోంది. అందులో ముఖ్యంగా ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా మీద ఆ ఎఫెక్ట్ పడే అవకాశాలున్నాయి. ఎందుకంటే ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ఇమాన్వీ పాకిస్తాన్ మూలాలు ఉన్న వ్యక్తి. ఆమె తండ్రి గతంలో పాకిస్తాన్ మిలిటరీలో పనిచేశారని, ప్రస్తుతం అమెరికాలో సెటిల్ అయిన ఆమె ప్రభాస్ హీరోయిన్‌గా నటిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఇక ఈ ఘటన మీద ఆమె తాజాగా సోషల్ మీడియా వేదికగా స్పందించింది. జరిగిన దారుణం గురించి స్పందిస్తూ, కాశ్మీర్ ఘటనలో బాధితులైన వారందరికీ ఆమె సంతాపం వ్యక్తం చేసింది. ఇలాంటి వైలెన్స్ ను తాను ఖండిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. అలాగే, తన ఫ్యామిలీ గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం గురించి స్పందిస్తూ, 'మా కుటుంబం నుంచి ఎవరికీ పాకిస్తాన్ మిలిటరీతో సంబంధం లేదు. ఈ విషయం ఎలా పుట్టుకొచ్చిందో తెలియదు, కానీ ఈ విషయం సహా ఎన్నో విషయాలు నా గురించి తప్పుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నాయి. ఇంకా బాధించే విషయం ఏమిటంటే, బాధ్యత కలిగిన జర్నలిస్టులు, మీడియా అవుట్‌లెట్‌లు కూడా సోషల్ మీడియాని ఫాలో అవుతున్నారు కానీ నిజానిజాలు ఖరారు చేసుకుని స్పందించడం లేదు. నేను ఒక ప్రౌడ్ ఇండియన్-అమెరికన్. నేను హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లీష్ మాట్లాడతాను. మా తల్లిదండ్రులు యూత్‌లో ఉన్నప్పుడే అమెరికాలోని లాస్ ఏంజిల్స్, కాలిఫోర్నియాకి షిఫ్ట్ అయ్యారు. వారు అమెరికా పౌరులయ్యారు. అమెరికాలో నా యూనివర్సిటీ- ఎడ్యుకేషన్ పూర్తయిన తర్వాత నటిగా, కొరియోగ్రాఫర్‌గా, డాన్సర్‌గా మారాలని అనుకున్నాను. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో నాకు వచ్చిన అవకాశాలకు నేను చాలా కృతజ్ఞురాలిని. ఖచ్చితంగా నేను భారత మూలాలు ఉన్న వ్యక్తిని. దయచేసి ఈ విషయంలో నన్ను బ్యాడ్ చేయకండి అంటూ ఆమె చెప్పుకొచ్చింది.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756